# క్రాంతి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు) (పీపుల్స్‌వార్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటీ అధికార పత్రిక

సంపుటి : 20 సంచిక : 4 జూలై – ఆగస్టు 1997 వెల : రెండు రూపాయలు


**లోపలి పేజీల్లో....**


అమెరికా రాబందులు .. ... 10

ద.కొరియా ఆర్థిక అద్భుతం . 11

కర్షక సదస్సుల బూటకం ...... 15

బ్రిటన్‌లో ఎన్నికలు .... ... 38

నక్సల్‌బరీ ఉత్సవాలు ... ... 41


# గుజ్రాల్ సిద్ధాంతమూ – దక్షిణాసియాలో భారత విస్తరణవాదపు సరికొత్త దాడీ

1990ల మధ్య నుండీ దక్షిణాసియాలో నిరంతరంగా రాజకీయ, ఆర్థిక, దౌత్యపరమైన కార్యకలాపం కొనసాగుతోంది. పెరుగుతున్న వాణిజ్య సంబంధాలు, పలు రకాల ఒప్పందాలూ, సంధులూ, అత్యున్నతస్థాయి రాజకీయ వ్యాపార సమావేశాలూ, తీవ్రవాద వ్యతిరేక ఉమ్మడి ఒప్పందాలూ వంటి పలు అంశాలపై భారతీయ పాలకవర్గాలు చొరవచూపుతున్నాయి. దేశంలోపలి తమ భారీ పెట్టుబడితో దక్షిణాసియా విస్తృత మార్కెట్లలో జొరబడేందుకై దారి కోసం గత కొద్ది సం॥లుగా సామ్రాజ్య వాదులూ, దళారీ బడాబూర్జువాలూ, యిరుగుపొరుగు దేశాలతో ఏర్పడిన ఆటంకాలుగా తొలగించుకోవాలని భారత ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాయి. ఈ దేశాల్లోని అమూల్య సహజసంపదలపై ప్రత్యేకించి హిమాలయా ప్రాంతంలోని విస్తార జలవిద్యుత్ వనరులు, ఈశాన్య బంగ్లాదేశ్ ప్రాంతంలోని విస్తృతమైన సహజ వాయు నిల్వలు, శ్రీలంకలోని టీ తోటలు వంటి వాటిపై బహుళ జాతి కంపెనీల, దళారీ బూర్జువాల కూటమి కన్నువేసింది. దక్షిణాసియాను ఆవిరౌగివిస్తున్న ఒక ప్రధాన మార్కెట్టుగా సామ్రాజ్యవాదులు పసిగడుతున్నాయి. నిజానికి రాబోయే కొద్ది సం॥లలో ప్రపంచ అధికోత్పత్తి పెరుగుదల కేంద్రం ఆగ్నేయాసియా టైగర్ ఆర్థిక వ్యవస్థల నుండి దక్షిణాసియా దేశాలవైపుకు తరలి పోతుందని యిటీవలి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏ.డి.బి.) నివేదిక తెల్పింది. ఈ సం॥ ప్రపంచబ్యాంకు, ఐ.ఎమ్.ఎఫ్., ఏ.డి.బి., ఆసియా–పసిఫిక్ ప్రాంతంపై అంతర్జాతీయ సమితి ఆర్థిక, సాంఘిక కమీషన్ నివేదికలు, అంచనాలు అన్నీ యీ సందేశాన్నే యిచ్చాయి. అందుకే అమెరికా, జపాన్, చివరకు యూరప్ కూడా భారతదేశం తన పొరుగు దేశాలతో ప్రత్యేకించి వాణిజ్య సంబంధాల రంగంలో పొత్తు కుదుర్చుకోవాలని డిమాండు చేస్తున్నాయి. రాబిన్ రాఫెల్ యిటీవల చేసిన ఒక ప్రసంగంలో అయితే భారతదేశం తన పొరుగు దేశాలతో కలిసే ప్రయత్నాలను హర్షించేవాటిలో వాషింగ్టన్ అన్నింటికంటే ముందు వుంటుందని రాగాలుపోయింది. సహజంగానే భారతదేశంలో అతి పెద్ద విదేశీ పెట్టుబడిదారు అమెరికాయే మరి. దక్షిణాసియాలోని వివిధ దేశాలలో మూడు, నాలుగు విడివిడి పరిశ్రమలను స్థాపించడంకంటే పెద్ద దేశంలో ఒక పరిశ్రమను స్థాపించి సుంకాల అడ్డుగోడలను తొలగించడం ద్వారా మొత్తం దక్షిణాసియా మార్కెట్‌నే కైవసం చేసుకోవడం బహుళజాతి సంస్థలకు ఆర్థికంగా ఎంతో లాభదాయకం. 1990లలో యిలా వచ్చిన భారీ పెట్టుబడుల వల్లే భారత ప్రభుత్వం వాణిజ్య విస్తరణకి, సుంకాల తొలగింపుకి ప్రధాన వాహికగా ఉపయోగపడేందుకుగానూ, బీటలువారిపోయిన 'సార్క్'ని పునరుద్ధరించడానికి పూనుకుంటోంది.

## సార్క్ పునరుద్ధరణ :

1995 నాటికి సార్క్–దక్షిణాసియా ప్రాంతీయ సహకార సమితి — వివిధ దక్షిణాసియా దేశాల్లోని దళారీ బూర్జువాలకు మధ్య మరిన్ని సంబంధాలకుగాను పలు విభాగాలను ప్రారంభించింది. దక్షిణాసియా సహకార స్వతంత్ర బృందం (IGSAC) దక్షిణాసియా పర్‌స్పెక్టివ్స్‌పై అధ్యయనాల సమన్వయ బృందం (GSSAC) సార్క్ వాణిజ్య, పారిశ్రామిక మండలి (SCCI) వంటివి ప్రాంతీయ మారకాన్ని ప్రోత్సహించటానికి యితోధికంగా కృషిచేయడమేగాకుండా పై నూతన చొరవకు పునాది వేశాయి. ఇది 1995 డిసెంబరులో ఢిల్లీలో సార్క్ ప్రతినిధుల సమావేశంతో మొదలైంది. దక్షిణాసియాలో శాంతి, సుస్థిరత లక్ష్యసాధనకై ఆర్థిక సౌష్టవాన్ని, పరస్పర అవగాహనను ఇరుగుపొరుగు దేశాలతో మంచి

సంబంధాలను ప్రోత్సహించడానికి ప్రాంతీయ సహకారం అన్నది ఒక ప్రేరకశక్తిగా పనిచేస్తుందని 1995 సార్క్ ఢిల్లీ డిక్లరేషన్ పేర్కొంది. సార్క్ దేశాల మధ్య వున్న సుంకాల, తదితర అవరోధాలను తగ్గించే లక్ష్యంతో సార్క్ విశిష్ట వాణిజ్య ఒప్పందం (SAPTA) ఈ సమావేశంలోనే ప్రారంభించబడింది. 1966 పొడవునా సార్క్ దేశాలు సుంకాల రాయితీలనూ తమ మధ్య అన్ని రకాల సుంకాల రద్దువైపుగా కృషిచేయాలనే భావననూ క్రీ.శ. 2000 నాటికి దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం (SAFTA)ని ఏర్పర్చడం అనే ప్రతిపాదనలను చేస్తూవచ్చాయి. 1996 డిసెంబరులో న్యూఢిల్లీలో జరిగిన సార్క్ విదేశాంగ మంత్రుల సమావేశంలో భారతీయ ప్రాతినిధ్య బృందం, 1998 నాటికే దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతాన్ని నెలకొల్పే విషయమై తీవ్రంగా ఒత్తిడి చేసింది. గత సం॥ కాలంలో సుంకాల రాయితీలపై నామమాత్ర అభివృద్ధి మాత్రమే జరిగిన ఫలితంగానే భారతదేశం యిలా ఒత్తిడి పెట్టాల్సివచ్చింది. 1996 డిసెంబరు నాటికి అంతర్జాతీయంగా గుర్తించిన ఐదువేల రకాల వస్తువులలో కేవలం 484 వస్తువులపైనే సార్క్ దేశాల మధ్య సుంకాల రాయితీలు ప్రతిపాదింపబడినాయి. 2000 స॥ నాటికి సుంకాలను పూర్తిగా ఎత్తివేయాలన్న లక్ష్యాన్ని సాధించాలంటే సం॥కి కనీసం 1000 వస్తువుల చొప్పున సుంకాలు ఎత్తివేస్తూ పోవాల్సివుంది. ఈ క్రమాన్ని త్వరితం చేయడానికి భారతదేశం చొరవతో స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతంగా పరివర్తనలకై నిర్దిష్ట కాలవ్యవధితో తక్షణమే ఓ కార్యాచరణ పథకాన్ని సిద్ధంచేయడానికై ఒక ప్రభుత్వాంతర ఎగుమతి గ్రూపు (IGEP) ఏర్పర్చబడింది. ఈ సమావేశంలోనే వార్షిక ప్రాతిపదికన సార్క్ దేశాల వాణిజ్య మంత్రులు సమావేశమవ్వాలని, దానికనుగుణంగా ప్రతి సం॥ సార్క్ వాణిజ్య ప్రదర్శనశాలను ఏర్పర్చాలని నిర్ణయించారు. తొలి మలి విడతల వాణిజ్య చర్చలతో భాగమయ్యే ఉత్పత్తుల మీద వాణిజ్య క్రమం యొక్క అభివృద్ధికి దోహదంచేసేలా ఆర్థిక సహకార కమిటీ (CEC) 8వ సమావేశాన్ని ఏప్రిల్ 1997లో ఢిల్లీలో జరపాలని కూడా పై సమావేశం నిర్ణయించింది. అలా ఏప్రిల్ 1997న జరిగిన సమావేశంలో స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతం పరిధిలోకి వచ్చే అన్ని ఉత్పత్తులపై సుంకాల మినహా యితర అడ్డంకులను, గుణాత్మక నిబంధనలను (ఉదా. లైసెన్సుల వంటి) తొలగించాలని ఆర్థిక సహకార కమిటీ నిర్ణయించింది. రెండవ విడత వాణిజ్య చర్చలలో 1975 సుంకాల చట్టాలకు అదనంగా కొన్ని పన్నుల మినహాయింపును గుర్తించారు.

ఈ సమావేశంలోనే మూడవ విడత వ్యాపార చట్టాలను జూలై 1997న ఖాట్మండూలో జరపాలని నిర్ణయించారు. ఈ మూడవ విడత చర్చల్లో యిప్పటికే ఆమోదింపబడిన సుంకాల సూత్రాల కనుగుణంగా యింతవరకూ ప్రతిపాదించబడిన రాయితీలను సున్నా స్థాయికి తెచ్చేలా చూడాలని పథకం అల్లారు.

కాబట్టే భారత పాలకవర్గాల చొరవతో సుంకాల అవరోధాన్ని నిర్మూలించగల నిరంతర క్రమాన్ని మనం చూస్తున్నాం. అయితే నిజాన్ని గమనిస్తే 1997 మే నెలలో జరిగిన 9వ సార్క్ సమావేశం ఎంతోకొంత మందగించింది. ఈ నిరంతర దౌత్య క్రమంలో గుజ్రాల్ హీరో అయిపోయాడు. ఎప్పుడూ చిరునవ్వుతో వుండే గుజ్రాల్‌నే బాగా ప్రచారం చేసిన ప్రచారసాధనాలు యీ 'విశాల హృదయుడు, హేతుబద్ధ ఆలోచనాపరుడు' అయిన దేశనేత పొరుగుదేశాల పాలకుల హృదయాలను కూడా ఆకర్షించాడని, దశాబ్దాలుగా చిక్కుకుపోయిన ఒంటరితనం నుండి భారత ప్రభుత్వాన్ని సమర్థవంతంగా బయటపడేయగలిగాడన్న ముద్రను సృష్టించగలిగాయి. కాబట్టి మనం గుజ్రాల్ సుప్రసిద్ధ ఆకర్షణ వెనక వున్నదేమిటో చూడాలి.

## గుజ్రాలూ, గుజ్రాలు సిద్ధాంతమూ :

మాజీ విదేశాంగమంత్రి, ప్రస్తుత ప్రధాన మంత్రి అంటూ సాగుతున్న పత్రికా ప్రచారం గుజ్రాల్ అంధకార గతాన్ని మరుగు పరుస్తోంది. గుజ్రాల్ తన రాజకీయ జీవితం పొడవునా ప్రజల మధ్య కార్యాచరణ ద్వారాగాక సీనియర్ రాజకీయ నాయకులకు అత్యంత అనుకూలంగా వుండడం ద్వారా పైకి ఎగబాకాడు. 1959లో ఇతడు కొత్తఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడిగా నియమింపబడినాడు (ఎన్నిక ద్వారా కాదు). ఆ సమయంలో ఎగుమతి వ్యాపారంలో వుండేవాడు. తర్వాత ఇందిరాగాంధీతో సన్నిహితంగా వుండడం ద్వారా జాతీయ రాజకీయాల్లోకి లాగబడినాడు. 1967–75 మధ్యకాలంలో యీ సాన్నిహిత్యం వల్లే మంత్రిత్వశాఖల్లో సభ్యుడు కాగలిగాడు. తర్వాత ఇందిరాగాంధీ కిచెన్ క్యాబినెట్ (రాజ్యాంగేతర అధికార కేంద్రం)లో భాగస్తుడైనాడు. ఈ కిచెన్ క్యాబినెట్టే 1975 అత్యవసర పరిస్థితి ప్రకటనకు బాధ్యత వహించింది. ఇంతకంటే ఘోరంగా ఇందిరా భజన పతాకస్థాయిలో వున్న కాలంలో సమాచార ప్రణాళికా శాఖ సహాయమంత్రిగానూ తర్వాత క్యాబినెట్ మంత్రి స్థాయిలో మాస్కో రాయబారిగానూ పంపబడినాడు. 1980లో భారతదేశానికి తిరిగొచ్చాక మిలిటెన్సీ పెరుగుతూండిన దశలో పంజాబ్ రాజకీయాలలో చేయిపెట్టాడు. 1989లో మిలిటెన్సీ పతాకస్థాయికి చేరి పంజాబ్ ప్రజానీకం యావత్తూ ఎన్నికల్ని బహిష్కరించినపుడు గుజ్రాల్ తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికైనాడు. సైన్యం బీభత్సం ద్వారా యీ ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో అతడి ఏకైక విజయం యిదే. 1991లో పంజాబ్‌కు మళ్ళీ పోవడానికి భయకంపితుడై తన నూతన ప్రభోధకుడు అయిన లాలూప్రసాద్ యాదవ్ సాయంతో పాట్నా నుండి ఎన్నికల్లో నిలబడినాడు. అయితే ఎన్నికల్లో అవకతవకలు, చట్టవిరుద్ధ పద్ధతుల వల్ల అతని ఎన్నిక రద్దయింది. మళ్ళీ లాలూ పలుకుబడితో బీహార్ నుండి రాజ్యసభకి వెళ్ళాడు. ప్రజాపునాది లేకుండా భారత రాజకీయాల్లో ఉన్నతస్థానంలో వుండాలంటే నిస్సందేహంగా ప్రగాఢమైన ప్రతిభాపాటవాలుండాలి. దీంట్లో మాత్రం యితడికి మంచి ప్రమాణమే వుంది. భజన, కుతంత్రాలు సరైన కలయికతో భారతీయ రాజకీయ నిచ్చెన పై మెట్లకు ఎగబాకలిగాడు. మొదట విదేశాంగమంత్రి. ఇపుడు దేశ ప్రధానమంత్రి. ఈ అదనపు అర్హతే

బూర్జువా దౌత్యంలో అతని సమర్ధతను పెంచి వుంటుంది.

మరి గుజ్రాల్‌తోపాటు యిపుడు 'గుజ్రాల్ పంథా' కూడా పుట్టింది. ఈ పంథా చెప్పేదేమిటి? మొదటిది, శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ వంటి పొరుగుదేశాల నుండి ఏ ప్రతిఫలం కోరకుండానే మంచి విశ్వాసంతో ఇండియా తానివ్వగలిగిందాన్నల్లా యిస్తుంది. ఇక రెండోది, ఏ దక్షిణాసియా దేశం కూడా యీ ప్రాంతంలోని మరే దేశం ప్రయోజనాలకు వ్యతిరేకంగా తన భూభాగాన్ని ఉపయోగించుకునేలా చేయకూడదు. మూడవది, ఏ దేశం కూడా యీ ప్రాంతంలోని మరో దేశపు అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోకూడదు. నాల్గవది, దక్షిణాసియా దేశాలన్నీ తమతమ ప్రాంతీయ సమగ్రత, సార్వభౌమత్వాలను తప్పక గౌరవించాలి. ఐదవది, ద్వైపాక్షిక శాంతియుత చర్చల ద్వారా అన్ని దేశాలూ తమ వివాదాలను పరిష్కరించుకోవాలి.

ఈ సిద్ధాంతంలో తొలి రెండు అంశాలు తప్ప తక్కినవన్నీ ఏ రెండు దేశాల మధ్య సంబంధాలకైనా ఉపయోగించే సాధారణ ప్రమాణాలే. చివరి మూడు అంశాలను గతంలో పెడచెవిన పెట్టడంలో భారత ప్రభుత్వమే ప్రధాన పాత్రధారి అన్నది వేరే విషయం. ముందు గుజ్రాల్ సిద్ధాంతసారమైన తొలి రెండు సూత్రాల పరిశీలనలోకి వద్దాం.

పై తొలి రెండు సూత్రాల్లో రెండవదాని సారాంశమేమిటంటే భారత ప్రభుత్వ బీభత్సంపై పోరాడుతున్న ప్రజా ఉద్యమాలను నిర్మూలించేందుకై పొరుగుదేశాలకు పిలుపివ్వటం తప్ప మరేమీ కాదు. అయితే ఏ పొరుగుదేశంకంటే కూడా మిన్నగా భారతదేశమే ఈ సూత్రాన్ని తనకు తానుగా తుంగలో తొక్కడంలో ముందుంది. ఒకప్పటి తూర్పు పాకిస్తాన్‌లోకి (యిప్పటి బంగ్లాదేశ్‌లోకి) చొరబడేందుకుగాను భారతదేశం ఒక సైనిక బలగానికి శిక్షణ ఇప్పించి ఉపయోగించింది. చక్మా తిరుగుబాటుదారులకు ఇటీవల వరకూ శిక్షణ యిచ్చి పోషించింది. అంతేకాకుండా తమిళ పులులకి శిక్షణ యిచ్చి సాయుధంచేసి, నిధులు గుమ్మరించింది. తరువాత టైగర్లను ఎదుర్కోవడానికేగాక శ్రీలంకలో తనదైన పంచమాంగ దళంగా వినియోగించడానికిగాను తమిళ తొత్తు గ్రూపులను ఏర్పర్చింది కూడా భారత ప్రభుత్వమే. దక్షిణాసియా దేశాలన్నింటిలో భారతీయ నేర పరిశోధక శాఖ, 'రా' (RAW- పరిశోధనా, విశ్లేషణా విభాగం)లు రహస్యంగా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

ఏమైనప్పటికీ భారతీయ ప్రభుత్వం, దాని అధికారిక ప్రాతినిధ్యపు ఉదార స్వభావాన్ని సూచించే ప్రయత్నంలో గుజ్రాల్ సిద్ధాంతసారంగా మొట్టమొదటి సూత్రాన్నే విస్తృతంగా ప్రచారం చేశారు. అయితే 'ఏకపక్ష'మని పేరొందిన ప్రతి ఒక ఒప్పందాన్నీ నిశితంగా పరిశీలించినట్లయితే అప్రకటితంగాని (రహస్యంగాని) ప్రతిఫలాపేక్షతో భారతీయ ప్రతినిధి బృందం విధించిన డిమాండు ఏమిటో తెలిసిపోతుంది. గుజ్రాల్ పాలనలో తీసుకున్న బాగా ప్రచారానికి గురైన రెండు ఉదారవాద చర్యలను (అంటే బంగ్లాదేశ్‌తో జల ఒప్పందం, పొరుగుదేశాల నుంచి దిగుమతులపై సుంకాల ధరలను ఏకపక్షంగా తగ్గించేయడం) తీసుకుందాం. రెండు దేశాల పాలకులు పరక్కా జల ఒప్పందంపై పెట్టిన సంతకం తడి ఆరకముందే షేక్ హసీనా ప్రభుత్వం బంగ్లాదేశ్‌లోని ఉల్ఫా, నాగా స్థావరాలపై దాడి తలపెట్టింది. 1996 డిసెంబరు 12న ఒప్పందంపై సంతకాలు పూర్తవగా మరో మూడు వారాలకు బంగ్లాదేశ్‌ని సందర్శించిన దేవేగౌడ, తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా బంగ్లా ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి బాహాటంగా ప్రశంసించాడు. ఈ ఒప్పందం సారాంశం స్పష్టంగానే కనిపించింది. బంగ్లాదేశ్ తన భూభాగంలోని భారతీయ తిరుగుబాటుదారులపై దాడిచేస్తే ప్రతిఫలంగా భారత ప్రభుత్వం నీటి ఒప్పందంపై సంతకం పెడుతుంది. ఇక సుంకాల విషయానికొస్తే 'ఏకపక్ష' తగ్గింపుగా టముకు వాయింపబడుతున్నదల్లా 1998 నాటికి అన్ని సుంకాలనూ రద్దుచేయడానికిగాను భారత ప్రభుత్వం పొరుగు దేశాలకు వేసిన 'ఎర' తప్ప మరేమీ కాదు.

కాబట్టి గుజ్రాల్ దౌత్యం అనేది రూపంలో తేడా వుండవచ్చేమోగాని గతంలో విస్తరణవాద విధానాలకు భిన్నమైనదేమీ కాదు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విధానాలు మొరటుగా వున్నట్లయితే గుజ్రాల్ విధానాలు మరింత మృదువుగా తేనె పూసిన కత్తిలాగా వుంటాయి. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలిరువురూ చేపను కొట్టి పట్టేందుకు బడితెకర్రను వాడగా గుజ్రాల్ దక్షిణాసియా జలాల్లోకి ఆకర్షణీయమైన ఎరను వేసి చేపల్ని వలలో వేసుకోవడానికి ఎదురుచూస్తున్నాడంతే.

## చరిత్ర మిగిల్చిన ప్రశ్నలు :

పొరుగు దేశాల కాళ్ళుచేతులను బంధించివేసే అనేక అసమాన ఒప్పందాలను భారత ప్రభుత్వం గతంలో కుదుర్చుకుంది. ఫలితంగా యీ దేశాల నుండి మరింత వ్యతిరేకత, అసమ్మతి ప్రబలింది. గుజ్రాల్ నిజంగా 'ఉదారవాద స్వభావే' అయితే యీ దేశాల ప్రజలు యీనాటికీ చేస్తున్న డిమాండ్‌కనుగుణంగా పై అసమాన ఒప్పందాలన్నింటినీ మొట్టమొదటగా రద్దుచేయాల్సివుంటుంది.

మొదట్టమొదట 1949లో భారత్-భూటాన్ స్నేహ ఒడంబడిక జరిగింది. 1950లో భారత్-నేపాల్ స్నేహ ఒడంబడిక, 1972లో భారత్-బంగ్లాదేశ్ శాంతి-స్నేహ ఒడంబడిక, చివరగా 1981లో భారత్-శ్రీలంక ఒప్పందం కుదిరాయి. ప్రతి ఒక దేశం సమైక్యత, సార్వభౌమత్వాలను పరస్పరం గౌరవించాలనే గుజ్రాల్ సిద్ధాంతంలోని ఐదవ సూత్రానికి భిన్నంగానే పై ఒడంబడికలన్నీ వుంటాయి. అయినా అతనెక్కడైనా ఈ ఒడంబడికలను, అసమాన నిబంధనలనూ తొలగిస్తానని, రద్దుచేస్తానని చెప్పాడా మరి?

ఉదాహరణకు, 1972 నాటి బంగ్లాదేశ్ ఒప్పందం బంగ్లాదేశ్‌లో

అంతర్గత తిరుగుబాటు సందరాగ్గలలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకునే హక్కును కల్పిస్తోంది. 25 సం॥ల వ్యవధి గల యీ ఒప్పందం యీ సం॥రంతో ముగిసిపోతోంది. కానీ బంగ్లాదేశ్ ప్రజలు యీ ఒప్పందాన్ని బాగా వ్యతిరేకిస్తున్నారు. తాను శిక్షణ యిచ్చిన బంగ్లా ముక్తివాహిని సైన్యాన్ని భారతసైన్యం 'తక్కువ కులం సోదరుని'గా కించపరిచింది. న్యూఢిల్లీలో ప్రభుత్వం ఢాకాకు నాసిరకం ఉత్పత్తులను అమ్మింది. అన్నింటికంటే అవమానకరంగా బంగ్లాదేశ్ ఫరక్కా బ్యారేజీ నుండి తన హక్కుకింది జలాల్నికూడా పొందే అర్హత కోల్పోయింది.

మరో ఉదాహరణ, నేపాల్ ఒప్పందం 1950 ఒప్పందంలోని కార్మికుల స్వేచ్ఛా, వలస, రక్షణలకు సంబంధించిన నిబంధనలను మార్చాలని యీ రోజుకి కూడా నేపాలీలు డిమాండుచేస్తున్నారు. ''భారత్-నేపాల్ దేశాలలో ఏ ఒక్కదానిపైన విదేశీ దురాక్రమణను కూడా మరొకటి సహించరాదని, అలాంటి దురాక్రమణ భయమేర్పడినపుడు రెండు దేశాలూ, పరస్పరం సంప్రదించుకుని సమర్థవంతమైన ఎదురుదాడి ప్రయత్నాలను నిర్ణయించుకోవాలని'' యీ ఒప్పందం చెబుతుంది. కానీ భారతదేశం మూడు యుద్ధాలు చేసినా మమ్మల్ని సంప్రదించకపోగా మాకు చిన్నతరహా ఆయుధాలు అవసరమైనపుడు వాటిని అమర్చడానికి భారతదేశం నిరాకరించిందని, తప్పనిసరై మేం చైనాను సంప్రదిస్తే అప్పుడు మాత్రం అయిష్టతను తెల్పిందని'' నేపాల్‌కు చెందిన ఒక విశ్వసనీయ అధికారి ఆరోపించాడు. ఫిబ్రవరి 1996లో నేపాల్ తనకు ఎక్కడ చక్కగా లభ్యమైతే అక్కడ ఆయుధాలను కొనుగోలు చేసేందుకుగాను తనకున్న స్వతంత్ర, సార్వభౌమాధికార హక్కును ప్రకటించడంతో నేపాల్ గుర్తించదగ్గ పరిమాణంలో ఆయుధాలను దిగుమతి చేసుకోవాలనుకున్నప్పుడల్లా తప్పనిసరిగా భారతదేశాన్ని సంప్రదించి తీరాలనే 1950 నాటి ఒడంబడిక ప్రశ్నార్థకమై కూర్చుంది. తర్వాత ప్రభుత్వానికి నేపాల్‌లో భద్రతాపరమైన ప్రయోజనాలున్నాయని, అందుకే పై ఒడంబడికలోని రక్షణ నిబంధనను యిప్పటికీ నియంత్రించాలనుకుంటున్నానని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ పునరుద్ఘాటించింది. ఈ ఒప్పందంపై విదేశాంగశాఖ కార్యదర్శుల స్థాయిలో చర్చలు కొనసాగుతున్నప్పటికీ రక్షణ నిబంధనను తొలగించడం అనే అంశంపై భారత ప్రభుత్వం ఏమాత్రం దృష్టిపెట్టడం లేదు. ఇలాంటి వైఖరి తన సుప్రసిద్ధ సిద్ధాంతంలోని నాల్గవ నిబంధనకు ఎలా సరిపోతుందో గుజ్రాలే చెప్పాలి.

ఇక ఇండో-శ్రీలంక జాయింట్ కమీషన్ మూడవ సమావేశానికి ఉపాధ్యక్షుడిగా శ్రీలంక, గుజ్రాల్ తలపెట్టిన ప్రచారార్గాటపు యాత్రను తీసుకుందాం. గుజ్రాల్ శ్రీలంక సందర్శనా సమయంలో యావత్తు శ్రీలంక పత్రికా వ్యవస్థ కూడబలుక్కున్నట్లుగా ''1987 నాటి భారత్-శ్రీలంక ఒప్పందం తమపై బలవంతంగా రుద్దబడిందని, తమ దేశ సార్వభౌమత్వాన్ని అది దెబగీతీస్తోందని విమర్శించింది. ఏదేమైనా యీ ఒప్పందంకింద నిర్ధారించుకున్న ముఖ్య కర్తవ్యాలను పరిపూర్తిచేయడంలో విఫలమైనందువల్ల ఒప్పందానికి కాలదోషం పట్టిందని శ్రీలంక పత్రికలు వ్యాఖ్యానించాయి. ఇందుకు గుజ్రాల్ ప్రతిస్పందన ఏమిటి? తన కొత్త సిద్ధాంతపు నేపథ్యంలో పై ఒప్పందాన్ని పునస్సమీకరించాల్సివుంటుందన్న చిన్న సందేహం కూడా గుజ్రాల్ మనస్సులో ఏర్పడలేదు. దీనిపై ప్రశ్నించినపుడు ''1987 ఒప్పందం అప్పటికన్నా యిప్పుడే మరింత అర్థవంతంగా వుంద''ని సమాధానమిచ్చాడేగాని దానికి కాలం చెల్లిపోయిందన్న దృక్పథంతో భాగం పంచుకోలేదు.

చక్మా తిరుగుబాటుదారుల సమస్యను కూడా చూద్దాం. 23 సం॥ల సాయుధ పోరాటం తర్వాత యీ తిరుగుబాటుదారులు తమ ముఖ్యమైన డిమాండ్లు ఏవీ తీరకనే 1997 మే మధ్యలో ఆయుధాలు వదిలి తమ సంస్థనే రద్దుచేసి బంగ్లాదేశ్ అధికారులకు లొంగిపోవడం అన్నది యాధృచ్ఛిక విషయమేమీ కాదు. బంగ్లా ప్రభుత్వం నాగా, ఉల్ఫా తిరుగుబాటు సంస్థలపై చర్య తీసుకున్నందుకు ప్రతిఫలంగా పై లొంగుబాటును భారతీయ అధికారులే నిర్దేశించి అమలుచేయించారు. చిట్టగాంగ్ కొండ ప్రాంతాల్లోని, నాగాలాండ్, అస్సాంలోని ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టి రెండు ప్రభుత్వాలూ యిలా పరస్పర ప్రయోజనాలను నెరవేర్చుకున్నాయని స్పష్టంగా తేలిపోయింది. ఈ లొంగుబాటులో నలభై లక్షల మంది బెంగాలీ, ముస్లిం వలస ప్రజలను తమ ప్రాంతాల నుండి బయటకు పంపించాలని, తమకు ప్రాంతీయ స్వయం ప్రతిపత్తిని కల్పించాలనీ డిమాండుచేస్తూ వచ్చిన చక్మా ప్రజలే బాగా నష్టపోతారు. ఈ కొత్త ఒప్పందంతో ప్రభుత్వం ప్రాంతీయ స్వయం ప్రతిపత్తికి అంగీకరించలేదుగానీ మూడు పర్వతప్రాంత జిల్లాల ఏర్పాటు గురించి నిర్ణయించింది. బెంగాలీ వలస ప్రజలను తరలించటానికి ఒప్పుకోలేదుగానీ వలస ప్రజల అధీనంలోని గిరిజన భూములను సొంతదార్లకే చెందేలా చూస్తామని ఒక అస్పష్ట వాగ్దానం చేసిపారేసింది. చక్మా ప్రజల న్యాయమైన డిమాండ్లను ముంచేందుకై బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాలలో భారతదేశం జోక్యం చేసుకుందని స్పష్టమైంది.

చరిత్ర మిగిల్చిపోయిన యీ ప్రధాన సమస్యలకు తోడుగా భారత ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల పలు చిన్న సమస్యలు కూడా పెండింగ్‌లోపడి పరిష్కారం లేకుండా వుంటున్నాయి.

## జల ఒప్పందాలు :

బంగ్లాదేశ్, నేపాల్ దేశాలతో యిటీవల మన దేశం రెండు ప్రధాన జల (విద్యుత్) ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇప్పటివరకూ భారత ప్రభుత్వం తన పొరుగుదేశాలతో ఉమ్మడి నదుల్లోని నీటిని పంచుకోవడంద్వారా మహా ఉదారంగా ప్రవర్తిస్తున్నట్లుగా పోజు కొడుతూవచ్చింది. వాస్తవమేమంటే అంతర్జాతీయ సూత్రం ప్రకారం జలాల సమాన పంపకం అన్నది ఆ దేశాల హక్కే తప్ప ఎవరి దయాధర్మ భిక్షో కాదు. ఫరక్కా బ్యారేజీ మరియు

తనకాపూర్ ప్రాజెక్టు సమస్యలు బంగ్లాదేశ్, నేపాల్ ప్రజలకు అవమానకరమైనవేగాక, బాధాకరంగా కూడా వుంటూవచ్చాయి. ఈ రోజు నూతన ఒప్పందాలు జరిగినా ప్రధానంగా లాభపడింది భారత పాలకవర్గాలే. సుంకాల తగ్గింపు, కలకత్తా నుండి ఈశాన్య భారతానికి సరుకుల పంపిణీ సౌకర్యాలు, ప్రత్యేకించి భారతీయ తిరుగుబాటుదారుల స్థావరాలపై దాడులువంటి రూపంలో బంగ్లాదేశ్ నుండి అదనపు సౌకర్యాలు పొందేందుకుగాను కుదుర్చుకున్న బంగ్లాదేశ్‌తో జల ఒప్పందం అన్నది ఓ రాజకీయ జిమ్మిక్కు కాగా నేపాల్ మహాకాళి ఒప్పందం అన్నది పూర్తిగా వాణిజ్య ఒప్పందం. ఇది భారతదేశంలోని బడా బూర్జువాల, బహుళజాతి సంస్థల ప్రయోజనాలను నెరవేర్చే నిమిత్తం, నేపాల్‌లోని విస్తారమైన జలవిద్యుత్ సంపదలను కొల్లగొట్టేందుకుగాను భారత్‌కు ప్రధాన ప్రయోగకారిగా వున్న ఒప్పందం.

## ఫరక్కా ఒప్పందం :

మొదటగా యిపుడు బాగా పేరొందిన యీ ఒప్పందం 1977లో మొరార్జీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్నే పోలివుంది. 1977లో తీసుకున్న వివాదాస్పద నిర్ణయం ఏమిటంటే పది రోజుల కనిష్ట వ్యవధిలో సగటున పారే 50,000 క్యూసెక్కుల (క్యూసెక్కు=సెకనుకు 28 లీటర్లు)లో భారతదేశం బంగ్లాదేశ్‌కు 34,500 క్యూసెక్కుల నీళ్ళను వదలాలి. ప్రస్తుత ప్రభుత్వ ఒప్పందం కూడా దాదాపు మునుపటివలెనే వుంటోంది.

రెండోది, సరిగా అమలుకాకముందే యీ ఒప్పందం కుప్పగూలిపోయింది. 1997 మార్చి 11-20ల మధ్యకాలంలో ఒప్పందం ప్రకారం రావలసిన 35,000 క్యూసెక్కుల నీళ్ళకుగాను బంగ్లాదేశ్ 21,000 క్యూసెక్కులను మాత్రమే పొందగలిగింది. తరువాతి పది రోజుల వంతులో మరింత తక్కువగానే నీళ్ళను పంపించారు. కారణమేమిటంటే 1949-88 మధ్య జల సగటు లభ్యత ప్రాతిపదికన ఒప్పందంలో అంకెలు కుదుర్చుకున్నారు. కానీ 1988 నుండి ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు ఎత్తిపోతల పథకాల ద్వారా 25,000 నుంచి 45,000 క్యూసెక్కుల వరకు నీటిని ఉపయోగించసాగడంతో జలప్రవాహం వేగం తీవ్రంగా పడిపోయింది. మరి యీ 'చారిత్రిక' ఒప్పందం యింత చిన్న విషయాన్ని పసిగట్టలేకపోయిందని నిజంగా ఎవరైనా నమ్మగలరా? ఈ 'చారిత్రక' ఒప్పందం గత ఐదు సం॥ల్లోని జలప్రవాహ క్రమాన్ని కాకుండా 48 సం॥ల నుండి జలప్రవాహ క్రమాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుందని చెబితే అది వింతగా కనిపించదా? ఇపుడు భారత ప్రభుత్వం యీ ఒప్పందాన్ని పక్కనబెట్టి సగం-సగం వంతున పంచుకుందామని డిమాండు చేస్తోంది. కాబట్టి యీ చారిత్రక ఒప్పందానికి యీరోజున కాగితంమీద రాసుకున్న మేరకైనా విలువలేదు. ఈ ఒప్పందానికి ముందుగా చొరవచేసిన జ్యోతిబసుకానీ, ఈ ఒప్పందపు సిద్ధాంతకర్త అయిన గుజ్రాల్‌కానీ, యీ ఒప్పందాలపై సంతకంపెట్టి హీరోగా వెలిగిపోయిన మాజీ ప్రధానమంత్రి దేవెగౌడగానీ గత ఐదు సం॥ల నుండి సాగుతున్న వాస్తవ జలప్రవాహ తీవ్రతను ఒప్పందాన్ని సిద్ధంచేస్తున్నప్పుడు మొత్తంగానే మర్చిపోయారని ఎవరైనా నమ్మగలరా? ఈ గొప్పగొప్ప పాలకమ్మన్యులంతా పరమ మూర్ఖులైనా అయి వుండాలి లేక గంగానదిపై షేక్ హసీనాని ఆడించడానికి (ముంచేయడానికి) వీళ్ళంతా కలిసి పన్నిన పరమ కంత్రీ వ్యవహారమైనా అయివుండాలి.

శరవేగంతో పూడుకుపోతున్న కలకత్తా ఒడరేవును పరిరక్షించ డానికిగాను సరిహద్దుల నుండి 18 కి.మీ. వరకు బ్యారేజీని కడతానని భారతదేశం ఏకపక్షంగా ప్రకటించినపుడు 1951లో ఫరక్కా వివాదం మొదలైంది. పాకిస్తాన్ దీనిపై తీవ్ర వ్యతిరేకతను తెల్పింది (బంగ్లాదేశ్ 1971లో మాత్రమే ఏర్పడింది). ఖులానా, రాజ్‌షాహీ డివిజన్లలో వ్యవసాయిక జీవనం కుప్పగూలిపోతుందన్న అభ్యర్ధనను త్రోసిపుచ్చి భారతదేశం 1961లో ఫరక్కా నిర్మాణానికి పూనుకుంది. బంగ్లాదేశ్ ఏర్పడిన తర్వాత కూడా యీ విషయమై ఒప్పందానికి రావడానికి నాలుగు సం॥లు పట్టింది. కానీ ముజిబుర్ రహమాన్ హత్యతో భారత ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని పొడిగించ డానికి తిరస్కరించి ఫరక్కా నుంచి ఏకపక్షంగా మొదలెట్టింది. 1977లో నీటి ఒరవడి తక్కువగా వున్న కాలంలో బంగ్లాదేశ్‌కి కనీసం 34,500 క్యూసెక్కుల నీటిని గ్యారంటీగా అందించేటట్లు ఐదేళ్ళ వ్యవధి గల ఒప్పందం కుదిరింది. 1977 నాటి ఒప్పందం గడువుతీరాక నీటి పంపిణీ ఎలాపడితే అలా అడహక్ ప్రాతిపదికన వదలసాగారు. 1988 నుండి భారతదేశం తిరిగి ఏకపక్షంగా ఫరక్కా నుంచి నీళ్ళను తరలించడం సాగింది. భారత ప్రభుత్వపు పై తప్పుడు అక్రమ విధానాల ఫలితంగా బంగ్లాదేశ్‌కి చాలా తరచుగా నీటి ఒరవడి తక్కువగా వున్న కాలాల్లో కేవలం 9,000 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలయ్యేది. భారత ప్రభుత్వపు తప్పుడు జలపంపిణీ విధానాల వల్ల ఫరక్కా బ్యారేజ్ నిర్మాణం ఫలితంగా బంగ్లాదేశ్‌కి చెందిన రెండు సరిహద్దు జిల్లాల్లో వ్యవసాయం, నీటిపారుదల వ్యవస్థలు ధ్వంసమవడమేగాక భూములు నిస్సారమైపోయి అడవులు, మత్స్య పరిశ్రమ పెను నష్టాలకు గురికావడం జరిగింది. ఈ రెండు ప్రాంతాల ప్రజలకు మూడు బిలియన్ డాలర్ల మేరకు నష్టం వాటిల్లిందని అంచనా. దీని ఫలితంగా యీ ప్రాంతాల ప్రజలు దరిద్రులవడమేగాక పెద్దయెత్తున వలసపోయారు. 1981-95 మధ్యకాలంలో ఒక్క ఖులానా ప్రాంతం నుంచే రెండు లక్షల మంది ప్రజలు వలసపోయారు. నిజానికి తరువాత భారతదేశానికి తరలివచ్చిన బంగ్లాదేశ్ వలస ప్రజల్లో చాలామంది ఫరక్కా పర్యావరణ దుష్ఫలితాల ప్రభావంగా ఏర్పడిన కాందిశీకులే. ఇలాంటి విధ్వంసంతో బంగ్లా ప్రజలు భారత ప్రభుత్వంపట్ల అయిష్టత ప్రదర్శించారంటే ఆశ్చర్యపడాల్సిం దేముంది మరి!

## మహాకాళి ఒడంబడిక :

ఇక్కడ కూడా 1980ల మధ్యలో భారత ప్రభుత్వం లెక్కలేనితనంతో ఉత్తరప్రదేశ్‌లోని తనక్‌పూర్ వద్ద శారదానదిపై

(నేపాల్‌లో దీనికి మహాకాళి అని పేరు) డామ్ నిర్మించదలిచింది. ఈ ఆనకట్ట నేపాల్ సరిహద్దుకు కేవలం రెండు కి.మీ. దూరంలో వుంది. సరిహద్దు ప్రాంతం, మరియు ఉమ్మడి నది కావడంతో నేపాల్ యిందుకు వ్యతిరేకించింది. భారత ప్రభుత్వం యీ అభ్యంతరాలను త్రోసిపుచ్చింది. డామ్ నిర్మాణంతో నేపాల్‌వైపు నీటి నిల్వలు పెద్దయెత్తున తరిగిపోయాయి. 1991లో కొయిరాలా ప్రభుత్వంతో నీటి కొరతను తగ్గించడానికి డామ్ సామర్థ్యాన్ని పెంచడానికిగాను నేపాల్‌వైపు గల పది ఎకరాల భూమిలో 577 మీటర్ల చెరువును నిర్మించే విషయమై భారత ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చింది. భారత విస్తరణవాదుల తొత్తు అయిన కొయిరాలా ఇండియా రూపొందించిన పత్రంపై తటపటాయింపులు లేకుండానే సంతకం పెట్టాడు. ఈ ఒప్పందం ఫలితంగా 150 మిలియన్ క్యూసెక్కుల నీళ్ళు, రెండు కిలోవాట్ల విద్యుత్ మాత్రం నేపాల్‌కి దక్కాయి.

ప్రస్తుత మహాకాళి ఒప్పందం వల్ల పంచేశ్వర్ వద్ద 20,000 కోట్ల రూ॥ల విలువైన మెగా ప్రాజెక్టులు తయారై నమ్మశక్యం కానంత పెద్దయెత్తున అంటే 6,000 మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తవుతోంది. పెట్టుబడిలో రెండు దేశాలకూ వాటా వుంది. కానీ నీటి నిల్వలలో విద్యుత్‌లో చాలా భాగం ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు తరలిపోతోంది. అయితే నేపాలీ ప్రభుత్వాన్ని దువ్వేందుకుగాను తనక్‌పూర్ బ్యారేజీ వాటాను పెంచి 300 మిలియన్ క్యూసెక్కుల నీటిని, 7 కిలోవాట్ల విద్యుత్తును నేపాల్‌కి అందించారు. ఫిబ్రవరి 1996లో మహాకాళి ఒప్పందంపై తిరిగి సంతకం చేయడంతో అనేక బహుళజాతి కంపెనీలు యిప్పటికే నేపాల్ జలవిద్యుత్ పరిశ్రమలోకి ప్రవేశించాయి. ఈ ఒప్పందం మహాకాళి జలాల పంపిణీలో వాటాకే కాకుండా భవిష్యత్‌లో జరిగే అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులకు కూడా సంబంధించిన ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. ఇది నేపాల్‌కి చెందిన ఎవరైనా భారతదేశంలో ఎవరికైనా విద్యుత్తును అమ్మవచ్చని స్పష్టీకరించింది. ఇప్పటికే నార్వేకి చెందిన స్టాక్రాఫ్, ఏ.బి.బి., అమెరికాకి చెందిన పాండా ఇంటర్నేషనల్, హర్జా, ఆస్ట్రేలియాకు చెందిన స్నోవీ మౌంటెన్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ కంపెనీలు ఒప్పందం కుదిరిన వెంటనే నేపాల్ జలవిద్యుత్ రంగంలోకి ప్రవేశించాయి. అయితే ఎన్రాన్, టాటాల మధ్య జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన జాయింట్ కొలాబరేషనే దీంట్లో అతి పెద్ద పథకం. ఈ ప్రాజెక్టుకే ప్రపంచబ్యాంకు ఈ మధ్య నిధులను అందిస్తోంది.

ఈ రెండు సరికొత్త ఒప్పందాలు ప్రాథమికంగా భారత పాలకవర్గాలకు ప్రయోజనం కల్గించగా బంగ్లాదేశ్, నేపాల్ దేశాలకు కాసిన్ని మెతుకులు దొరికాయంతే.

## వాణిజ్య సంబంధాలలో పెరుగుదల :

గత కొన్ని సం॥లుగా భారదేశం-దక్షిణాసియా దేశాల మధ్య వ్యాపార సంబంధాలు బాగా పెరిగాయి. అయితే యీ పెరుగుదల అంతా ఏకపక్షంవైపుకే మళ్ళింది. భారత్ నుంచి ఎగుమతులు భారీస్థాయిలో పెరగ్గా పై దేశాల నుంచి భారత్‌కి దిగుమతులు తగినంతగా లేకపోవడమేగాక దాదాపుగా స్తంభించాయి. ఇందువల్ల యీ దేశాల వాణిజ్య లోటు విపరీతంగా పెరిగిపోయింది. భారత పాలకవర్గాలు దక్షిణాసియా స్వేచ్ఛా వాణిజ్య మండలి స్థాపనకు తాపత్రయపడుతుంటే తక్కిన దేశాలు ఏమాత్రం ఆసక్తి చూపకపోవడానికి కారణమేమిటో వాణిజ్య గణాంకాలకేసి చూస్తే తెలిసిపోతుంది. సార్క్ దేశాలు కొనసాగిస్తున్న ప్రపంచ వాణిజ్యంలో ఇండియా వాటా 62% కాగా, దాని విలువ 100 బిలియన్ డాలర్లు. ఈ వాటా పాకిస్తాన్‌కి 18.4%, బంగ్లాదేశ్‌కి 9.4%, శ్రీలంకకి 8.2%, నేపాల్‌కి 1.5%, మాల్దీవులకు 0.25%, భూటాన్‌కి 0.15%గా వుంది.

బంగ్లాదేశ్‌కి భారతీయ ఎగుమతులు 1994-95లో 2,325 కోట్ల రూ॥లు కాగా, 1995-96లో 3,509 కోట్ల రూ॥లకి పెరిగాయి. బంగ్లాదేశ్ నుండి భారత్‌కు దిగుమతులు యీ కాలంలో కేవలం 146 కోట్ల నుండి 299 కోట్ల రూ॥లకు మాత్రమే పెరిగాయి. దీంతో వాణిజ్యంలో రెండింటి మధ్య దూరం పెరుగుతోంది. బంగ్లాదేశ్‌కి ఇండియా ఎగుమతులు 1991-92లో 799 కోట్ల రూ॥ల స్థాయి నుంచి పెరుగుతూరాగా, భారతీయ ఎగుమతుల మొత్తంలో బంగ్లాదేశ్ వాటా 1991-92లో 1.8% నుంచి తదుపరి ఐదేళ్ళలో 3.3%కి పెరిగింది. బంగ్లాదేశ్‌తో స్మగ్లింగ్ వంటి అనధికారిక వాణిజ్యం 7,000 కోట్ల రూ॥గా అంచనావేశారు. బంగ్లాదేశ్ సుంకాలు తగ్గించాక భారతీయ టైటాన్ వాచీలు బంగ్లా మార్కెట్‌కి వెల్లువలా పయనించాయి. తన బంగ్లాదేశ్ పర్యటనలో దేవెగౌడ ''భారతీయ సరుకులకు బంగ్లాదేశ్ ప్రధాన మార్కెట్‌గా ఆవిర్భవిస్తుంద''ని నిస్సిగ్గుగా ప్రకటించాడు.

పాకిస్తాన్‌కి భారతీయ ఎగుమతులు 1994-95 సం॥లలో 179 కోట్ల నుండి 1995-96లో 399 కోట్ల రూ॥లకు చేరగా పాకిస్తాన్ నుంచి భారత్‌కు దిగుమతులు యిదే కాలంలో 165 కోట్ల నుండి 150 కోట్ల రూ॥లకు పడిపోయాయి. భారత విదేశీ వాణిజ్య సంస్థ అంచనా ప్రకారం రెండు దేశాల మధ్య రెండు వేల కోట్ల రూ॥ల విలువైన ద్వైపాక్షిక వాణిజ్యానికి అవకాశముంది. నిజానికి, సమీప భవిష్యత్తులో పాకిస్తాన్ భారతదేశపు పత్తి పంటకు ఏకైక పెద్ద దిగుమతిదారుగా ఆవిర్భవించవచ్చు. 500 కోట్ల రూ॥ల విలువైన అర్ధ మిలియన్ బేళ్ళ పత్తితోపాటు పెద్దయెత్తున వస్త్ర సామాగ్రిని విడిభాగాలను తాను దిగుమతి చేసుకుంటానని పాకిస్తాన్ ప్రతిపాదించింది. స్మగ్లింగ్ వంటి సాధారణ వాణిజ్యం అయితే పాక్ అధికారిక వాణిజ్యం కంటే పది రెట్లు మించి వుంటుందని అంచనా. భారతీయ సరుకులకు పాకిస్తాన్‌లో మార్కెట్‌ను నిర్మించేందుకు ఎంత ఆత్రుత కనబడుతుందంటే మాజీ విదేశాంగ కార్యదర్శి, పాకిస్తాన్ హై కమీషనర్ అయిన జె.ఎన్. దీక్షిత్ ''స్మగ్లింగ్ కూడా మా సరుకులకు పాకిస్తాన్‌లో మార్కెట్‌ను కల్పించడంలో సహాయపడుతుంద''ని చెప్పేంతవరకూ పోయాడు.

శ్రీలంక, నేపాల్‌లలో అయితే పరిస్థితి యింకా హీనంగా వుంది. 1995-96లో శ్రీలంకకు భారతీయ ఎగుమతులు 1,825 కోట్ల మేరకు జరగ్గా శ్రీలంక నుండి దిగుమతులు మాత్రం కేవలం 108 కోట్ల రూ॥ల మేరకే జరిగాయి. నేపాల్‌తో భారత్ వాణిజ్య అసమతుల్యత ప్రస్తుతం 1,700 కోట్ల రూ॥ల మేరకు వుందని అంచనా. శ్రీలంకలో టైటాన్ వాచ్‌లు, మారుతీ కార్లు, భారతీయ పుస్తకాలు, మేగజైన్లు వంటి వస్తువులకు డిమాండు బాగా పెరుగుతోంది. అశోక్‌లైలాండ్ కంపెనీ నుంచి 800 బస్సులను, భారత ప్రభుత్వం నుండి కొన్ని రైలు ఇంజన్లని కొనేందుకు శ్రీలంక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 1996లో భారతదేశం శ్రీలంకకు జపాన్ తర్వాత అతి పెద్ద ఎగుమతిదారుగా ఆవిర్భవించింది.

నేపాల్ విషయానికి వస్తే, భారతదేశం యీనాటికీ 50% కంటే తక్కువగా స్థానిక శ్రమశక్తి, స్థానిక వనరులతో కూడిన నేపాలీ దిగుమతులపై నిషేధం విధించింది. మరే దక్షిణాసియా దేశం కూడా తన పొరుగుదేశంపై యింత కఠిన నిబంధనలను మోపలేదు. అయినా భారత పాలకులు స్వేచ్ఛావాణిజ్యం గురించి మాటలు దంచుతూనేవుంటారు. భారతీయ దుష్ట పాలకవర్గాలు ప్రపంచంలో కెల్లా పెద్ద బానిస వ్యాపారాలలో ఒకటైన వేశ్యావృత్తి గురించి చూసీ చూడనట్లుగా నటిస్తున్నారు. ప్రతి సం॥రం 10,000 మంది నేపాలీ బాలికలు భారతీయ వేశ్యా గృహాలకు అమ్ముడుపోతున్నారు. 9 నుండి 16 సం॥ల వయస్సుండే యీ బాలికలు 7,000 నుంచి 20,000 రూ॥ల చొప్పున కొనివేయబడుతుంటారు. వీరి విలువ ఒక ఎద్దుకంటే తక్కువ, ఒక వీడియో రికార్డర్ కంటే తక్కువ ధర పలుకుతుంది.

పై వాణిజ్య గణాంకాలు, యివి పెరుగుతున్న ధోరణి అనేవి భారతదేశంలోని భారీ వాణిజ్య కుటుంబాలు, బహుళజాతి సంస్థలు 1998 నాటికి స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని ఏర్పర్చే విషయంపై ఎందుకు శ్రద్ధ పెడుతున్నాయో తెలిపే సాక్ష్యాలుగా సరిపోతాయి. అయితే వాణిజ్యంతోపాటు సరిహద్దులకవతల పెట్టుబడులను తరలించడం కూడా శరవేగంగా పెరుగుతోంది.

## దక్షిణాసియాలో భారతీయ పెట్టుబడుల పెరుగుదల

హిమాలయా ప్రాంతంలోని విస్తారమైన జలవిద్యుత్ వనరులనూ, ఈశాన్య భారత రాష్ట్రాల్లోని శ్రేష్టమైన సహజ వనరులను కొల్లగొట్టేందుకుగాను భారీ పెట్టుబడులను సిద్ధం చేస్తున్నారు.

జలవిద్యుత్‌కు సంబంధించి పైన చెప్పిన విధంగా మహాకాళి ఒప్పందంపై సంతకాలు అయినాక నేపాల్‌లో అత్యంత భారీ ప్రాజెక్టులకై పథకం వేశారు. హిమాలయా ఉప ప్రాంతం నేపాల్‌లలో తక్షణం లభ్యంకాగల 30,000 మెగావాట్ల జలవిద్యుత్ శక్తి వుందని అంచనా. నేపాల్ ఒప్పందంతో పాటు భారత ప్రభుత్వం 1996 మార్చిలో భూటాన్‌తో రెండు ప్రధాన ఒప్పందాలను కుదుర్చుకుంది. తొలి ఒప్పందం 'టాలా' ప్రాజెక్టు వద్ద జలవిద్యుత్ ఉత్పత్తికి సంబంధించింది. ఇండియా, భూటాన్ ప్రభుత్వాలు 1,020 మెగావాట్ల విద్యుత్‌ను సంయుక్తంగా ఉత్పత్తి చేయాలని నిర్ణయించాయి. భూటాన్ విద్యుత్ విషయంలో స్వయంపోషక దేశం కావడంచేత యిక్కడ తయారయ్యే విద్యుత్‌ను మొత్తంగా భారతదేశమే కొంటుంది. 2,000 కోట్ల రూ॥ల విలువైన యీ ప్రాజెక్టులో 60% నిధిని భారతదేశం గ్రాంట్‌గా అందించడమేగాక తక్కినవాటిని మినహాయింపు రూపంలోని రుణంగా యిస్తుంది. రెండవది, భారీ సిమెంట్ పరిశ్రమకి సంబంధించిన ఒప్పందం. ఇది మొదట్లో 'టాలా' ప్రాజెక్టుకుగాను సిమెంటుని అందించి తరువాత అధిక భాగాన్ని భారత్‌కి పంపడానికి ఉద్దేశింపబడింది. టాటాల ఏ.సి.సి. కంపెనీ, భూటాన్ ప్రభుత్వాల మధ్య సంయుక్త పరిశ్రమలాగా వుండబోయే యీ 'డంగ్రాన్' సిమెంటు పరిశ్రమ సం॥కి 5 లక్షల మిలియన్ టన్నుల సిమెంట్‌ని ఉత్పత్తి చేయగలదు.

ఇక ఈశాన్య భారతానికి సంబంధించి ప్రభుత్వం ఈశాన్య తిరుగుబాట్లను అణచివేసేందుకు యీ ప్రాంతంలోని అమూల్యమైన సహజ వనరులను బంగ్లాదేశ్ ఆసియన్ పరిధి ప్రాంతానికి తాకట్టు పెట్టేందుకు పూర్తి పథకాలతో సిద్ధంగా వుంది. ఈశాన్య భారత్ రాష్ట్రాలు దూరప్రాచ్యంలోని మార్కెట్లతో అనుసంధానింపబడగల ఒక మార్గాన్ని భారత్ పారిశ్రామిక మండలి రూపొందించింది. ఇప్పటికే బంగ్లాదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఫెడరేషన్ అధ్యక్షుడు అయిన సాల్మన్ రహమాన్ 1996 సెప్టెంబరు నాటికి ఈశాన్య భారతంలోని సహజ వనరులపై అంచనాకు (ప్రత్యేకించి సహజవాయువు) తన దేశ సరుకులకు ఒక బలమైన మార్కెట్ కోసం 34 మంది ప్రతినిధులతో కలిసి యీ ప్రాంతాన్ని సందర్శించాడు. దీంట్లో భాగంగా భారత, బంగ్లాదేశ్‌లు తమ మధ్య నిలిచిపోయిన సరిహద్దు వాణిజ్య ఒప్పందాన్ని పునరుద్ధరించుకున్నాయి. థాయ్‌లాండ్, మయన్మార్, బంగ్లాదేశ్‌లు ఒక అభివృద్ధి కోణంలో భాగం కాగలవని ఈశాన్య ప్రాంత సంపదలతో కూడిన భారతదేశం యీ త్రికోణపు నాల్గవ భాగస్వామిగా వుండగలదని అవి ఆశిస్తున్నాయి. భారతదేశం మయన్మార్‌లో ఒక రోడ్డు ప్రాజెక్టును థాయ్‌లాండ్ నుంచి ఇండియాలో కలిసే ఒక ట్రాన్స్ ఆసియన్ ప్రధాన రహదారిని నిర్మించింది. భారతదేశం యీమధ్యే 'ఆసియన్'లో పూర్తి హక్కులున్న భాగస్వామిగానూ, ఆసియా రీజినల్ ఫోరమ్ సభ్యురాలిగా చేర్చుకోబడడంతో యీ ప్రాంతపు ఆర్థిక వ్యవస్థలన్నీ మొత్తంగా సమైక్యపర్చబడినాయి. ఈశాన్య భారతంలోని తీవ్రవాదాన్ని అణచడంపై దృష్టి కేంద్రీకరించడం ప్రధానమంత్రులుగా అయినవెంటనే దేవెగౌడ, గుజ్రాల్‌లు యిరువురూ ఈశాన్య భారతంలో సుదీర్ఘ పర్యటనలు జరపడం, ఈశాన్య భారతానికి వీరు 6,100 కోట్ల రూ॥ల సహాయ పథకం ప్రకటించడం, దావోస్ ప్రపంచ ఆర్థిక సమావేశంలో దేవెగౌడ నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (I-M) పార్టీ, యితర గ్రూపుల మధ్య సంభాషణకు కూడా ప్రయత్నాలు జరపడం

వంటివన్నీ భారతీయ పాలకవర్గాలకు భారీ ప్రయోజనాలనందించే విధంగా ఈశాన్య భారతాన్ని దాని సహజ సంపదను కొల్లగొట్టే దీర్ఘకాలిక పథకంలో భాగమే.

పాక్ వ్యతిరేక ప్రచార జపాన్ని అన్ని విధాలుగా కొనసాగిస్తూనే భారత పారిశ్రామిక మండలికి చెందిన పూర్తిస్థాయి గల టీమ్ పాకిస్తాన్ టెక్నాలజీని మెరుగుపర్చే ప్రణాళికతో వాహనాలు తదితర రంగాల్లో పెట్టుబడుల స్థాపన అవకాశాల పరిశీలనతో 1996 మే నెలలో పాకిస్తాన్‌ని సందర్శించింది.

శ్రీలంకలో అనేక జాయింట్ కొలాబరేషన్లు ఏర్పడినాయి. 1995లో శ్రీలంక ప్రభుత్వ అధీనంలోని వతన్‌వాలా టీ ప్లాంటేషన్ లిమిటెడ్ కంపెనీలో టాటా టీ కంపెనీ 51% వాటాని సంపాదించింది. వతన్‌వాలా ప్లాంటేషన్‌కి 12,435 హెక్టార్ల మొత్తం ప్రాంతంతో కూడిన 20 ఎస్టేట్‌లు వున్నాయి. శ్రీలంక కంపెనీలోని మెజారిటీ వాటాల స్వాధీనంతో అంతర్జాతీయ మార్కెట్‌లో సుప్రసిద్ధమైన షరోన్, కెనిల్ వర్త్ వంటి టీ బ్రాండ్‌లు టాటాల నియంత్రణలోకి వచ్చేశాయి. దీంతోపాటు ఈ మధ్యే ఓ భారతీయ పారిశ్రామికుడు 18 కోట్ల రూ॥ల పెట్టుబడితో శ్రీలంకలో వస్త్ర ఉత్పత్తి పరిశ్రమను స్థాపించాడు. సియట్ టైర్స్, లంకా-అశోక్ అశోక్ లేలాండ్ వంటి ఇండో-శ్రీలంక జాయింట్ వెంచర్లు, యిప్పటికే ఏర్పడగా భారత జాతీయ పాల అభివృద్ధి బోర్డు శ్రీలంక ప్రభుత్వానికి చెందిన 'మిల్కో' పాల పరిశ్రమతో అనుసంధానం కుదుర్చుకున్నది. బిస్కట్లు, రసాలు, జామ్‌లు, ఔషధాలు వంటి రంగాల్లో M.N.C.లతో భాగస్వామ్యం కలిగిన అన్ని భారతీయ బ్రాండులు యిప్పటికే జపాన్, కొరియా బ్రాండ్లతో పోటీ పడుతున్నాయి.

నేపాల్‌లో భారతీయ యునైటెడ్ బ్రేవరీస్ నేపాల్ బ్రేవరీస్‌లోని 51% వాటాల స్వాధీనంతో నేపాల్ మద్యం వాపారంపై అదుపు సాధించింది.

ఇండియాలోని MNCలతో కలగలిసిన దళారీ బడాబూర్జువా వర్గం సరిహద్దులకవతల పెట్టుబడులు పెట్టడంతో ఇటీవలి పెరుగుదల కూడా దక్షిణాసియాలో విడుపులేని దౌత్య కార్యకలాపాలకి, భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య మండలి తక్షణ స్థాపనపై చేస్తున్న పెను ఒత్తిడికి మరో కారణం. అయితే యీ మొత్తం ఆర్థిక పెరుగులతో పాటు భారతదేశం విదేశీ పెట్టుబడిని తప్పనిసరిగా సంరక్షించాలి. బడా పెట్టుబడికి ఏకైక అతి పెద్ద ప్రమాదం ఏంటంటే పెరుగుతున్న పోరాటాలే. కాబట్టి ఏ రకంగానైనా వాటిని అణచేయడం భారత పాలకవర్గాల ప్రాథమిక రాజకీయ లక్ష్యాలలో ఒకటైంది. కాబట్టి దేశంలోపల తీవ్రవాద వ్యతిరేక పథకాల్లోకి దిగేముందు యీ ద్విముఖ పథకంలో సహాయపడమని పొరుగు దేశాలను భారత పాలకవర్గాలు ఒత్తిడి పెడుతున్నాయి.

## దక్షిణాసియాలో ప్రతీఘాతుక చర్యల ప్రారంభం :

50 సం॥ల పాటు యిరుగుపొరుగు చిన్న దేశాలపై భారత పాలకవర్గాల పెత్తనం, గుత్తాధిపత్యాల ఫలితంగా యీ దేశాల ప్రజలు భారత పాలకవర్గాలపై నిరంతర ద్వేషం పెంచుకుంటూ వచ్చారు. నిత్యం బెదిరింపులు, దాదాగిరి, చివరకు లెక్కలేకుండా చేసే ఆక్రమణ దాడుల ఫలితంగా యీ దేశాల్లోని ఒక సెక్షన్ పాలకవర్గాలలో వివిధ స్థాయిల్లో భారత పాలకవర్గాలపై తీవ్ర వైషమ్యం ఏర్పడింది. అయితే భారత పాలకవర్గాలపై నేరుగా దాడిచేసే దెబగితీయలేని బలహీనత ఫలితంగా యీ దేశాల్లో అనేకం ఇండియాలోని అసమ్మతి ఉద్యమాలకు సాయంచేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలని చూశాయి. ఇలా భారతదేశం లోపల తిరుగుబాట్లు పెరిగినపుడు అనేక పొరుగుదేశాలు ఈ తిరుగుబాటు దారులు తమతమ దేశాలను స్థావరాలుగా ఉపయోగించుకుంటుంటే పట్టించుకోకపోవడమేగాక కొన్ని దేశాలైతే వారికి క్రియాశీలకంగా సాయపడుతూవచ్చాయి. ఈ క్రమాన్ని సైతం ఆపివేయాలని చూస్తున్న భారత పాలకులు గుజ్రాల్ సిద్ధాంతం యొక్క అజెండాలోని అత్యంత ప్రాధాన్యాంశాలలో ఒకటిగా దీన్ని కూడా వుంచాయి.

చివరకు అత్యంత చిన్న దేశమైన భూటాన్ రాజు సైతం 1996 మార్చిలో నాలుగు రోజుల పాటు భారత్‌లో అధికార పర్యటన జరిపినపుడు రెండు ప్రధాన ఒప్పందాలపై సంతకం చేయడంతో పాటు తిరుగుబాటు వ్యతిరేక చర్యలకై పథకం కూడా ఎజెండాలో ఒక ప్రధానాంశం అయి కూర్చుంది. దీంట్లో భాగంగా రాజు అప్పటి హోమ్‌మంత్రి ఎస్.బి. చవాన్, అత్యున్నత ఇంటెలిజెన్స్ అధికారులు, చివరకు భారతీయ సేనాధిపతితో కూడా సమావేశాలు జరిపాడు. టెర్రరిస్ట్ కార్యకలాపాలపై దాడిచేసి నిర్మూలించడానికి కలిసి పనిచేయాలని రెండు దేశాల ప్రభుత్వాలూ అంగీకారానికి వచ్చాయి. దీంతో పాటు, భూటాన్ భూభాగం నుంచి పనిచేస్తున్న ఈశాన్య ప్రాంత తిరుగుబాటుదార్లను ఎదుర్కోవడానికిగాను ఓ కొత్త అదనపు ఒప్పందంపై రెండు దేశాలూ సంతకంచేశాయి.

బంగ్లాదేశ్ విషయానికి వస్తే, భారతదేశపు ప్రాధాన్యాంశాలలో వాణిజ్య సరళీకరణ కంటే కూడా తిరుగుబాటు వ్యతిరేక చర్యలే తొలి స్థానంలోకి చేరాయి. 1997 జనవరి 5న దేవెగౌడ బంగ్లా పర్యటన సందర్భంగా ఇరు దేశాల ప్రధానమంత్రుల సమావేశాలలో ఈ ప్రాంతంలోని తిరుగుబాట్లపై దాడిచేయడానికిగాను యిరు బలగాలను కలిపే నిర్ణయం తీసుకున్నారు. ఈశాన్య ప్రాంత తిరుగుబాట్లపై దాడికిగాను రెండు దేశాలూ సరిహద్దుల సమర్థ నిర్వహణకై తక్షణ చర్యలు తీసుకోవాలని దేవెగౌడ నొక్కిచెప్పాడు. ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికిగాను సరైన చర్యలు తీసుకోవడమే మా ముందున్న తక్షణ కర్తవ్యం అంటూ దేవెగౌడ పునరుద్ఘాటించాడు. 1997 ఫిబ్రవరిలో ఇండో-బంగ్లాదేశ్ వర్కింగ్

గ్రూప్ మూడవ సమావేశంలో ఈశాన్య ప్రాంతపు భద్రతా పరిస్థితి గురించి, తిరుగుబాటుదార్లకు వ్యతిరేకంగా ఉమ్మడి చర్యలు తీసుకునే అంశం గురించి భారతదేశం మరోసారి బంగ్లాదేశ్‌ని హెచ్చరించింది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటుదార్ల ఉనికిని తెలిపే పత్రాలను, వారి బ్యాంక్ అకౌంట్ల వివరాలను బంగ్లా అధికారులు యీ సందర్భంగా భారత ప్రభుత్వానికి అందించారు. తర్వాత ఏప్రిల్ రెండవ వారంలో డైరెక్టర్ జనరల్ స్థాయిలో వారం రోజుల పాటు జరిగిన ఇండో-బంగ్లా సరిహద్దు సమన్వయ సమావేశంలో బంగ్లా రైఫిల్స్ డైరెక్టర్ జనరల్ (డి.జి.) భారత సరిహద్దు భద్రతా దళం డి.జి.కి వాగ్దానమిస్తూ భారత్‌కు వ్యతిరేకంగా కొనసాగే ఎలాంటి తిరుగుబాటు కార్యకలాపాలనూ తమ ప్రాంతంలో అనుమతించనని చెప్పాడు. ఈశాన్య ప్రాంత మిలిటెంట్లకు సంబంధించిన 18 శిభిరాలను యిటీవలే బంగ్లాదేశ్ కూల్చివేసిందని అతడు తెలిపాడు. బంగ్లా ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ మహబూబ్ రహమాన్ ఏప్రిల్ చివరలో ఇండియా సందర్శించినపుడు ఈ త్వరిత చర్యలన్నీ సమీక్షింపబడినాయి. అతడు తన సుదీర్ఘ పర్యటనలో రక్షణ మంత్రిని, భారత త్రివిధ బలగాల అధిపతులను కలిశాడు. తిరుగుబాటు వ్యతిరేక చర్యలపై ప్రత్యేకించి పనిచేస్తున్న భారత సర్వసేనాధిపతి రాయ్ చౌధురితో యితడు ప్రత్యేకంగా సుదీర్ఘ సమావేశం జరిపాడు. తామిరువురమూ యిక నుండి ప్రత్యేక బాంధవ్యంతో పనిచేస్తామని, టెర్రరిజానికి వ్యతిరేకంగా పరస్పరం సహకరించుకుంటామని, బంగ్లా సైనికులు ఇండియాలో శిక్షణ పొందుతారని రెండు దేశాల సైన్యాలు ప్రకటించాయి.

నేపాల్‌కి సంబంధించి కూడా తెర వెనక ఒత్తిడి తీవ్రంగానే వుండి వుండాలి. అందుకే కొద్ది నెలల్లోపే నేపాల్ నూతన ప్రధాని చాంద్ తన ప్రభుత్వం టెర్రరిజాన్ని తనిఖీ చేయడంలో నిబద్ధత వహిస్తోందని తమ దేశంలో పాకిస్తానీ ఇంటెలిజెన్స్ సర్వీస్ కార్యకలాపాలను నిర్మూలిస్తామని పదేపదే ప్రకటించాడు. నేపాల్ ప్రభుత్వంను కార్యాచరణకు పురిగొల్పేందుకై నేపాల్ భారత వ్యతిరేక ఐ.ఎస్.ఐ. కార్యకలాపాల స్థావరంగా మారుతోందని పదేపదే భయంగొల్పేలా ప్రకటనలను చేసింది.

పాకిస్తాన్‌తో నూతనంగా ప్రారంభించిన చర్చలలో కాశ్మీర్‌కు తరలివస్తున్న ఆయుధ తదితర సరఫరా మార్గాలను తెంచివేయడానికిగాను కావలసిన అన్ని ప్రయత్నాలను గురించి చర్చిస్తారనడంలో సందేహమే లేదు. గుజ్రాల్ యీ సం॥ జనవరిలో శ్రీలంకలో పర్యటించిన సందర్భంగా, భారతీయ నిర్వహణా బలగాల (IPKF) పరాజయం తర్వాత ప్రత్యక్ష సహాయం సాధ్యం కాకుండాపోయినప్పటికీ శ్రీలంక ఉత్తర, తూర్పు ప్రాంతాలలో పునరావాస చర్యలకుగాను భారత ప్రభుత్వం శ్రీలంకకు ఐదు కోట్ల రూ॥లను విరాళంగా యిచ్చింది. ఇది తమిళ టైగర్లకు వ్యతిరేకమైన చర్యే. గుజ్రాల్ ప్లాట్, ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్., ఇ.పి.డి.ఆర్. వంటి భారత్ అనుకూల తమిళ పార్టీలతో విస్తృత సమావేశాల్లో పాల్గొని ఏ సమస్య పరిష్కారానికైనా ఢిల్లీకి రమ్మని ఈ పార్టీల నాయకులను వ్యక్తిగతంగా ఆహ్వానించాడు. ఇదంతా కూడా ఏ దేశపు అంతర్గత వ్యవహారాల్లోనూ మరో దేశం జోక్యం చేసుకోరాదనే గుజ్రాల్ సిద్ధాంతంతో ఏకీభవించని విషయం కాదా?

అందువల్ల క్రూరమైన నిరగింధపూరిత సైనిక చర్యల నుపయోగిస్తూ తన సొంత ప్రజా వ్యతిరేక విధానాల ద్వారా సృష్టించుకున్న సమస్యల పరిష్కారానికిగాను భారత ప్రభుత్వం యిలా యితర ప్రభుత్వాలను వాడుకోవాలని కోరుకుంటోంది.

## బడా జాతి దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలి :

దేశంలోపల బడా జాతి దురహంకారాన్ని పెంచి పోషించడం పాలకవర్గ విధానంలో భాగం. అయితే గత దశాబ్దంలో యిది మరింత తీవ్ర రూపం దాల్చింది. పాలకవర్గ ప్రచారానికి జాతీయ సమైక్యత, హిందూ రాష్ట్ర వంటి నినాదాలు ప్రధాన వాహికలు. ఈ నినాదాలకు అనుబంధంగా పాక్ వ్యతిరేక ఉన్మాదం పదేపదే ముద్రలేయబడిన కాశ్మీర్, పంజాబ్ ''టెర్రరిస్టుల''కు వ్యతిరేకంగా ఉన్మత్తత, ముస్లిం వ్యతిరేక కార్యక్రమాలు వంటివి. దేశంలోపల జాతీయ దురహంకారపు భావోద్వేగాలను మరింత రెచ్చగొడతాయి. బి.జె.పి., కాంగ్రెస్ యీ తరహా ప్రచారంలో ముందున్నప్పటికీ అన్ని పార్లమెంటరీ పార్టీలుకూడా యిందుకు సంబంధించి తమ స్థాయికి తగ్గ టముకు వాయిస్తూనే వున్నాయి. ప్రత్యేకించి పత్రికా వ్యవస్థ మొత్తంగా యీ విధానాన్ని కౌగిలించుకుని దీన్ని వ్యాపింపజేయడంలో క్రియాశీలంగా పాల్గొంటుంది. ఈ అంశంపై పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా కాస్తంత అసమ్మతిని చూడాలన్నా చాలా కష్టం.

పాలకవర్గాలలోని వివిధ సెక్షన్లలోని ధోరణుల మధ్య ఏకాభిప్రాయాన్ని గమనిస్తే యిది దేశ పాలకులకు ఎంత అవసరమో సూచిస్తుంది. ఇందుక్కారణం ఒకటే. ఈనాటి పాలకవర్గ విధానాలెన్నింటికో అగ్రజాతి దురహంకారమన్నది ఒక మానసిక రూపాన్ని సృష్టిస్తుంది. ప్రథమంగా దక్షిణాసియాలో భారత విస్తరణవాద పాత్రకి యిది విస్తృత ప్రజామోదాన్ని కల్పిస్తుంది. రెండవది, జాతుల ఉద్యమాలన్నింటినీ భారత వ్యతిరేక ఉద్యమాలుగా ముద్రించటానికి యిది ఒక ప్రాతిపదికను కలిగిస్తుంది. మూడు, ముస్లిం మైనారిటీని పాకిస్తాన్ అనుకూల వర్గంగా చిత్రిస్తూ తద్వారా హిందూ జాత్యంహకారాన్ని రెచ్చగొట్టేందుకుగాను యిది సమర్ధవంతమైన ఆయుధం. నాలుగు, అన్నింటికంటే ముఖ్యమైనదేమంటే, యిది సాంస్కృతిక జాతీయవాదం వంటి పలు రకాల పేర్లతో ఒక తప్పుడు దేశాభిమానాన్ని రేకెత్తించడం ద్వారా దేశాన్ని మొత్తంగా సామ్రాజ్యవాదుల, MNCల ప్రయోజనాల నిమిత్తం తాకట్టుపెట్టే క్రమంలోంచే ప్రజల దృష్టిని మళ్ళించగలుగుతుంది. ఇలా

*(తరువాయి 43వ పేజీలో)*

# భారతదేశ ప్రజల రక్తాన్ని పీల్చివేస్తున్న అమెరికా రాబందులు

మన ముడిసరుకులను, శ్రమశక్తిని కొల్లగొట్టడంతో సంతృప్తి చెందక భారతీయ పాలకులు జీన్ టెక్నాలజీపై తన ప్రయోగాల్లో భారతీయులను గినియా పందుల్లాగా వాడుకునేందుకుగాను బహుళజాతి సంస్థల మందుల పరిశ్రమతో రహస్య ఒప్పందాలకు పాల్పడుతున్నారు. వెనకబడిన గిరిజనులు యీ కుట్రలో ప్రధానంగా బలవడమేగాక వారికి తెలీకుండానే భారీ స్థాయిలో రక్తం కొల్లగొట్టబడుతోంది. ఈ రాబందుల కృత్యం పట్ల ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తూండడంతో యీ రక్తం, డి.ఎన్.ఏ. నమూనాలు ఏ అధికారిక అనుమతితో నిమిత్తంలేకుండా దేశం నుండి తరలి పోతున్నాయి.

ఈ దుష్కృత్యాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాక యిలాంటి దుష్ట పథకాలలో చురుగ్గా సహాయ సౌకర్యాల నందిస్తోంది. జెనెటిక్ ప్రాజెక్టులను చేపట్టేందుకు యింతవరకూ 'భారతీయ ఆరోగ్య పరిశోధనా మండలి'కి మాత్రమే అనుమతి వుండేది. ఇప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ యీ రంగంలో ఎమ్.ఎన్.సి.లతో సహా అందరికీ తలుపులు తెరిచేసింది. ఇంతకన్నా ప్రమాదకరమైనదేమంటే హ్యూమన్ జెనోమ్ పరిశోధనలపై భారతదేశం చొరవను పెంచేందుకై అంతర్జాతీయ మానవ జన్యు పరిశోధనా ప్రాజెక్టుతో మన బయోటెక్నాలజీ (జీవ సాంకేతిక) శాఖ సహకరించడమేగాక వచ్చే ఐదేళ్ళలో యీ ప్రాజెక్టుకుగాను 78 కోట్ల రూ॥లను కేటాయించింది. ప్రభుత్వం ఓవైపు ఆహారం, ఆరోగ్యం, విద్యలపై సబ్సిడీల కోత గురించి చర్చిస్తూ మరోవైపు బహుళజాతి సంస్థల మందుల పరిశ్రమల నిలువుదోపిడీకి సహకరించేందుకుగాను యింత పెద్ద మొత్తాన్ని ఖర్చుపెట్టాలని చూస్తోంది.

జన్యు పదార్థాల ఎగుమతిపై నిషేధాన్ని ప్రకటిస్తూనే ఆరోగ్య మంత్రిత్వశాఖ భారతీయ నగరాలలో విస్తృతంగా జన్యు పరిశోధనా కేంద్రాల నేర్పర్చేందుకుగాను 'ప్రొ జీన్' అనే అమెరికన్ బహుళజాతి సంస్థకు అనుమతినిచ్చింది. ఒక జన్యు పరిశోధనకిగాను అమెరికాలో పెట్టే 700 డాలర్ల ఖర్చుతో పోలిస్తే మన దేశంలో కేవలం 150 డాలర్ల ఖర్చు మాత్రమే అవుతుంది.

జన్యువులు రక్తంలో భాగం. మానవ ప్రాణుల్లో వారసత్వ విశిష్టతకు బాధ్యత వహిస్తూ యివి రక్తంలోని 24 రకాల క్రోమోజోమ్‌లలో వుంటాయి. లోపభూయిష్టమైన జన్యువులను పరిశీలించి వ్యాధులతో వాటిని జతచేసి చివరకు ఒక రోగనిర్మూలనా పద్ధతిని కనిపెట్టాలని బహుళజాతి సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. అటువంటి ఒక నూతన ఆవిష్కరణ ద్వారా పండే పెను లాభాలపై కన్నేసి వుంచుతూ బహుళజాతి సంస్థల మందుల కంపెనీలు యీ రంగంలో రికార్డు సృష్టించాలని చూస్తున్నాయి. జన్యుపరమైన ఔషధ పరిశ్రమకు భవిష్యత్తులో 100 బిలియన్ డాలర్లకు మించిన విలువ వుంటుందని అవి పసిగడుతున్నాయి. ఆధునిక ఔషధ మార్కెట్ విలువతో పోలిస్తే యిది పది రెట్లు ఎక్కువగా వుంటుంది. ప్రభుత్వం మన ప్రజలను గినియా పందులుగా అమ్మివేస్తూండడమే గాక పై పరిశోధనకు నిధులు కల్పించి సహకరిస్తోంది.

వ్యాధిగ్రస్తమైన, చెడు రక్త కణ నిర్మాణాలు కలిగిన విశాలమైన దళిత, గిరిజన ప్రజానీకమే యీ పరిశోధనకు ముడి సరుకులు. ఉదాహరణకు, అనీమియా రోగ కణాలను విస్తృతంగా కలిగిన దళిత ప్రజానీకంమీదే యీ రక్తంపీల్చే రాబందులు ఆశపెట్టుకుని వున్నాయి. బయో టెక్నాలజీ శాఖ ప్రతినిధి ఒకరైతే ''భారతదేశంలో అరుదైన జన్యు అవ్యవస్థతలతో బాధపడుతున్న వారు జనాభాలో అనేకమంది వున్నారు. ఇక్కడ నమూనాల కొరత అసలుండదు'' అని అత్యుత్సాహంగా ప్రకటించేంత వరకూ పోయాడు. బహుళజాతి కంపెనీలను ఆకర్షించేందుకుగాను ఆత్రుత పడుతూ ''భారతదేశంలో నూతన శిశువుల్లో రెండు శాతం మంది పుట్టుకతో వచ్చిన అవ్యవస్థలతో బాధపడు తున్నారని'' అతడు ప్రకటించాడు. దీనికితోడు భారతదేశం అంతరిస్తున్న 75 గిరిజన జాతుల నిలయంగా వుంది. వీటికే బయో టెక్నాలజీ శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మరో ఎమ్.ఎన్.సి. తొత్తు అయిన భారతీయ శాస్త్ర విజ్ఞాన సంస్థ (ISI)కి చెందిన పార్థా మజుందార్ నాగరికతతో సంబంధం లేని, అత్యధిక స్థాయిలో రక్తసంబంధీకుల వ్యవస్థ కలిగిన పురాతన బృందాల ప్రజానీకం మనకుందని, వీళ్ళే జన్యుపరమైన బంగారు గనులుగా ఉపయోగ పడతారని పేర్కొన్నాడు.

జన్యు పరిశోధనా ప్రాజెక్టులకు సంబంధించిన చట్టాలను, సూత్రాలను మార్చేందుకుగాను ఆరోగ్య మంత్రిత్వశాఖ మంత్రులకు, అధికారులకు కోట్లాది డాలర్లను యిప్పటికే కుమ్మరించి వుంటారనడంలో సందేహమే లేదు. అయితే సామాజిక బాధ్యత, న్యాయచింతన ఏమాత్రం లేని భారతీయ శాస్త్రవేత్తలు కొందరు సైతం కళ్ళు చెదిరే వేతనాలకు, విదేశీ ప్రయాణాలకు ఆశపడి గిరిజనుల రక్తం పీల్చే పనిముట్లుగా మారుతున్నారు. ఈ రక్తదాహపు కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ మౌనంగా సాయపడుతున్నాయి. 'జాతీయవాదపు' కేకల బి.జె.పి. సాధారణ ఉమ్మడి కార్యక్రమం గురించి గొంతు చించుకుంటున్న రివిజనిస్టులు కూడా దీంట్లో భాగమే. ❑

# దీర్ఘవ్యాధులపాలైన దక్షిణ కొరియా ''ఆర్థిక అద్భుతం''

దశాబ్దాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు అనుసరించిన అస్తవ్యస్త విధానాల వల్ల దేశ ప్రజలు ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకుండా పోయారని మనకంటే పేదరికంలో మునిగివున్న దేశాలు 'సరైన' ఆర్థిక విధానాలు అవలంభించడం ద్వారా గణనీయ ప్రగతి సాధించి ఆర్థిక అదూగితాలను సాధించాయని జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, సింగపూర్ వంటి దేశాల ఆర్థిక విధానాలను యికమీదైనా చేపట్టకపోతే ఆంధ్ర రాష్ట్ర ప్రజల అభివృద్ధి అధోగతే అంటూ గత సంవత్సర కాలంగా తెలుగుదేశం చంద్రబాబు ఊదరగొడుతుండడంతో ''ఆర్థిక అదూగితం'' అనే భావన రాష్ట్రంలో బాగా ప్రచారంలోకి వచ్చింది. అందులోనూ దక్షిణ కొరియా ఆర్థిక పటుత్వం గురించి పదేపదే తడిమే చంద్రబాబు సంవత్సరం లోపే ఆ దేశం తీవ్రమైన పారిశ్రామిక అశాంతి పాలవడంతో యిపుడు, మలేషియా, సింగపూర్ 'బాట'లను వల్లెవేస్తూ అభివృద్ధి పరిశీలనల పేరిట విదేశీ యాత్రలను చేపడుతూ ప్రజల్ని మభ్యపెడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆసియా అదూగితాన్ని ప్రత్యేకించి దక్షిణ కొరియా ఆర్థికాభివృద్ధి చరిత్రలోని తెరవెనుక వాస్తవాలను చర్చించాల్సిన అవసరం వుంది.

ఆర్థికాభివృద్ధి భావనకు సంబంధించిన సమస్త చర్చల సారాంశం పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానపు స్వేచ్ఛా మార్కెట్ అభివృద్ధి సిద్ధాంతాలకనుగుణంగా దశాబ్దాల నుండి కొనసాగుతోంది. ప్రత్యేకించి సోషలిజం పేరుతో రాజ్యమేలిన రష్యా, తూర్పు యూరప్ తరహా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానం 1990లలో కుప్పకూలడంతో ప్రపంచీకరణ, మార్కెటీకరణ తదితర సామ్రాజ్యవాద సిద్ధాంతాల అనుకూల ప్రచారం బాగా ఊపందుకుంది. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు సరళీకరణ ఆరోగ్యకరమైన అనుసరణీయమైన అభివృద్ధి మార్గాలనీ జపాన్‌తోపాటు తూర్పు ఆసియా 'టైగర్' దేశాల ఆర్థిక సౌష్టవానికి అవే మూలకారణాలని ప్రపంచబ్యాంకు, ఐ.ఎమ్.ఎఫ్.లు పాశ్చాత్య దేశాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ప్రపంచంలో ప్రతి దేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించేలా తాము వ్యవస్థాపర సర్దుబాట్లను సూచిస్తూ తగిన రుణసహాయం అందిస్తూనే వున్నా, కొన్ని దేశాలు మాత్రమే వాటిని సక్రమంగా ఉపయోగించుకుంటున్నాయని తక్కిన దేశాలు వెనకబడే వున్నాయని యీ అంతర్జాతీయ ద్రవ్యసంస్థలు చెవినిల్లుగట్టుకుని పోరుతున్నాయి. తమ సలహాలను పాటించిన ఆసియన్ టైగర్ దేశాలను యిటీవల చైనా, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ వంటి దేశాలు సైతం ప్రపంచం మొత్తంమీద గరిష్ట స్థాయిలో అభివృద్ధి సాధిస్తున్నాయని అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు ప్రశంసలు గుప్పిస్తున్నా, వాస్తవం మరోలా వుంది.

పై ద్రవ్య సంస్థల ప్రశంసలు పొందుతున్న దేశాలన్నీ రెండవ ప్రపంచయుద్ధం తర్వాత 1960ల నుండే ఆర్థికాభివృద్ధి క్రమంలోకి ప్రవేశించాయన్నది గమనార్హం. 1950-60ల నాటికి సోవియట్ యూనియన్‌తో పాటు తూర్పు యూరప్, చైనా, కొరియా, క్యూబా, వియత్నాం తదితర దేశాల్లో సోషలిస్టు ప్రభుత్వాలేర్పడి, సామ్రాజ్యవాద ముఠాకు వ్యతిరేకంగా బలమైన సోషలిస్టు దేశాల కూటమి పోటీగా నిలబడడంతో వాటి విస్తరణను అడ్డుకుని ఆసియా యూరప్‌లలో కమ్యూనిజం వ్యాప్తిని ఎదుర్కోవడానికి గాను అమెరికా అగ్రరాజ్యం కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలను ఆయుధంగా వాడుకుంది. వాటిలో ప్రధానమైంది జపాన్. ఆసియాలో కమ్యూనిజం విస్తరణకు వ్యతిరేకంగా జపాన్‌ను అభివృద్ధికి ప్రతీకగా నిలబెట్టాలని సంకల్పించిన అమెరికా యీ పథకంలో భాగంగా జపాను ఉత్పత్తులను నిరాటంకంగా సుంకం విధింపులు లేకుండా తాను దిగుమతి చేసుకోవడమే కాకుండా ఒక్కో సందర్భంలో జపాను అవసరం లేదని నిరాకరించినప్పటికీ, తమ దేశంలో కనుగొన్న ఆధునిక సాంకేతిక జ్ఞానాన్ని జపాన్‌కు ఎప్పటికప్పుడే అమెరికా ఎగుమతి చేస్తూనే వచ్చింది. అమెరికాలోని 'జపాన్ పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' అధినేత చామెర్ జాన్సన్ యీ వివరాలను పేర్కొంటూ ''యిలా తన మార్కెట్‌ని వినియోగించుకుంటూ జపాన్ వేగంగా అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించినందువల్ల ప్రతిగా 50 వేల మంది అమెరికన్ సైనికులను జపాన్ భూభాగంపై వుండేలా చూసుకుని వ్యూహాత్మకంగా అమెరికా లాభపడింది. ఈ సైనికులు తైవాన్‌ని వ్యతిరేకిస్తున్న చైనాను నియంత్రించేందుకు చేసిన దీర్ఘకాలిక ఏర్పాట్లలో భాగం'' అని అన్నాడు.

ఇదే పద్ధతిని తూర్పు ఆసియా దేశాలు, ఆసియా పసిఫిక్ దేశాలు వంటివి తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కీలకంగా వున్న ప్రతి ప్రాంతంలోనూ అమెరికా ఉపయోగించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం సోషలిస్టు కూటమి ప్రేరణతో వలస దేశాలు కొన్ని స్వతంత్రం పొందాక అమెరికా తన ఆధిపత్య విధానాల్లో భాగంగా దురాక్రమించి అంతర్యుద్ధాలను రెచ్చగొట్టి కొరియా, వియత్నాం తదితర దేశాలను చీలగొట్టిన క్రమంలో దక్షిణ కొరియా, దక్షిణ వియత్నాంలను తన గుప్పిట్లో పెట్టుకుంది. సోషలిస్టు చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌కి మద్దత్తునిచ్చింది. వలస పాలనతో, అంతర్యుద్ధాలతో కుప్పగూలిపోయిన విదేశాల్లోకి అమెరికా పెట్టుబడులు విస్తారంగా ప్రవహించాయి. 1960ల తదుపరి చరిత్ర క్రమంలో వియత్నాం విలీనమై కమ్యూనిస్టుల పాలనలోకి పోగా దక్షిణ కొరియా 37 వేల మంది అమెరికా సైన్యాలకు స్థావర ప్రాంతంగా మారి అమెరికా ప్రత్యక్ష ప్రభావంలోకి పోయింది. తన స్థావరాలను బలోపేతం చేసుకుని కమ్యూనిజాన్ని నిరోధించడానికి గాను దక్షిణ కొరియా, తైవాన్, జపాన్ వంటి కొన్ని పరిమిత దేశాలకు అమెరికా అన్ని రకాలుగా వెన్నుదన్నుగా నిలబడింది. ఈ ప్రాంతాలన్నింటిలో జరిగిన ఆర్థికాభివృద్ధికి వెనక యీ నేపథ్యం వుంది. కొరియా అదూగితం కూడా దీంట్లో ఓ భాగం.

కొరియా దేశం 1948లో జపాన్ ఆధిపత్యం నుండి బయటపడింది. 1949-53 అంతర్యుద్ధంలో దేశం రెండుగా చీలి, ఉత్తర కొరియా సోషలిస్టు దేశంగా అవతరించి దక్షిణ కొరియా అమెరికా ప్రాబల్యంలోకి పోయి అతి తక్కువ కాలంలోనే మిలిటరీ పాలనలోకి పోయింది. అమెరికా నుండి పెట్టుబడులను, యితర వనరులనూ విస్తృతంగా పొందింది. దక్షిణ కొరియా భారతదేశంలోని రాష్ట్రాలకంటే ఎంతో చిన్నది. ప్రస్తుత జనాభా 4 కోట్ల 50 లక్షలు. అక్షరాస్యత 96%. నగర జనాభా 78% (ఇండియాలో 26%). ఎగుమతులు 1975లో ఐదు బిలియన్ డాలర్లు కాగా, 1995 నాటికి 131 బిలియన్ డాలర్లు. 1964లో జరిగిన 100 మిలియన్ల ఎగుమతులతో పోలిస్తే గత 30 ఏళ్ళలో ఎగుమతుల అభివృద్ధికి వెయ్యి రెట్లు దాటింది. ద్రవ్య నిల్వలు 35 బిలియన్ డాలర్లు. బ్రహ్మాండమైన బొగ్గు నిల్వలున్న దక్షిణ కొరియా వస్త్ర పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్, ఉక్కు, పెట్రో రసాయనాలు, నౌకానిర్మాణం, మోటారు వాహనాలు వంటి పరిశ్రమల్లో పెద్ద ముందంజ వేశాయి. ఇక్కడి నిర్మాణరంగ వాణిజ్యం (కన్‌స్ట్రక్షన్ బిజినెస్) ప్రపంచంలోకెల్లా లాభదాయకంగా వుంది. నౌకా నిర్మాణంలో ప్రపంచంలో రెండవ స్థానముంది. 1994లో ప్రపంచ నౌకా నిర్మాణంలో 27% నౌకలు యిక్కడే తయారైనాయి. స్థూల జాతీయోత్పత్తి (జి.ఎన్.పి.) 1996లో 8.4% కాగా, 1996 చివరకు 6.8%కి పడిపోయింది. 30 సం॥ల కాలంలో ఉత్పత్తిరీత్యా గరిష్ఠ అభివృద్ధిని సాధించగలగడానికి సైనిక పాలకులు వరుగా అమలుపరుస్తూ వచ్చిన నియంతృత్వ పెట్టుబడిదారీ విధానాల కారణం అని ప్రశంసిస్తున్నారు. కానీ దీని ఫలితంగా దేశంలోని ఉత్పత్తి అంతా 30 అతి పెద్ద వాణిజ్య కూటములు - కంగ్లామరేట్స్ - పరమై బలిసిపోయాయి. దేశప్రజల కొనుగోలుశక్తికి దోహదమివ్వని యీ తరహా అభివృద్ధి ఫలితంగా దేశంలోని అన్ని వనరులూ కారుచౌకతో కూడిన మానవశ్రమ సామ్రాజ్యవాద, పాశ్చాత్య దేశాల అవసరాలకు ఖర్చయి దేశమే ఒక పెద్ద ఎగుమతి జోన్ లాగా మారింది. ప్రజాస్వామ్యం అనేది 'షాయెబోల్'ల (కంగ్లామరేట్స్) వాణిజ్య ప్రయోజనాలకు పరిమితమై సామ్రాజ్యవాదులకు దేశాన్ని తాకట్టు పెట్టొద్దని నిరసిస్తున్న ప్రజల జాతీయ భావాలు సామంతుల ఉక్కుపాదాలకింద నలుగుతూ వస్తున్నాయి. ఈ జాతీయ భావాలు కల ప్రజలు ముఖ్యంగా విద్యార్థుల, కార్మికుల సంఘటిత పోరాటాలే 1960 నుంచి అమెరికా అనుకూల నియంతల పీఠాలను కదిలిస్తూ దక్షిణ కొరియాలో అభివృద్ధి వెనక దాగివున్న వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియజేస్తూ వస్తున్నాయి. ఈ క్రమంలో 1980లో, 1987లో, 1996లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలకు దిగిన వేలాదిమందిని సైన్యం కాల్చిచంపింది. మరికొన్నివేల మందిని నిరగింధించి చిత్రహింసలు పెట్టి దీర్ఘకాలిక జైలుశిక్షలకు గురిచేసింది. 1980లో 'క్వాంగ్ జూ' నగరంలో సైనిక కుట్రకు వ్యతిరేకంగా తిరగబడిన ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించి రెండు వేల మందిని చంపించినందుకు కారకులైన యిద్దరు దేశాధ్యక్షులు 1996 మధ్యలో మరణ, యావజ్జీవ శిక్షల పాలయ్యారు.

''ప్రజాస్వామ్య'' దేశం కాబట్టే దక్షిణ కొరియా అభివృద్ధి చెందుతోంది అనే వాదనలు పరమ బూటకమని దేశ చట్టాలు నిరూపిస్తున్నాయి. తూర్పు జర్మనీ, రివిజనిస్టు పాలకులు ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో పశ్చిమ జర్మనీలో తమ సంబంధాలను తెంచివేస్తూ రెండు దేశాలకూ మధ్య కట్టిన 'బెర్లిన్ గోడ'ను కమ్యూనిస్టు నియంతృత్వానికి మారుపేరుగా ప్రపంచమంతా తీవ్రంగా ప్రచారం చేసిన బూర్జువా పత్రికలు యీ శతాబ్దం చివర్లో అంతకంటే ఘోరంగా ప్రవర్తిస్తున్న దక్షిణ కొరియా పాలకుల దుశ్చర్యలను గాలికొదిలేశాయి. సామ్రాజ్యవాదుల కుట్రల వల్ల 1953లో విభజింపబడిన ఉభయ కొరియాలు ఏకంగావాలని, తమ దేశంలో అమెరికా సైన్యాల తిష్టకు అంతం పలకాలని ఎలుగెత్తి వీధుల్లోకి వస్తున్న వేలాది దక్షిణ కొరియా యూనివర్శిటీ విద్యార్థులను కమ్యూనిస్టు కుట్రదారులుగా, దేశద్రోహులుగా చిత్రిస్తూ ప్రతి పాలకుడూ అణచివేస్తూంటే స్వేచ్ఛా సమానత్వాల గురించి చెవులు దిబగిళ్ళు పడేలా దరువువేసే పాశ్చాత్య ప్రపంచం మౌనం వహించింది. దక్షిణ కొరియా అభివృద్ధికి ఆటంకులుగా వీరిని చిత్రిస్తోంది. 1996లో సియోల్ యూనివర్శిటీ మీదకు హెలికాప్టర్‌లతో, టాంకులతో, మోర్టారులతో దాడిచేసి ఆరువేల మంది విద్యార్థులను సైన్యం అరెస్టుచేసి ఉత్తర కొరియాను సమర్థిస్తున్న దేశద్రోహులని నేరం మోపి తీవ్రమైన శిక్షలు విధిస్తే స్వేచ్ఛా వ్యాపార ప్రభోధకులకు చీమ కుట్టినట్లయినా కాలేదు.

దేశంలో శాంతిభద్రతలను అదుపులో పెట్టేందుకుగాను మిలిటరీ 'ప్రజాస్వామ్య' నియంతలు రూపొందిస్తూ వచ్చిన జాతీయ భద్రతా చట్టం, దేశం ఏకీకరణపై జాతీయ భావాలు కలిగిన దక్షిణ కొరియా ప్రజల మనోభావాలను గత యాభై సం॥ల నుండి దారుణంగా అణచిపెడుతూండడమేగాక ఐక్య కొరియాకై సడలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై అమానుష హత్యాకాండను, నిరగింధాన్ని చట్టబద్ధం చేసింది. ఈ రాక్షసచట్టం ప్రకారం ఉత్తర కొరియాతో దక్షిణ కొరియా ప్రజలు సంబంధం పెట్టుకోవడం పూర్తిగా నిషిద్ధం. ఉత్తర కొరియా జాతీయ విముక్తి దినాల్లో పాల్గొని ఆ ప్రజల విశేష గౌరవాదరణను పొందివచ్చిన దక్షిణ కొరియా యూనివర్శిటీ విద్యార్థినిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నేరం ఆరోపించి ప్రభుత్వం ఆమెకు పది సం॥ల కఠిన కారాగార శిక్షను విధించింది. ప్రపంచ సమాచార కేంద్రంగా ఆవిరొవిస్తున్న ఇంటర్‌నెట్ వరల్డ్‌వైడ్ వెబ్‌లో ఉత్తర కొరియా అధ్యక్షుడిని ప్రశంసిస్తున్న వ్యాఖ్యలు పొందుపరిచారన్న కారణంగా ఇంటర్‌నెట్‌లో ఉత్తర కొరియా హోమ్ పేజీని తెరచి చదివే హక్కును కూడా దక్షిణ కొరియన్లకు లేకుండా 'ప్రజాస్వామ్య ప్రభుత్వం' నిషేధించింది. 1996 డిసెంబరులో రూపొందించబడిన నూతన చట్టాలు ప్రజలపై మరింతగా విరుచుకుపడినాయి. ఉత్తర కొరియా అనుకూల కార్యకలాపాలకు దిగాడని యిటీవల ఒక బౌద్ధ సన్యాసిని అరెస్టుచేశారు. సరిహద్దుల్లో గల ఉత్తర కొరియా బౌద్ధులతో దక్షిణ కొరియా బౌద్ధులు మాట్లాడడానికి ప్రయత్నించినా అరెస్టు చేస్తున్నారు. ఉత్తర కొరియా పత్రికలను, పుస్తకాలను అనుమతి లేకుండా చదివినా, ఆ దేశానికి ఉత్తరాలు పంపినా అరెస్టే. చివరకు

యిది ఏ స్థాయికి చేరిందంటే ప్రదర్శనకారులను తరచుగా అరెస్టు చేయడం, నిరగింధించడం తగదని డాంగ్‌కుక్ యూనివర్శిటీ 'టైమ్స్' పత్రిక సంపాదకుడు ప్రభుత్వానికి సలహా ఇచ్చినందుకు గాను అతన్ని జైలులో పెట్టారు.

## ఆర్థిక అద్భుతం వెనక నీలినీడలు :

ఐదు దశాబ్దాల దక్షిణ కొరియా చరిత్ర అంతా ప్రజల తిరుగుబాట్లను, నిరసనలను క్రూరంగా అణచివేసిన నియంతల చరిత్రే. అమెరికా ప్రయోజనాల ముందు సాగిలపడినందుకుగాను ప్రజల అసహ్యానికి గురికాని పాలకుడు ఒక్కడైనా వీరిలో లేడంటే అతిశయోక్తి కాదు. 1948లో ఎన్నికైన తొలి అధ్యక్షుడు 'సిగ్మన్‌రా' అమెరికా కీలుబొమ్మగా మారి 1960లో కాలేజీ విద్యార్థుల తిరుగుబాటు ఫలితంగా 'హవాయి' దీవులకు పారిపోయాడు. రెండవ అధ్యక్షుడు యూన్ బో సన్ 1961లో సైనిక కుట్ర వల్ల గద్దె దిగగా కుట్రదారి మేజర్ జనరల్ పార్క్ చుంగ్ హీ మిలిటరీ నియంతృత్వంతో 18 సం॥ల పాటు దేశాన్ని ప్రజలను అణచిపెట్టి 1979లో తన ప్రధాన భద్రతాధికారిచే చంపబడినాడు. తదనంతర రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో మరో సైనిక జనరల్ చున్‌డువాన్ అధికారంలోకి వచ్చి దేశాన్ని పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టినాడు. ప్రతిపక్షాలను నిషేధించి దేశాన్ని చీకటికొట్టుగా మార్చేశాడు. ఎన్నికల ప్రక్రియను త్రోసిపుచ్చి తన వారసుడిగా రోటేవూ అనే అనుకూల సైన్యాధికారిని ప్రకటించడంతో లక్షలాదిమంది విద్యార్థులు, కార్మికులు, స్త్రీలు, మధ్యతరగతి ప్రజలు వారాల తరబడి నిరసన ప్రదర్శనలు జరపడంతో దక్షిణ కొరియాలో తన ఉనికికే చేటు రాగల ప్రమాదాన్ని పసిగట్టి అమెరికా ఒత్తిడితో చున్‌తో రాజీనామా యిప్పించి నామమాత్రపు స్వేచ్ఛా వాతావరణం కల్పించింది. ప్రతిపక్షం అణచివేయబడిన పరిస్థితుల్లో 1988 ఎన్నికల్లో రోటేవూ గెలిచి 1993 వరకూ పాలించాడు. మార్కెట్ సంస్కరణలతో అవినీతి పరాకాష్టకు చేరి ప్రజల విశ్వాసం కోల్పోయిన పరిస్థితుల్లో అవినీతిని అంతంచేస్తానని నమ్మించి ప్రతిపక్ష నేత కిమ్ యామ్ సాంగ్ 1993లో అధికారంలోకి వచ్చాడు. చున్ చువాన్ నుంచి కిమ్ యామ్ సాంగ్ వరకూ అంటే 1980 నుంచి 1997 దాకా దక్షిణ కొరియా బడా వాణిజ్య గ్రూపుల అవినీతి పాలకవర్గం రాజకీయ విరాళాల (హవాలా లాంటి) కుంభకోణంలో మంత్రులూ, దేశాధ్యక్షుడి కొడుకూ కూడా యిరుక్కుని కోర్టుల పాలవడంతో పాలకుల విశ్వసనీయత అడుగంటిపోయింది.

సం॥కి 80 డాలర్ల తలసరి ఆదాయంతో 1950లలో ఆసియాలోకెల్లా అత్యంత నిరుపేద దేశాల్లో ఒకటిగా వుండిన దక్షిణ కొరియా యిపుడు ఆసియా ఖండంలో పెట్రోలేతర (non-petrol economy) మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వికసించిందని, అట్లే తైవాన్, సింగపూర్‌లు కూడా చితికిపోయిన పరిస్థితుల్లోంచే మొదలై నేటికి 'ఆసియా టైగర్స్'గా ఉరకలెత్తుతున్నాయని ఎన్ని 'అవకతవకలున్నా అవి స్వేచ్ఛా సమాజాలు కాబట్టే యింతటి పెను అభివృద్ధిని అవలీలగా సాధించాయ''ని, మన దేశంలో పాలకుల ప్రచారం. కానీ అసలు వాస్తవం ఏందంటే, పై తూర్పు ఆసియా దేశాలన్నీ దాదాపుగా అటు సైనిక పాలన కిందనో లేక ప్రజాస్వామ్యం పేరుతో పచ్చి నియంతృత్వ పాలన కిందనో దశాబ్దాలుగా కొనసాగుతున్నవే. పైగా యీ దేశాలన్నీ కూడా ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల సైనిక సలహా, సహాయాలపైన ఆధారపడుతున్నవే. సాక్ష్యాత్తూ సింగపూర్ ప్రధాని గోచోక్ టాంగ్ ''వ్యవసాయ దేశాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ అనేది త్వరితగతిన ప్రగతి సాధించడానికి పనికిరాద''ని ప్రకటించాడు. బహుళపక్ష రాజకీయ వ్యవస్థ వుంటే మాకీ అభివృద్ధి సాధ్యపడేదికాదని కూడా అతను పేర్కొన్నాడు. సైనిక పాలన, నియంతృత్వం అనే లక్ష్య ప్రకటనతోనే తాము 'అభివృద్ధి' సాధించామని ఆ దేశాల పాలకులు నేరుగా ప్రకటిస్తున్నారు. అందుకే ఆ దేశాల న్యాయపత్రాలు అత్యంత అల్ప విషయాలకు కూడా ప్రజలను క్రూరాతిక్రూరంగా మధ్యయుగాల పద్ధతిలో శిక్షించేలా వున్నాయి.

ప్రపంచబ్యాంకు, దాని తైనాతీల ఆదర్శ జ్యోలుగా ప్రచారం చేస్తున్న ఆసియా టైగర్లు (సింగపూర్, తైవాన్, దక్షిణ కొరియా) అమెరికన్ సైనిక పారిశ్రామిక వ్యవస్థ అండదండలతోనూ, ఆర్థిక సహాయంపైనా ఆధారపడి వుంటూ దానితో పలు సైనిక ఒప్పందాలతో సతమతమవుతూన్నాయి. దీనికన్నా ప్రధానంగా యీ దేశాలన్నీ ప్రభుత్వ జోక్యం ద్వారానే పూర్తి అజమాయిషీలోనే కార్యక్రమాలను అమలుజరుపుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణ కొరియా ఆర్థిక ప్రయోగానికి ఊపిరి అంతా కొరియాలో మూలమట్టుగా అమలుజరిగిన భూసంస్కరణలే. అమెరికా కనుసన్నలలో మెలిగే సైనిక పాలకులు తమ అధికార ప్రయోజనాలు కాపాడుకోక తప్పనిసరి పరిమితులు తలెత్తిన సందర్భంలో యీ సంస్కరణలు ప్రవేశపెట్టాల్సివచ్చింది. ప్రజల ఒత్తిడితో భూసంస్కరణలు అమలుజరగడం ద్వారా శ్రమశక్తికి విలువతెచ్చిన ఉత్పత్తి శక్తులు గ్రామసీమల్లోంచి విడుదలై ఉత్పాదకశక్తి పెరిగింది. 1960లలో సైనిక నియంత పార్క్ చుంగ్ హీ ప్రవేశపెట్టిన సియోల్ అన్ డాంగ్ (మన పని మనమే చేసుకోవాలి) అనే నిరగింధ శ్రమ పథకం తప్పనిసరై తీసుకువచ్చిన భూసంస్కరణల ఫలితంగా వ్యవసాయదేశమైన దక్షిణ కొరియా 76 శాతం పైగా ప్రజలు పట్టణాలకు తరలడం ద్వారా పారిశ్రామిక దేశంగా మారింది.

రాష్ట్రాన్ని మరో దక్షిణ కొరియాగా చేస్తానని ఊదరగొడుతున్న చంద్రబాబు బడ్జెట్‌లో కూడా భూసంస్కరణల మాట ఎత్తకుండా జాగ్రత్త పడుతున్నాడు. ఒకప్పటి 3 ఎకరాల సాధారణ రైతు 15 సం॥ల కాలంలో 300 కోట్ల రూ॥లకు, వందలాది ఎకరాల భూములకు, పరిశ్రమలకు అధిపతిగా మారడం ద్వారా దక్షిణ కొరియా అవినీతి పాలకులతో పోటీపడుతున్నాడు.

అయితే ఒకవైపు భూసంస్కరణ, మరోవైపు పారిశ్రామికీకరణ క్రమం అంతా దక్షిణ కొరియాలో పెద్దయెత్తున పశ్చిమ రాజ్యాల నుంచి రుణాలు తెచ్చుకోవడం ద్వారా, పశ్చిమ రాజ్యాల మార్కెట్లకు సరుకులు పంపడం ద్వారా విదేశీ టెక్నాలజీపైన అధికాధికంగా ఆధారపడడం ద్వారా సాధ్యపడింది. కొరియా

ద్రవ్యలోటు (Current Accounct deficit) 22 బిలియన్ డాలర్ల (ఒక బిలియన్ = 100 కోట్లు) రికార్డుస్థాయికి చేరుకుంది. తామిచ్చిన రుణాల చెల్లింపులకై టైగర్ దేశాలను సామ్రాజ్యవాదులు కేవలం ఎగుమతులపై ఆధారపడే దేశాలుగా మార్చివేశాయి. ఈ టైగర్ దేశాలన్నింటిలోనూ దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ విదేశీ రుణాలపై అత్యధికంగా ఆధారపడింది. ఈ మేరకు దక్షిణకొరియా సైనికంగా, ఆర్థికంగా అమెరికాకు బందీ అయిపోజొచ్చింది.

ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వ అజమాయిషీలో నడపడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల రుణాలన్నీ విస్తృతంగా బడా వాణిజ్య గ్రూపులకే దక్కి దేశీయ ఉత్పత్తి, ఎగుమతులన్నీ వాటి గుప్పిట్లోకే పోయాయి. ప్రధానంగా హ్యుండయ్, సామ్‌సంగ్, దేవూ, ఎల్.జి. (లక్కీ గోల్డ్‌స్టార్) అనే నాలుగు ప్రధాన వాణిజ్య గ్రూపులు – కంగ్లామరేట్స్ – దేశంలోని అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలలో మూడవ వంతు, దేశ ఎగుమతులలో సగం భాగం వరకు వీటి ఆధ్వర్యంలో ఎదుగుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన నాలుగు సంస్థలను ప్రభుత్వం నిరంతరం ఆదుకుంటుంది కాబట్టి బ్యాంకులు వాటిని అత్యంత రక్షిత రుణగ్రహీతలుగా భావిస్తాయి. దేశంలో లభ్యమవుతున్న మొత్తం పెట్టుబడిలో అధిక భాగాన్ని యీ కంపెనీలకే బ్యాంకులు అప్పులిస్తున్నాయి. దీంతో చిన్నతరహా సంస్థలకు అప్పులు దొరకడమే మృగ్యమైపోయింది.

కేవలం 3 దశాబ్దాల కాలంలో పర్వతాలవలె తమ ఆర్థిక సామ్రాజ్యాల్ని దేశంలోనేగాక ప్రపంచమంతటా విస్తరింపజేసు కున్నాయి. భారతదేశంలోనూ గత కొన్నేండ్లుగా, శామ్‌సంగ్, దేవూ, హ్యుండయ్ కంపెనీలు సొంత ఫ్యాక్టరీలను నిర్మిస్తూ ఉన్నత మధ్యతరగతి వర్గాలకవసరమైన కార్లు, ఎలక్ట్రానిక్ వంటి పలు విలాస వస్తువుల తయారీలో నిమగ్నమయినాయి. అయితే కంపెనీల యీ ఆర్థిక విజృంభణ చరిత్ర అంతా దళారీ పాలకుల, పారిశ్రామిక కంపెనీల కుమ్మక్కులతో నిండిపోయినందువల్ల ఈ కాలమంతటా రాజకీయ, విరాళాల, అవినీతి కుంభకోణాలు వెల్లువెత్తాయి. దక్షిణ కొరియా కంపెనీల అవినీతి పాలన ఎంత విస్తృతంగా పేరుకు పోయిందంటే యిటీవలే మన దేశంలో ప్రవేశించిన 'దేవూ' కంపెనీ 1200 కోట్ల రూ॥ల ప్రజల ముడుపును ముంచివేసిన సి.ఆర్. భన్సాలీ క్యాపిటల్ మార్కెట్ (సి.ఆర్.బి) కుంభకోణంలో యిరుక్కుని తన అక్కౌంట్ల స్తంభనకు గురైంది. అట్లే అధికారంలోకి వచ్చిన ప్రతి కొరియా పాలకుడూ యిక్కడ తన పార్టీకి బిలియన్ల కొద్దీ విరాళాలిచ్చిన వాణిజ్య గ్రూపులకు అనుకూలంగా బ్యాంకు రుణాలను విస్తారంగా కల్పించడంలో మునిగి కుంభకోణాలతో అప్రతిష్టపాలై గద్దె దిగి శిక్షల పాలైనవాళ్ళే.

రాజకీయ వత్తిళ్ళతో తమ వద్ద నున్న వాస్తవ నిల్వలకన్నా మించి షాయెబోల్‌లకు రుణాలు కల్పించిన కొరియన్ బ్యాంకింగ్ వ్యవస్థ 1996 నుంచి బీటలువారడం మొదలుబెట్టింది. మరోవైపు ప్రజల అవసరాల ప్రాతిపదికన కాకుండా గొంతులు కోసుకునే పరస్పర పోటీలో మార్కెట్ పరిస్థితులతో పనిలేకుండా శరవేగంగా అవధులు మించి విస్తరించడం ద్వారా దేశ సరిహద్దులు దాటి వ్యాపించిన షాయె బోల్‌లు యీ సం॥రం నుంచి కుప్పగూలడం ప్రారంభించాయి. కొరియా ఆర్థిక వ్యవస్థకు కీలకంగా వుండే హాన్‌బో ఉక్కు కంపెనీ దాదాపు ఆరు బిలియన్ డాలర్ల రుణభారంతో 1997 మొదట్లో దివాలాతీసింది. మార్చి 19న దేశంలో 26వ అతి పెద్ద వాణిజ్యసంస్థ అయిన షమ్మీ స్టీల్ ఒక బిలియన్ డాలర్ల విలువైన బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలలో చేతులెత్తేసింది. ఇలా షమ్మీ, హాన్‌బో, హల్లా, న్యూ కోర్, హనిల్, డోంగ్ బూ, దోసాన్ వంటి పది అతి పెద్ద వాణిజ్య సంస్థలు తమ మూలధనాన్ని మించిన అతి విస్తృత రుణాల ఊబిలో చిక్కుకుపోయాయి. ఉదాహరణకు 680 బిలియన్ 'వాన్'ల మూలధనమున్న హాన్‌బో 4,486 బిలియన్ వాన్‌ల రుణాన్ని తీసుకుంటే, హోన్వా కంపెనీ 1,600 బిలియన్ వాన్ల మూలధనానికి గాను 10,672 బిలియన్ వాన్‌ల రుణాలను కేంద్రీకరించింది. షమ్మీ కంపెనీ అచిర కాలంలోనే భారీ సంస్థగా అవతరించే ఉద్దేశ్యంతో 220 మిలియన్ డాలర్లను ఉత్తర అమెరికాలో రెండు స్టీల్ ప్లాంట్‌ల స్థాపనకు మరో 300 బిలియన్ వాన్‌లను పూసాన్ వద్ద చాంగ్‌వాన్ స్టీల్ ప్లాంట్ విస్తరణకు చెల్లించింది. హాన్ బో దెబ్బతో గుక్క తిప్పుకోలేకపోయిన కొరియా బ్యాంకింగ్ వ్యవస్థకి షమ్మీ పతనంతో మెడలు విరిగినంత పనయింది. షాయె బోల్‌ల ప్రయోజనార్థం ప్రభుత్వం రుద్దే అదనపు పాలసీ రుణాల కల్పన భారాన్ని తట్టుకునేందుకుగాను అత్యంత లోపభూయిష్ట రుణపద్ధతి నవలంభించిన ప్రైవేటుబ్యాంకులు ఈ పరిణామాలతో కుప్పగూలి పోయాయి. ఇంతవరకూ అలాంటి దివాలాలను తట్టుకుంటూ వచ్చిన ప్రభుత్వం OECD నిబంధనలకు, సరళీకరణ సూత్రాలకు అనుగుణంగా యికనుండీ దివాలా కంపెనీలను ప్రజల పన్నులతో ఆదుకునే పరిస్థితి లేదని తేల్చిచెప్పింది.

పూర్తిగా ఎగుమతి ప్రధాన వ్యవస్థ అయిన దక్షిణ కొరియాలో ఎగుమతులు పెరిగిన కొద్దీ అధిక వ్యయంతో కూడిన పారిశ్రామిక సామాగ్రి, విడిభాగాల దిగుమతులు అంతే స్థాయిలో పెరుగుతూ వచ్చాయి. దీనికితోడు జపాన్, చైనా తదితర దేశాల కారుచౌక ఉత్పత్తుల పోటీలుకూడా కొరియా వాణిజ్యాన్ని దెబ్బతీశాయి. 1995–96 మధ్యకాలంలో డాలర్‌తో పోలిస్తే జపాన్ 'యెన్' విలువ పెరగడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో కొరియా ఉత్పత్తులు భారీగా అమ్ముడయ్యాయి. ఇపుడు జపాన్ 'యెన్' నాలుగు సం॥ల క్రితం స్థాయికి దిగజారిపోవడంతో కొరియా ఎగుమతులు పడిపోయాయి. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ మాంద్యానికి గురవడంతో కంప్యూటర్ పరిశ్రమకు అవసరమైన మెమొరీ చిప్స్ (DRAMS) ఉత్పత్తులలో ప్రపంచంలోకెల్లా మేటి అయిన కొరియా బాగా దెబ్బతినింది. మరోవైపు కమాండ్ కేపిటలిజం పేరుతో యింతవరకూ దక్షిణ కొరియాలో రక్షిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తూ అభివృద్ధికి ప్రతీకగా నిల్చిన అమెరికా యిప్పుడు అన్ని రంగాల్లో ఆధిపత్యం వున్న ప్రభుత్వం పాత్రను వేగంగా తొలగించాలని బహుళజాతి సంస్థల దిగుమతులకు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని మార్కెట్ శక్తులకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని ఉద్యోగభద్రతను తొలగించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. దీని ఫలితంగా రక్షిత, ఆర్థిక వ్యవస్థలో ఓ మేరకు ఉద్యోగ

# రైతులకు లాఠీదెబ్బలు, మిల్లర్లకు భూస్వాములకు వరాల వర్షం కురిపించిన కర్షక సదస్సులు

జూన్ 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు 'కర్షక విజ్ఞానవేదిక' పేరున జిల్లాలవారీగా రైతాంగ సదస్సులను అత్యంత ప్రచార ఆర్భాటంతో రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. తక్కువ పెట్టుబడి వ్యయంతో ఆహారధాన్యాలు, వాణిజ్య పంటల్లో అధికోత్పత్తి సాధించడం, రైతుకు గిట్టుబాటు ధర లభించేలా మార్కెట్ డిమాండ్‌కు తగిన విధంగా పంటల స్వరూపంలో మౌలికమైన మార్పు తెచ్చేందుకు రాష్ట్రవ్యాపితంగా రైతుల్ని సమీకరించి చైతన్యవంతం చేయడమే యీ వినూత్న పథకం యొక్క లక్ష్యంగా ప్రభుత్వం ప్రకటించింది. మహారాష్ట్రలో అన్నా హజారే అనే ''స్వచ్ఛంద'' సేవకుడి నాయకత్వాన జరిగిన గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ప్రేరణతో ఈ పథకాన్ని ప్రభుత్వం రూపొందించింది. అధికారంలోకి వచ్చినప్పటి నుండి యిప్పటి వరకు చంద్రబాబు ప్రభుత్వం ఏడు జనాకర్షక పథకాల్ని తీసుకొచ్చింది. 'కూతలు, అరుపులేగాని కుప్పల్లో యిత్తులు లేని' చందంగా యీ పథకాలన్నీ నీటి మూటలుగా మిగిలిపోయాయి. గతం నుండి ప్రజలకు కొంత ఉపయోగపడే కొన్ని పథకాల్ని మాయంచేసింది. కేంద్ర, రాష్ట్ర పథకాలన్నీ 'జన్మభూమి' పథకం అనే ఎండమావిలో కలిసి పోయాయి. జన్మభూమి పథకంలాగే 'కర్షక విజ్ఞాన వేదిక' కూడా ఒక ప్రచార ప్రహసనంగా మిగిలిపోయింది. ప్రజలు ప్రేక్షకపాత్రను కూడా వహించలేనంత దుర్భరంగా ఈ సదస్సులు తయారయ్యాయి. విసుగుపుట్టించే రాజకీయ నాయకుల ఉపన్యాసాలు, నిపుణుల, శాస్త్రవేత్తల నిర్జీవ ఉపదేశాలతో విసిగి సదస్సుల నుండి వెనుదిరిగే ప్రజల్ని నిరగింధించడం అనే ప్రక్రియ, కడప జిల్లాలో పోలీసులు లాఠీలతో కొట్టి రైతుల్ని నిలిపివుంచడంతో పరాకాష్టకు చేరుకుంది. రైతులుకానటువంటి ప్రజల్ని కూడా డబ్బుగి ఆశతోనూ, బలవంతంగానూ పెద్దయెత్తున సదస్సులకు తరలించారు. పాల్గొన్న మేరకు రైతాంగం ప్రతి సదస్సులోనూ నిరసన వ్యక్తంచేసింది.

మౌలిక సమస్యలన్నింటిని మరుగుపర్చి, వ్యవసాయరంగం రాష్ట్రంలో వెనకబడిపోవడానికి కారణం, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులలో సేద్యం చేయకపోవడమేననీ, దాన్ని నేర్పించేందుకు శాస్త్రజ్ఞులచేత పాఠాలు చెప్పిస్తున్నామని చంద్రబాబు ప్రకటించాడు. వ్యవసాయ పరిశోధనపై శాస్త్రజ్ఞులకు ప్రభుత్వాధికారులకు, రైతాంగానికి మధ్య అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయరంగ అభివృద్ధికి కృషిచేస్తానని ప్రగల్భాలు పలికాడు. అయితే ప్రతి చోట తమ సమస్యలపై నిలదీయడం, నిరసన వ్యక్తంచేయడంతో అనేకచోట్ల నిర్వాహకులు రైతుల్ని చేతులు జోడించి వేడుకోవాల్సివచ్చింది. శ్రీకాకుళంలోనైతే యివేవీ పనిచేయకపోవడంతో ఉపన్యాసాలు ఆపి సినిమాపాటలు వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతి సదస్సులోనూ ముఖ్యమంత్రి ప్రసంగం అయిపోవడంతో పోలీసులు, బందోబస్తు వెనుదిరగడంతో మిగతా పాఠాలు వినకుండా రైతులు యిళ్ళకు వెళ్ళిపోయారు. పోలీసులు నిరగింధించినచోట రైతులు గోడలుదూకి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేలమంది ప్రజల్ని తరలించి, నిరక్షరాస్యులైన వారికి తరగతి గదులలో సైన్సు పాఠాలు చెప్పినట్లు చెబితే, విజ్ఞానం కాదుగదా విషాదం కలుగుతుంది. శాస్త్రజ్ఞులు కనుగొన్న కొత్త వంగడాలేమైనా వుంటే అవి విత్తన వ్యాపారుల ద్వారా రైతాంగానికి అందుతూనే వున్నాయి. బాబు కొత్త సంధానం చేయాల్సినంత 'శ్రమ' తీసుకోనక్కరలేదు. సామాజిక సమస్యలు పరిష్కారం

---

స్థిరత్వాన్ని, సాపేక్షికంగా మెరుగైన వేతనాలను పొందుతూ వచ్చిన లక్షలాది ఉద్యోగులు, కార్మికులు వీధులపాలయ్యే ప్రమాద మేర్పడింది. OECD సభ్య దేశాల్లో భాగమై సరళీకరణకై పార్లమెంట్ గత డిసెంబరులో రహస్యంగా, నిరగింధంగా ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన శ్రామిక చట్టాలు పై నేపథ్యంలోనే జరిగాయి.

ఇలా లంచగొండితనం, అధికోత్పత్తి, నియంతృత్వ చట్టాలు, వేతన సంక్షోభం, నాసిరకం ప్రమాణాలు, కుంభకోణాలు, బ్యాంకుల దివాలా, మందగించిన ఎగుమతులు వంటి సవాలక్ష కారణాలతో దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ భీముని ఒళ్ళు చీమకాళ్ళు లాగా గిడసబారిపోతోంది.

'ఆసియా అద్భుతం' టైగర్ దేశాల అద్భుతం అనే భావనలు ఆర్థిక సౌష్టవానికి కాకుండా గుత్తపెట్టుబడిదారీ విధానాలు పెను వ్యాధులకు చిహ్నంగా మాత్రమే వుంటున్నాయి. ప్రజలందరి కొనుగోలుశక్తిని పెంచేటటువంటి లాభాపేక్షకు తావులేనటువంటి ఉత్పత్తి వ్యవస్థలు ఉనికిలోకి రాకుండా షాయెబోల్‌ల, గుత్తపెట్టుబడి కంపెనీల లాభాలకు వీలిచ్చే తరహా ఆర్థిక 'అద్భుతాలు' నిలబడవని దక్షిణ కొరియా అనుభవం తేల్చిచెప్పుతోంది. దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థకు అంటుకున్న యీ 'పెనువ్యాధి'ని జాతీయ భావాలతో ప్రేరేపితులవుతున్న కొరియా ప్రజలే తప్ప సరళీ కరణలు, నూతన శ్రామిక భద్రతాచట్టాలు, OECD సిఫారసులూ నిర్మూలించలేవు. కొరియా తరహా గాలిబుడగ అభివృద్ధి వ్యవస్థలు చంద్రబాబు కోరుకుంటున్నట్లుగా రాష్ట్రాభివృద్ధికి అనుసరణీ మార్గం అంతకంటే కాదు. ❑

కాకుండా ఏ విజ్ఞానము అభివృద్ధిని సాధించలేదు. నెహ్రూ నుండి నర్సింహారావు, గుజ్రాల్‌ల వరకు మౌలిక సమస్యల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడమే పరిష్కారంగా చూపుతున్నారు. బాబు పాడేది పాచిపాటే.

సదస్సు వేదికల నుండి రైతాంగాన్ని ఆకట్టుకునేందుకు అనేక రాయితీలు ప్రకటించాడు. బియ్యం యితర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేసుకునేందుకు రైతులను, మిల్లర్లను అనుమతించడమే కాకుండా ఎగుమతి రుసుమును టన్నుకు వంద రూ॥ల నుండి పది రూ॥లకు తగ్గించాడు. ఇది మిల్లర్లకు వ్యాపారులకు, అదే విధంగా అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌లో గుత్తాధిపత్యం గల కార్గిల్, పెప్సీ లాంటి సంస్థలకే లాభం. మార్కెట్ జూదంలో రాష్ట్ర రైతాంగం దివాలాతీస్తుంది. మార్కెట్ దోపిడీ పెట్టుబడిలేమి వగైరా సమస్యల్ని పరిష్కరించకుండా రైతులు ఎదుర్కొనే ధరల సమస్యకు రైతుల చేతులలోనే పరిష్కారం వుందని, వారు ప్రపంచ మార్కెట్‌తో పోటీపడాలని, ప్రపంచంలో ఏ పంటలకు మంచి ధర లభిస్తుందో అందుకు తగిన పంటలు సాగుచేయడమే పరిష్కారమని ముఖ్యమంత్రి ఒక ''కంప్యూటర్ సలహా'' పారేశాడు. మార్కెట్ మెకానిజంను నియంత్రించడంలో ప్రభుత్వం పాత్రను తొలగించి, మార్కెట్ శక్తుల విశృంఖల దోపిడీకి వ్యవసాయరంగాన్ని అప్పగించి, రైతుల్నే మార్కెట్ పద్ధతుల్ని అలవర్చుకోమన్నాడు. ఆధునిక వ్యవసాయ పనిముట్లకు భారీ రాయితీలిచ్చి భూస్వాములకు, వ్యవసాయాధారిత పరిశ్రమాధిపతులకు లాభాలు చేకూర్చాడు. స్థానిక, సాంప్రదాయిక పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వాణిజ్య పంటల్ని పండించడంలో ఉత్పత్తి ఖర్చు పెరిగిపోవడంతో అధిక సంఖ్యాక రైతాంగం వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టబడి భూములు కోల్పోవాల్సివస్తుంది. స్వదేశీ భూస్వాములు, విదేశీ గుత్తసంస్థల చేతిలో భూమి కేంద్రీకరించబడుతోంది. ఈ పరిణామం ముందే తెలిసే మొత్తం జనాభాలో అమెరికాలో మూడు శాతం మంది, ఇంగ్లాండులో రెండు శాతం మంది, మలేషియాలో ఎనిమిది శాతం మంది మాత్రమే రైతాంగం వుంటే, భారతదేశంలో 70 శాతం మంది వుండడమే వెనకబడి వుండడానికి కారణమని, రైతులు వ్యవసాయరంగం నుండి యితర రంగాలకు మళ్ళమని తాడేపల్లిగూడెం సదస్సులో బాబు కుటిల సలహా యిచ్చాడు.

మద్యనిషేధం ఎత్తివేత లాంటి ప్రజా వ్యతిరేక విధానాల్ని అమలుపరచేముందు శ్వేతపత్రాల వంటి తప్పుడు లెక్కలను, తప్పుడు అంచనాలను ప్రజల్లో ప్రచారం చేసినట్లుగానే, వ్యవసాయ రంగంలో తీసుకురాబోయే మార్పులకు ముందు యీ కర్షక సదస్సులనే జాతర్లను ప్రభుత్వం నడిపింది. విజ్ఞానం మాటేమో గాని, రైతులకు లాఠీఛార్జీలు, భూస్వాములు, వ్యాపారులు, విదేశీ సంస్థలకు వరాలు యిచ్చింది. దాదాపు 28 కోట్ల రూ॥ల ప్రజాధనం ఖర్చుచేయబడి పార్టీ ప్రచార కార్యక్రమం లాగా సాగింది.

మిగులు బంజరు భూములను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇస్తానని ముఖ్యమంత్రి ఒక సదస్సులో ప్రకటించి భూసంస్కరణల చట్టాన్ని రద్దుచేయమనే ప్రపంచబ్యాంకు సలహాని దొడ్డిదారిన ప్రకటించాడు. కర్నూలు సదస్సులో 'కర్షక హితైషి' అని బిరుదును తగిలించుకున్న బాబు తన కర్షక వ్యతిరేక విధానాలతో ఎందరు రైతుల ఆత్మహత్యలకు, కాల్దరిలో రైతుల్ని కాల్చడం వంటి హత్యలకు కారణమవుతాడో?

ఈ కర్షక సదస్సుల రికార్డింగ్ డ్యాన్సుల కార్యక్రమం పూర్తికాగానే ''ప్రజలవద్దకు పాలన''లో ప్రభుత్వాన్ని జనసామాన్యం వద్దకు తీసుకువెళ్ళిన చందాన ప్రజాప్రతినిధికి కూడా ప్రజలతో సన్నిహిత సంబంధం ఏర్పడేలా చేయడం కోసం తెలుగుదేశం పార్టీ ''జనచైతన్య యాత్రలు'' అనే కార్యక్రమాన్ని జులై 5 నుండి 11వ తేదీ వరకు జరిపింది. ప్రజల వద్దకు పాలన, కంప్యూటరైజేషన్, పాలనా సంస్కరణలు, జన్మభూమి, రైతు సదస్సుల వరకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి, ఊరేగింపుగా ముఖ్య నాయకులతో వెళ్ళి వివిధ ప్రాంతాలలో జెండావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రాష్ట్రప్రజలకు వివాదాస్పదంగా వున్న విద్యుత్ విధానం గురించి ప్రచారం చేశారు. ప్రజల నుండి ఎలాంటి స్పందన కూడా లేదు. అసలు చాలాచోట్ల కార్యకర్తలే ముఖం చాటేశారు. వెళ్ళినచోట్ల పలు నాయకుల్ని ప్రజలు నిలవేశారు. ఉత్తర తెలంగాణా జిల్లాల్లో అసలు కార్యక్రమమే జరగలేదు. పార్టీఅధిష్టానవర్గం క్రమశిక్షణా చర్యల దండం చూపినా పార్టీ నాయకత్వం ప్రజలకు ముఖం చూపలేక పత్రికలవారి ముందు సాగిలపడి కార్యక్రమాలు జరిగినట్లుగా జిల్లాల్లో వార్తలు రాయించుకోవడంలో సతమతమయ్యారు.

రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యవసాయం వగైరా అనేక రంగాలలో విదేశీ ద్రవ్య సంస్థలకు అనుకూలమైన సంస్కరణలు తెస్తున్న బాబు రాష్ట్రాభివృద్ధికోసం చేస్తున్న కృషిలో ''నేను నిద్రపోను, మిమ్మల్ని నిద్రపోనివ్వనని'' అంటూ ఎప్పుడు ఏ సెక్షన్ ప్రజల కొంపలకు ఎసరు పెడతాడోనని రాష్ట్ర ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాడు. అయితే, ప్రజలు బాబు విధానాలకు సరైన పరిష్కారం విషయంలో నిజంగా మేల్కొన్ననాడు, బాబు ప్రభుత్వాన్ని శాశ్వత నిద్రలోకి తప్పక తోస్తారు. ఇప్పటికే తెలంగాణా, ఈస్ట్ డివిజన్‌లలోని పోరాట ప్రాంతాల రైతాంగం, ప్రజలు బాబు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వడం లేదు. పోలీసు యంత్రాంగంతో బలవంతంగా ప్రజల్ని లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి సదస్సులకు తరలించినా, అన్ని పథకాలవలె యివి కూడా అభాసుపాలైనాయి. ❑

# తీవ్ర నిర్బంధాన్నధిగమిస్తూ విప్లవోద్యమాన్ని కాపాడుకుంటున్న ప్రజానీకం

## దండకారణ్యం :

### పలు రూపాల్లో పెచ్చరిల్లుతున్న 'ఖాకీ'ల అరాచకాలు : ప్రజల అప్రమత్తతతో తోకముడిచిన పోలీసులు

దండకారణ్యంలో 1987 తర్వాత నుండి రోజురోజుకు పోలీసు నిరగింధం పెచ్చరిల్లడమేగాకుండా వింతవింత పద్ధతుల్లో పోలీసుల అరాచకాలు వెల్లడవుతున్నాయి. ప్రజలను, సంఘ, పార్టీ కార్యకర్తలను అరెస్టుచేయడం, తప్పుడు ఆరోపణలతో జైలుపాలు చేయడం, అక్రమ శిక్షలు విధించడం, స్త్రీలను మానభంగం చేయడం సర్వసాధారణం అయింది. కాగా, బూటకపు ఎన్‌కౌంటర్లలో యువతీ యువకులను హత్యచేయడమే కాకుండా ఎలాంటి సమాచారం బయటి ప్రపంచానికి తెలవనీయకుండా యువతీ యువకులను, విప్లవ కార్యకర్తలను, విప్లవ సానుభూపతి పరులను, సాధారణ ప్రజానీకాన్ని 'మాయం'చేసి హత్యచేయడం కూడా పోలీసు అరాచకాల్లో పరాకాష్టగా నిలిచిపోయాయి. ప్రజల ఆస్తులను నష్టపర్చడం, వారిని ఆర్థికంగా దెబగితీయడం కూడా పోలీసు నిరగింధంలో భాగంగా కొనసాగుతూనే వుంది. ఇవన్నీ విప్లవ ప్రజానీకంపై ప్రత్యక్ష దాడుల రూపంలో కొనసాగుతూవుండగా, మరోవైపు విప్లవోద్యమ నిర్మూలనకై శత్రువు తలపెట్టిన ముప్పేట దాడిలో భాగంగా ముందుచూపుతో లోతట్టు అడవి ప్రాంతంలో కూడా పోలీసు విభాగానికి చెందిన గూఢచారులు విప్లవకారుల వివరాలు సేకరించడానికి వివిధ రూపాల్లో ప్రత్యక్షమవుతున్నారు.

విప్లవ కార్యక్రమాలకు కేంద్రంగా పోలీసులు గుర్తించిన గ్రామాల పరిసరాల్లో, విప్లవోద్యమానికి ఉపయోగపడుతున్న కీలక గ్రామాలు లేదా అటవీ ప్రాంతంగా అంచనా కలిగిన దగ్గర బహు రూపాల్లో గూఢచారులు ప్రత్యక్షమవుతున్నారు. సాధారణంగా వీరంతా 'పిచ్చివాళ్ళు'గానే దర్శనమిస్తున్నారు. సన్యాసులుగా, భక్తులుగా, వ్యాపారస్తులుగా, ఉపాధ్యాయులుగా, నాటువైద్యులుగా కూడా సంచరిస్తూ గ్రామాల్లో స్థిరపడడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే బాలాఘాట్ డివిజన్‌లో గ్రామ సర్పంచ్‌గా కూడా ఎన్నికైన వైనం వెలుగులోకి వచ్చింది. స్థిరపడడానికి ప్రయత్నాలు చేస్తున్నవారి వివరాలు విప్లవ గెరిల్లాలు ఆరా తీస్తున్నారన్న విషయం అర్థమయ్యేసరికి, ఆ గ్రామం విడిచి పారిపోతున్నారు. ఇతరత్రా రూపాల్లో సంచరిస్తున్నవారు గెరిల్లాల, మిలిటెంట్ల చేతుల్లో చిక్కి ప్రాణాలు వదులుతున్నారు. ఇలా సంచరిస్తున్నవారిలో మహిళలు కూడా వుంటున్నారు. అయితే వీరందరిని ప్రశ్నిస్తున్నప్పుడు ఉలుకుపలుకు లేకుండా వుండిపోతారు లేదా పిచ్చివాళ్ళుగానే నటిస్తుంటారు. అతి తక్కువ కేసుల్లో మాత్రమే నిజాలు వెల్లడవుతుంటే, మరికొన్ని కేసుల్లో అంతిమ ఘడియల్లో మరణశిక్ష నుండి తప్పించుకోవడానికి అనేక ఆశలు చూపుతూ ప్రాణభిక్ష వేడుకుంటున్నారు. వీరి ప్రవర్తన, వ్యవహారశైలి చూస్తుంటే వీరంతా పోలీసుశాఖలో కఠోర శిక్షణ పొందినవారన్న విషయం తేలిగ్గానే బోధపడుతుంది.

ఈస్ట్ డివిజన్ గెరిల్లాల చేతుల్లో చిక్కిన ఒక గూఢచారి స్పష్టంగానే ఒక పోలీసు విభాగానికి చెందినవాడినని ఒప్పుకుంటూ, మీ చేతిలో చావుకు సిద్ధపడే వచ్చానని తెలిపాడు. గడ్‌చిరోలి డివిజన్‌లో గెరిల్లాల చేత చిక్కిన కనీసం పదిమందిలో ఒకడు తనను ఆల్లపెల్లి పోలీసులు పంపారని వివరంగా చెప్పాడు. మిగతావారు మాత్రం తన ఆనుపానులు తెలవనీయకుండా తప్పుకోవడానికే విశ్వప్రయత్నాలు చేసేవారు.

గ్రామాల్లో సంచరిస్తున్న కొత్త వ్యక్తుల గురించి, అడవిలో తారసపడుతున్న పిచ్చివాళ్ళ గురించి ప్రజల్లో విచారిస్తే మాత్రం చాలా అనుమానాస్పదంగానే వివరాలు అందజేస్తున్నారు. వీరిని హెచ్చరించి వదిలివేయడం, దేహశుద్ధిచేసి వదిలివేయడంతో పాటు కొందరిని ఖతంచేయక తప్పడంలేదు. ఇలాంటి విచిత్రమైన సంఘటనల్లో ఒక మహిళ అక్టోబరు 1996లో ఉత్తర బస్తర్‌లోని అబూజ్‌మహాడ్ ప్రాంతంలో తారసిల్లింది.

ప్రస్తుతం అబూజ్‌మహాడ్ ప్రాంతంలో యీ యువతి సంచరిస్తుంది. స్వభావ స్వరూపమంతా నాగరికంగానే వుంటుంది. అత్యంత వెనకబడిన ప్రాంతంలో పిచ్చిదానిలా ప్రవర్తిస్తున్న యీ యువతి రాత్రులందు మాత్రమే గ్రామాల్లో అగుపడుతూ, పగలంతా మాయమవుతుందని జనాలు స్పష్టంగా తెలుసుకున్నారు. సాధారణంగా తమ ప్రాంతంలో పిచ్చివాళ్ళెవరో, వర్తక, వ్యాపార వృత్తిపరులు ఎవరో అనాదిగా చూస్తున్న ప్రజలకు తెలువనిది కాదు. మరెక్కడివారో తమ భాషా సంస్కృతి తెలువనివారు వివిధ రూపాల్లో అడవితల్లి కడుపులో తమ మధ్య ప్రత్యక్షమవు తుండడంతో జనాలు సునాయాసంగా గుర్తిస్తూ గెరిల్లాలకు తెలుపుతున్నారు. ఇలాంటి కేసుల్లో హెచ్చరించి వదిలేసిన కేసుల్లో ఈ గూఢచారులు ప్రాంతాలు బదిలీచేసి తమ పనులు కొనసాగిస్తు న్నారు. రోజురోజుకు తీవ్రమవుతున్న పోలీసు నిరగింధానికి, గూఢచార కార్యకలాపాల విస్తృతికి గల సంబంధాన్ని పసిగడుతున్న జనాలు, విప్లవ ప్రజాసంఘ కార్యకర్తలు, గెరిల్లాలు వీరిని అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోకతప్పడంలేదు. అయినప్పటికీ ఏదో రూపంలో వెలుగులోకి వస్తున్న వీరందరి విషయంలో దండకారణ్య వాసులందరూ మరింత జాగరూకత వహించాల్సిన అవసరం వుందని పరిస్థితులు తెలుపుతున్నాయి. అనేక గ్రామాల్లో ఇన్‌ఫార్మర్ల యంత్రాంగాన్ని పటిష్టపర్చుకుంటున్న పోలీసుల ప్రయత్నాలను దెబగితీస్తున్న విధంగానే వీరి గూఢచార అరాచకాలను కూడా ప్రజలు ధైర్యంగా ఎదుర్కొని బుద్ధిచెప్పాలి. వీరి కుట్రలకు లోనుగాకుండా, 'మానవతా దృక్పథం'తో మోసపోకుండా వీరితో అప్రమత్తంగా వ్యవహరించాలి. అక్కడక్కడా చేజారిపోతున్న గూఢచారుల ఉనికిని వెంటవెంట తెలుసుకుని ప్రజల మధ్య

విచారించి వారిపై ప్రజాతీర్పును అమలుచేయాలి. పోలీసు (శత్రు) గూఢచారి చర్యలు యిలానేగాకుండా మరో రూపంలో కూడా ఎలా వెల్లడవుతున్నాయో భాగ్రాగడ్ ఘటన తెలుపుతుంది.

గడ్‌చిరోలి డివిజన్‌లో జులై మాసంలో ఎడ్కా మాస ఆత్రం అనే విప్లవ సానుభూతిపరున్ని పోలీసులు చిత్రహింసల ద్వారా హత్యచేయగా ప్రజలు ఖండిస్తూ, నిరసన నినాదాలతో భాగ్రాగడ్ వీధుల్లో ప్రదర్శన జరిపారు. తప్పుడు పోస్టుమార్టం రిపోర్టు యివ్వాల్సిందిగా పోలీసులు డాక్టర్‌పై ఒత్తిడి తేవడమేగాక పంచనామా చేయడంలో సహకరించాల్సిందిగా తహశీల్దార్‌ను దబాయించారు. కానీ యీ యిద్దరు అధికారులు పోలీసులకు లొంగకపోవడంతో కక్షసాధింపు ధోరణి మొదలైంది.

భాగ్రాగడ్ తహశీల్దార్‌ను హత్యచేస్తామని బెదిరిస్తూ విప్లవకారుల పేరుతో ఉత్తరాలు చేరడంతో హడలిపోయిన అధికారి ఆ ప్రాంతంలోని సన్నిహితులను వాకబుచేశాడు. విప్లవకారుల పేరుతో వున్న ఉత్తరాలన్నీ పోలీసుల సృష్టేనని వారు ధైర్యంచెప్పి, ఆ ఉత్తరాలన్నీ కలెక్టర్‌కు అందజేయాలని సలహా యివ్వడంతో, అక్షరాలా అమలుచేసిన ఆ అధికారికి మరునాడే బదిలీ ఆదేశాలు చేరినాయి. దీనితో నిజం వెల్లడైనట్లుగా స్థానిక అధికారులు గుర్తించి, యికపై పోలీసుల ఆటలు సాగనివ్వరాదనీ, తాము నిజమైన ప్రజాసేవ చేస్తామే తప్ప పోలీసు సేవ కాదని చిత్తశుద్ధి గలవారు గుర్తించక తప్పని పరిస్థితులు అనుభవంలో ఎదురవుతున్నవి.

ఇది యిలా వుండగా, పోలీసులతో లోతైన సంబంధాలు కలిగిన వ్యక్తులు పోరాట ప్రాంతంలో సంచరిస్తూ ప్రజలను నమ్మింపజేస్తూ గెరిల్లాల ఉనికి తెలుసుకుని, వారిని దెబగితీయడానికి తమకు వీలైన పద్ధతుల్లో ద్రోహానికి ఒడిగడుతున్నారు. కోయిలబేడ ప్రాంతంలో (ఉత్తర బస్తర్) జరిగిన యిలాంటి ఘటనల్లో ఒకదాని వివరాలిలా వున్నాయి.

కోయిలబేడ రేంజి (నారాయణపూర్ తాలూకా) గూడబేడ గ్రామంలో శ్రీబల్ అనే వ్యక్తి పోడ్‌గాం నుండి వచ్చి స్థిరపడినాడు. పోరాట ప్రాంతానికి దూరంగా వున్న తన స్వగ్రామం నుండి గూడబేడ చేరిన శ్రీబల్ తనకున్న తెలివితేటలతో మొదట హోంగార్డుగా స్వగ్రామంలో వెలగబెట్టి తదనంతరం ప్రైవేటు వ్యాపారంలో మేనేజరు కొలువు సంపాదించి దివాలాతీసి అక్కడి నుండి మకాం ఎత్తివేశాడు. గూడబేడ చేరిన పిదప అంటే గత రెండేళ్ళుగా యిక్కడ ఫారెస్టు చౌకీదార్‌గానూ, చిల్లరకొట్టు వ్యాపారస్తునిగానూ అవతారమెత్తి గెరిల్లాదళంతో పరిచయాలు పెంచుకున్నాడు.

ఈ క్రమంలో గెరిల్లాలకు సహాయపడుతూ విశ్వాసం చూరగొని మరింత సన్నిహితంగా మెదలసాగాడు. విప్లవ అవసరాల రీత్యా యిద్దరు కామ్రేడ్స్ యితర ప్రాంతాలకు 13.10.1996న ప్రయాణించాల్సివుండగా శ్రీబల్ వారికి తోడ్పడడానికి సిద్ధపడి దారిలో తనకు తెలిసిన కేండ్‌టి గ్రామంలోని ఒక యింట్లో వసతి కల్పించాడు. ప్రయాణ వివరాలు అర్థమైన శ్రీబల్ వెంటనే తన ప్లాను ప్రకారం పోలీసు బలగాలను ఆ యింటిపైకి తేగా వారు యింటిని రౌండప్‌చేసి గెరిల్లాలను హాండ్సప్ చేయసాగారు. అంతిమ ఘడియల్లో గెరిల్లాలు పోలీసుల కళ్ళల్లో దుమ్ముగొట్టి క్షేమంగా అడవిలోకి తప్పుకున్నారు.

ప్రాణాలతో గెరిల్లాలను పట్టుకుని అనేక రహస్యాలను రాబట్టుకోవాలని ఆశించిన పోలీసులు కాల్పులు చేయకపోవడంతో, గెరిల్లాలు చౌరవచేసి సాహసంగా తప్పుకుని ప్రాణాలతో బయటపడినారు. ఆ తర్వాత, ద్రోహానికి పాల్పడిన 47 ఏళ్ళ వయస్సు గల శ్రీబల్ వివరాలు అర్థమై అక్టోబరు చివరిలో వాడి యింటిపై దాడిచేసి గెరిల్లాలు వాడిని ఖతంచేసి ప్రజల్లో వాడి ద్రోహాన్ని ఎండగట్టారు.

మరోవైపు గడ్‌చిరోలి డివిజన్ భాగ్రాగడ్ రేంజి గోపనార్ గ్రామంలో ఇన్‌ఫార్మర్ ఎత్తుగడలు మరోలా వున్నాయి. గోపనార్‌కు చెందిన డొక్కా అనే యువకుడు 1986లో దళాల్లోకి భర్తీయై బాబు పేరుతో మూడు సంవత్సరాలు కొనసాగాడు. ఆ తర్వాత దిగజారిపోయి ఇంటిపట్టున వుంటూ విప్లవకారులకు సహాయ పడుతూ గ్రామ వివరాలు తెలిపేవాడు. ఊళ్ళో ఎవరు ఎలా వున్నా డొక్కా మాత్రం నమ్మకంగానే వ్యవహరించసాగాడు. 1993-94 నుండి ఆ ప్రాంతంలో మరీ పెచ్చరిల్లిన పోలీసుల అరాచకాలతో డొక్కా బెదిరిపోయి వారితో చేయి కలిపాడు. ఇందుకు గ్రామ సర్పంచ్ కావలసినంత తోడ్పడినాడు.

ఊళ్ళోకి దళం వస్తే వారినే ముందుగా కలుస్తుందనీ, వారే అన్నపానీయాలు అందజేయాల్సివుంటుందని వరుసగా ఏళ్ళ తరబడిగా చూస్తూ, అనుభవం కలిగిన వీరిద్దరూ దళాన్ని రూపుమాపడానికి పోలీసుల సమక్షంలో నిశ్చయించుకుని దళం కలిసిన ప్రతి తడవ రిపోర్టు పంపే ఏర్పాట్లు చేసుకున్నారు. దీనితో తమ గ్రామానికి అతి సమీపంలో వున్న (3 కి.మీ) లైరి పోలీసు స్టేషన్ + క్యాంపు పోలీసులు దళాన్ని వెంటాడేవారు. ఇంతేగాకుండా, భాగ్రాగడ్ రేంజిలో దళం ప్రవేశించిందంటేనే, ఏ మూల నుండి పోలీసు బలగాలకు సమాచారం చేరినా హెడ్‌క్వార్టర్స్ (ఐరి) నుండి కమెండో బలగాలు కూడా దిగి స్థానిక పోలీసు ఆపరేషన్ (చర్య)లలో సహకరించేవి. ఈ కమెండో బలగాలకు స్థానిక ఆదివాసీ భూస్వామి కొడుకు పాండు దరొగ నాయకత్వం వహించి తనకు తెలిసిన దారులు, అడవి, నీటి తావులన్నీ గాలించేవాడు. అంతేగాకుండా కమెండో బలగాలు దాదాపుగా స్థానిక ఆదివాసులతోనే ప్రభుత్వం రూపొందించింది. వీరందరికి భాగ్రాగడ్ ప్రాంతం కొట్టిన పిండి. డొక్కా మూలంగా ఎదురైన యిలాంటి ప్రమాదాలను దళం త్రుటిలో తప్పుకుని బయటపడుతున్న క్రమంలో ద్రోహం అర్థంచేసుకోగలిగింది.

దీనితో డొక్కా-సర్పంచ్‌లను 1996 ఆగస్టు చివరి రోజు అరెస్టుచేసి ఇంటరాగేట్ చేయగా మూడుసార్లు దళసమాచారం పోలీసులకు అందజేసినట్టు స్వయంగా ఒప్పుకున్నారు. నేరం రుజువుగావడంతో డొక్కాను ఖతంచేసి సర్పంచ్‌కు చివరి హెచ్చరిక

చేసి వదిలివేశారు.

ఇలాంటి ఘటనే గడ్‌చిరోలి డివిజన్‌లోని టిప్రాగడ్ దళ ప్రాంతంలో మరోలా జరిగింది.

ధనోరా తాలూకా చుడిమల్ గ్రామంలో నుండి 1990-91లో భావుజీ (50 సం॥లు) అనే సంఘ కార్యకర్త దళంలోకి భర్తీ అయినాడు. కొద్దికాలం కొనసాగిన పిదప అక్కడి నిరగింధాన్ని వృద్ధాప్యంలో తట్టుకోలేక పార్టీ కల్పించిన యితర పనులు చేయడానికి సిద్ధపడక తన దారిన తాను దళం నుండి వెళ్ళిపోయి సరెండరయ్యాడు. ఆ పిదప బతుకుతెరువు కోసం టేకా (కాంట్రాక్టు) పనులు చేస్తుండగా గ్రామస్థుల మధ్య తగవులు పొడసూపి భావుజీ కక్షిదారులు పోలీసులకు రిపోర్టులుచేస్తూ వారితో కుమ్మక్కైనారు. సామరస్యంగా యీ తగవులను పరిష్కరించడానికి దళం కృషిచేస్తూ ఒకరోజు (1996 జులై)న దళం ఆ గ్రామం వెళ్ళగా భావుజీకి కక్షిదారైన ఒక యువకుడు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశాడు. అడవిలో పంచాయితీ నిర్వహిస్తుండగా పోలీసులు దళాన్ని సమీపించి కాల్పులు జరపగా దళం కౌంటర్‌ఫైర్‌చేస్తూ తప్పుకుంది.

ఆ పిదప 15 రోజులలో దళం ఆరాతీయగా చుడిమల్ గ్రామంలో నుండి పోలీసులకు సమాచారం అందజేసిన యువకుని వివరాలు తెలిశాయి. దీనితో దళం ఆ యువకుడ్ని ఖతంచేసింది. ఆరోజే ఆ యువకుడికి పోలీసు ఉద్యోగంలో భర్తీ అవడానికి ఆర్డర్లు అందాయి. ఈ యువకుడితో పోలీసులు చేసుకున్న ఒప్పందం ప్రకారం యితను దళంతో సన్నిహితంగా వ్యవహరిస్తూ ముఖ్యంగా కమాండర్ నుండి కిట్టు, తుపాకి లాక్కొని పారిపోయి రావాలని కూడా నిర్ణయమైంది.

ఇలా పోలీసులు కోట్లాది రూ॥లు వెచ్చిస్తూ ఒకవైపు గ్రామాల్లో నుండి సమాచారం చేరవేయడానికి యువకులకు, స్త్రీ పురుషులకు అనేక ప్రలోభాలు చూపుతూ, నెలవారీ జీతాలు చెల్లిస్తూ, ఇన్‌ఫార్మర్‌ల యంత్రాంగం ఏర్పాటుచేసుకుంటూ, మరోవైపు తమ శాఖవారిని, సిద్ధపడిన యితరులను సైతం గూఢచారులుగా పంపిస్తూ, విడిగా అడవిలో పెద్దయెత్తున తాము గాలింపు చర్యలు కూడా చేపడుతూ విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి అనేక విధాల పోలీసు చర్యలు కొనసాగిస్తున్నారు. కాబట్టి ప్రజలు, ప్రజాసంఘాల కార్యకర్తలు నిరంతరం తమ గ్రామాల్లో అప్రమత్తంగా వుంటూ, శత్రువుయొక్క ప్రతి కదలికను పసిగడుతూ విప్లవోద్యమాన్ని కాపాడుకుంటారని ఆశిద్దాం.

## పంటపొలాలకు నీళ్ళు అందివ్వండి !
## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే రోడ్ల నిర్మాణాన్ని వ్యతిరేకించండి !!

''అన్నల'' రాకకు ముందు అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న ''జాడిపట్టి'' (చంద్రాపూర్, గడ్‌చిరోలి, బండారా) జిల్లాలు అన్నల రాక తర్వాత ప్రత్యేకించి 1990 నుండి ప్రభుత్వ దృష్టిలో ప్రత్యేక జిల్లాలైనాయి. అందుకే నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో ''యాక్షన్ ప్లాన్''లు, ''అభివృద్ధి పథకా''లంటూ సంస్కరణల తతంగం మొదలైంది. ఈ పథకాల్లో ప్రజల మౌలిక సమస్యల ఊసే వుండదు. ప్రజల మౌలిక సమస్యలపై ఆందోళన చేసే నక్సలైట్లు ''అభివృద్ధి నిరోధకుల''య్యారు. కాబట్టి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అసలు సంగతి ఏమిటి? నక్సలైట్లు చేస్తున్న డిమాండ్స్ ఏమిటి? నక్సలైట్లు ఎందుకు యాక్షన్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తున్నారు అనే వివరాలు చూద్దాం.

1980లో సిరొంచ ప్రాంతం నుండి ఉద్యమం మొదలై 1989 వరకు జిల్లా అంతటా ఉద్యమం విస్తరించి, సంఘటితపడుతూ గ్రామీణ ప్రాంతంలో పెత్తందార్ల పెత్తనాన్ని తొలగించి, ఫారెస్టు, రెవిన్యూ కాంట్రాక్టర్ల దోపిడీని అరికట్టి, ప్రజల రాజకీయాధికారాన్ని ''సంఘం'' చెలాయించే పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం 1989లో గడ్‌చిరోలి జిల్లాలో యాక్షన్ ప్లాన్‌కు రూపకల్పన చేసింది. 1989లో ఉద్యమం బండారా జిల్లాకు విస్తరించి సంఘటితపడుతున్న క్రమంలో 1992లో బండారా జిల్లాలో యాక్షన్ ప్లాన్ మొదలైంది. గడ్‌చిరోలి జిల్లాలో యాక్షన్ ప్లాన్ 150 కోట్ల రూ॥లతో మొదలైంది. ఇందులో దేనికెంత కేటాయించారో చూస్తే దీనిలోని అభివృద్ధి డొల్ల బయట పడుతుంది. వంద కోట్ల రూ॥లు రోడ్లకు-కరెంటుకు, పది కోట్లు వైద్యానికి, ఏడు కోట్లు సాంకేతిక విద్యకు, పది కోట్లు నీటిపారుదలకు కేటాయించారు. మిగతా 37 కోట్లలో అత్యధిక మొత్తం పోలీసు వాహనాలకు, కమ్యూనికేషన్ పరికరాలకు, పోలీసు స్టేషన్ భవనాల నిర్మాణానికి కేటాయించారు. అంటే 1989 నుండి కొనసాగుతున్న యాక్షన్ ప్లాన్‌లో అత్యధిక ప్రాధాన్యత రోడ్లకు యివ్వబడిందన్న మాట. అటు తర్వాత రెండవ ప్రాముఖ్యత పోలీసు వ్యవస్థకు. మరో మాటలో చెప్పాలంటే జిల్లాలో పోలీసు బలగాలను ఏ మూలకు ఆఘమేఘాలమీద తరలించాలన్నా రోడ్లు కావల్సిందే. అంటే, పోరాట ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పోలీసు విధానాలకు ఎంతటి లంకె ముడిపడివుందో ఊహించుకోవచ్చు. మిగతావన్నీ అటు తర్వాతే. అందుకే 6-7 సం॥ల కాలంలో (పాతరోడ్లను కలుపుకుని) వేయి గ్రామాలకు మెటల్ రోడ్డు సౌకర్యం ఏర్పడింది., మిగిలినవి దాదాపు 700 గ్రామాలే. 1980లో జిల్లాలో ఎనిమిది పోలీసు స్టేషన్లు వుండగా యాక్షన్ ప్లాన్ తర్వాత 40 పోలీసు స్టేషన్లు పక్కా భవనాలతో ఏర్పాటయ్యాయి. ప్రతి పోలీసు స్టేషన్‌కు 2-3 జీపుల్ని కేటాయించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు ఏ.కె.లు, 10-15 ఎస్.ఎల్.ఆర్.లు కేటాయించారు. కాని మిగతా రంగాల్లో అభివృద్ధి నామమాత్రమే. ఇప్పటివరకు కరెంటు కేవలం 594 గ్రామాలకే అందగా, అందులో కరెంటు బలుగిలు వెలిగేవి కేవలం సగం గ్రామాల్లోనే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కేవలం 34 చోట్ల మాత్రమే వుండగా (కనీసం 20 వేల మందికి ఒకటి చొప్పున కూడా లేదన్నమాట), 17 చ.కి.మీ పరిధిలో ఒక ప్రాథమిక స్కూలు వుంది. ఇదీ యాక్షన్ ప్లాన్ ఫలితం. అందుకే 1991 నుండి యాక్షన్ ప్లాన్ పేరుతో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాన్ని ప్రజలు వ్యతిరేకించి అడ్డుకోవడం

ప్రారంభించారు. యాక్షన్‌ప్లాన్‌కు ప్రత్యామ్నాయంగా ఆదివాసులు సాగుచేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలివ్వాలని, చెరువు, బడి, హాస్పిటల్స్‌ను నిర్మించాలని డిమాండుచేస్తున్నారు. అయినా సర్కారు పెడచెవిన పెట్టి ఉద్యమాన్ని అణచివేయడానికే సిద్ధపడి పోలీసులను తరలించడానికి, అటవీ సంపదను తరలించుకు పోవడానికి ఉద్దేశించిన రోడ్లనే నిర్మించడానికి ప్రాధాన్యతనివ్వడంపై కేంద్రీకరించింది. అందుకే పార్టీ నాయకత్వంలో సంఘాలు, ప్రజలు రోడ్లను అడ్డుకుని, రోడ్ల నిర్మాణానికి ఉపయోగించే ట్రక్కులను, రోలర్లను, ట్రాక్టర్లను నిరసనగా తగులబెట్టారు. సిమెంటు పారబోశారు. పోలీసుల పూర్తి మద్దతు గలిగిన కోకాప్రసాదరావు, గజానన్ పోరెడ్డివార్ అనే టేకేదార్లను గెరిల్లాలు ఖతంచేశారు. కొంతమందికి మిలిటెంట్లు దేహశుద్దులు చేశారు. రోడ్డుపనుల్లో పాల్గొనకుండా స్థానికులు బహిష్కరించారు. దీంతో తమ పథకం అమలులో అసందిగ్ధ పరిస్థితులు తలెత్తడంతో ప్రభుత్వం ఒకవైపు పార్టీపై అభివృద్ధి నిరోధకులంటూ ప్రచారాన్ని తీవ్రతరం చేసింది. మరోవైపు శరత్‌పవార్ ప్రభుత్వం 1994లోనే ప్రైవేటు టేకేదార్లతో పనులు సాగడంలేదని కేంద్రప్రభుత్వ సంస్థ అయిన బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బి.ఆర్.ఓ.)తో గడ్‌చిరోలి జిల్లాలో 300 కి.మీ. రోడ్ల నిర్మాణం గురించి ఒప్పందం చేసుకుంది. తుపాకుల కవాతులతో రోడ్ల సర్వే ప్రారంభమైంది. చకచకా పనులు పూర్తిచేయడానికి పల్లె గడపల్లో బందూకులు చిందులు వేస్తున్నవి.

1960లో కేంద్రప్రభుత్వం బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ సంస్థను స్థాపించింది. దేశ వాయువ్య ప్రాంతం, హిమాలయాలు, ఆగ్నేయ పర్వత ప్రదేశాలు, సరిహద్దు ప్రాంతాలలో రోడ్లను నిర్మించే బాధ్యతను యీ సంస్థకు అప్పజెప్పారు. బి.ఆర్.ఓ. సరిహద్దుల్లో రోడ్లను వేయడంతోపాటుగా నిజానికి సైనిక విమానాలు దిగేందుకు రన్‌వేలను, సైన్యం కార్యకలాపాలు సాగించడానికి అవసరమయ్యే యితర కట్టడాలను నిర్మించాలి. కానీ, ప్రస్తుతం దండకారణ్యం లోని గడ్‌చిరోలి, బండారాల్లో ఆ రోడ్ల నిర్వహణ బాధ్యత కూడా బి.ఆర్.ఓ.నే చూస్తోంది.

మహారాష్ట్రలో శివసేన-బి.జె.పి. ప్రభుత్వం 1995 అసెంబ్లీ ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వెంటనే శరద్‌పవార్ ప్రభుత్వం బి.ఆర్.ఓ.తో చేసుకున్న ఒప్పందాన్ని అమలులో పెట్టింది. 1995 మే-జూన్ నుండి బి.ఆర్.ఓ. బలగాలు గడ్‌చిరోలి జిల్లాలో అడుగుపెట్టాయి. శరద్‌పవార్ ప్రభుత్వం ఒప్పందంచేసుకున్న 300 కిలోమీటర్ల రోడ్ల పనుల విలువ 40 కోట్లు. ఇందులో యిప్పటివరకు 60 కి.మీ.ల మేరకు మురుం రోడ్లను బి.ఆర్.ఓ. పూర్తిచేసింది. ఈ 300 కి.మీ రోడ్ల నిర్మాణం 1999 వరకు పూర్తి అవుతుంది (డాంబరీకరణ అవుతుంది). ఒకవైపు యీ ఒప్పందపు పనులు కొనసాగుతుండగానే మరోవైపు శివసేన ప్రభుత్వం 1996 ఆగస్టులో రెండవ దశ కింద గడ్‌చిరోలి జిల్లాలో 500 కి.మీ. రోడ్ల నిర్మాణం, పది మేజర్, వంద మైనర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం బి.ఆర్.ఓ.తో ఒప్పందం చేసుకుంది. దీని విలువ 50 కోట్ల రూ॥లు. ఈ రెండవ దశ పనులు 2001 వరకు పూర్తిచేయాలనేది ఒప్పందం. దీనితోపాటుగానే బండారా జిల్లాలోని నక్సలైట్ ప్రాంతాల్లో 300 కి.మీ. రోడ్లను, పది మైనర్ బ్రిడ్జిలను నిర్మించే బాధ్యతను కూడా శివసేన ప్రభుత్వం బి.ఆర్.ఓ.కు అప్పగించింది. దీని విలువ 22 కోట్ల రూ॥లు. 1991 మేలో మన పార్టీ చేపట్టిన ''రోడ్ల నిలుపుల'' మూలంగా పైన పేర్కొన్న పథకాలన్నీ 1995 వరకు నిలిచిపోయాయి. ప్రజలు తమ మౌలిక సమస్యలు తీర్చుకోవడానికి చేపట్టిన రోడ్ల నిలుపుదల పోరాటాలలో యిది ప్రజా విజయంగానే గుర్తించాలి.

బి.ఆర్.ఓ. పోలీసులు వచ్చిన మొదట్లోనే ధనోరా తాలూకాకు చెందిన సునంద మడావి అనే మహిళపై అత్యాచారం చేశారు. ప్రస్తుతం కార్వాప, గట్ట, పేంద్రి, జారవండి, కసన్‌సూర్, ఏటపల్లి, హెడ్రి, నెండేర్, గట్ట, భామ్రాగడ్, రోడ్‌రాజ్, లహిరి, తాడిగావ్, మురుంగావ్‌ల్లో బి.ఆర్.ఓ. క్యాంపులున్నాయి. ఒక్కోచోట పోలీసులు సిబ్బంది కలిసి 50 మంది వుంటారు. బి.ఆర్.ఓ. దగ్గర కట్టుబానిసల్లా అతి తక్కువ కూలికి ఏనాడో కుదిరిన బీహార్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిరుపేద కూలీలు వుంటారు. బి.ఆర్.ఓ. పనులు నడిచే చాలాచోట్ల యిప్పటికీ స్థానిక జనాలు రోడ్డుపనికి పోవడంలేదు. నిరగింధ ప్రభావంతో కొద్దిమంది స్థానికులు మాత్రమే పనుల్లో పాల్గొంటున్నారు. వీరికి సైతం ఎప్పటికప్పుడు కూలీ చెల్లించకుండా ''కనీసం నెల రోజులైనా మా వద్ద పనిచేయకుంటే కూలీ యివ్వమంటూ'' బెదిరించి పనిచేయిస్తున్నారు. వీరి క్యాంపులున్న పరిసర గ్రామాల్లోని ప్రజావసరాలను కాలరాచి కల్లు, కోళ్ళు, మేకలు (డబుగిలిచ్చినప్పటికీ) తమకు యివ్వాలంటూ జబర్దస్తీగా తీసుకుపోతున్నారు.

దండకారణ్యంలోని గడ్‌చిరోలి-బండారా జిల్లాల్లో మహారాష్ట్ర ప్రభుత్వం యిందటి జబర్దస్తీగా రోడ్లు నిర్మించడంలో అసలు ఉద్దేశ్యం ''పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రజానీకాన్ని అణచివేయడానికి తమ పోలీసు, సైనిక బలగాలు యధేచ్ఛగా, క్షణాల్లో ఉద్యమ ప్రాంతమంతటా సంచరించడానికి వీలు కల్పించడమే''. దీనికి తోడు గడ్‌చిరోలి, బండారా జిల్లాల్లోని అపారమైన ఖనిజ సంపదను, అటవీ సంపదను పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు సరళీకృత ఆర్థిక విధానాల పుణ్యమా అని శీఘ్రగతిన తరలించుకుపోవడానికి రవాణామార్గాన్ని ఏర్పాటు చేయడమే. దీన్ని ప్రతిఘటిస్తూ ప్రజలు తమ మౌలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పోరాడుతుంటే, అణచివేత విధానాలతో ప్రజలను హింసిస్తుంది.

నిజానికి గడ్‌చిరోలి-బండారా జిల్లాల్లో రోడ్లు లేకపోవడం మూలంగానే అభివృద్ధి జరగడంలేదని సర్కారు వాపోవడం చాలా మోసపూరితమైన వాదన. ఎందుకంటే గడ్‌చిరోలి జిల్లాల్లో సం॥కి రెండు లక్షల టన్నుల వెదురును బల్లార్‌పూర్ పేపరుమిల్లు తరలించుకోవడానికి జిల్లా నలుమూలలా రోడ్లు వేసింది. అడవి లోతట్టులో ప్రతి రెండు ఫర్లాంగులకు ఒక రోడ్డు వుంది. బల్లార్‌పూర్ పేపరుమిల్లుకు చెందిన ట్రక్కులు సం॥కి ఎనిమిది నెలలు అడవిలో తిరుగుతూనే వుంటాయి. పేపరుమిల్లు ట్రక్కులు

అడవి లోతట్టులో తిరుగాడుతున్నప్పుడు ప్రభుత్వ వాహనాలు అభివృద్ధి పనుల కోసం ఎందుకు తిరగలేవో సర్కారు జవాబు చెప్పదు. బండారా జిల్లాలోనైతే బొంబాయి-కలకత్తా రైలుమార్గం, జాతీయ రహదారి (ఎన్.హెచ్. 6)తో పాటు మరెన్నో చిన్నా పెద్దా రహదారులు అన్ని గ్రామాల్నీ కలుపుతూ వుండనే వున్నాయి. నిజానికి పై వాస్తవాన్ని ఉద్దేశపూర్వకంగా మరుగునబెడుతూ విప్లవోద్యమాన్ని ''అభివృద్ధి నిరోధకమం''టూ దుష్ప్రచారాన్ని లంకించుకుంది. వాస్తవంగా బ్రిటీషువాడి హయాం నుండే రోడ్ల నిర్మాణ కార్యక్రమం యిక్కడ కొనసాగుతూ, చివరకు భారత బడా బూర్జువా థాపర్ పేపరుమిల్లు పుణ్యమా అని లోతట్టు అడవిలో సైతం ప్రతి రెండు ఫర్లాంగ్‌లకు ఒక రోడ్డు వెలసి ప్రజల పాలిట శాపంగా మారింది. ఫలితంగా నిరుపేద ఆదివాసీ రైతాంగం పంట పొలాలను కోల్పోవడమేగాకుండా, వారి జీవన సంస్కృతిపై బూర్జువా-భూస్వామ్య దాడి తీవ్రతరమైంది. వారి స్త్రీలపై అనేక అత్యాచారాలు కొనసాగుతున్నాయి. ఆదివాసీ బ్రతుకుల్లో కూలి డబుగిలకై పోటీ తీవ్రతరం కాసాగింది.

ఇంతకాలం వీటిని మౌనంగా భరించిన ఆదివాసీ ప్రజానీకం గత 16 సం॥లుగా తమ మౌలిక సమస్యల పరిష్కారానికై పోరాడుతూ, ముఖ్యంగా గత ఐదు సం॥లుగా విద్య, వైద్యం, తాగు-సాగు నీటి సౌకర్యాలకై డిమాండుచేస్తూ పోరాడుతూ, ప్రభుత్వ చర్యల పట్ల వివిధ రూపాల్లో తమ నిరసన ప్రదర్శిస్తున్నారు. బి.ఆర్.ఓ. దిగినా, ప్రజలు ప్రారంభంలో కొంత భయాందోళనలకు గురైనా, అనంతరం తమ నిరసన ప్రదర్శిస్తూనే వున్నారు. ఇందులో భాగంగానే ఏటపల్లి తాలూకా జప్పి గ్రామంలో కంకర కొరకు వచ్చిన బి.ఆర్.ఓ. వారి నాలుగు ట్రక్కులను ప్రజలు తగులబెట్టారు. బి.ఆర్.ఓ. వారి రోడ్ల పనుల్లో కుదిరిన ఉద్యోగితో గెరిల్లాదళం చర్చించి ప్రజావసరాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యధోరణిని వివరించి ఖండించింది. అలాగే ఐరి దళ ప్రాంతంలోని తాడిగాం వద్ద సాగుతున్న రోడ్డు పనులను నిలిపివేయాలని కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోవడంతో అక్కడ రోడ్డు పనుల్లో వున్న రోలర్‌ను ధ్వంసంచేసి ట్రక్కులను తగులబెట్టారు. కమలాపూర్ రేంజిలో సైనేడ-ఆస గ్రామాల మధ్య అటవీశాఖకు చెందిన మూడు ట్రక్కులను ప్రజలు తగులబెట్టారు. ఈ హెచ్చరికతో అటవీశాఖ పనులు స్తంభించాయి కూడా. అభివృద్ధికి రోడ్ల నిర్మాణమే ఏకైక పరిష్కారం అన్న చందంగా ప్రభుత్వం చిత్రించడాన్ని ఖండిస్తూ, ప్రజల అవసరాలను రోడ్లు ఏ మేరకు తీర్చగలిగినా, పేదరిక నిర్మూలనకు రోడ్లకు ఎలాంటి పాత్తు లేదని వివరించింది. పట్టణాల్లో పేవ్‌మెంటు బతుకులైనా, అడవుల్లో ఆదివాసీల జీవితాలైనా పాలకవర్గాల దోపిడీ పీడనల ఫలితమే నంటూ, దాని నిర్మూలనకు ప్రజాయుద్ధమే అంతిమ పరిష్కారమని అక్కడ సమావేశమైన ప్రజలకు వివరించింది.

ప్రజల కనీస డిమాండ్లు కూడా తీర్చకుండా, ప్రజలు కదిలినా, మెదిలినా తుపాకులతోనే శాసిస్తామని కలలుగంటున్న ప్రభుత్వ-ఖాకీల దుశ్చర్యలను, కుట్రలను ఓడిస్తూ ప్రజా పోరాటాలు పురోగమిస్తాయని ఆశిద్దాం!

# సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజాసమస్యలు ప్రజలే పరిష్కరించుకుంటారు

గత సంవత్సరం గడ్‌చిరోలి డివిజన్ టిప్రాగడ్ దళ ఏరియాలోని 'X' అనే గ్రామంలో 1995 నవంబరులో తొమ్మిదిమందితో కూడిన గ్రామాభివృద్ధి కమిటీని గ్రామప్రజలు 30 మంది సమావేశమై ఎన్నుకున్నారు. ఈ కమిటీలో యిద్దరు మహిళలు కూడా వున్నారు. అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి, చెరువులు, కుంటలకై ఎన్నో అర్జీలు పెట్టుకుని జనాలు విసిగివేసారి వున్నారు. కనీసం గ్రామంలోని పశువులకు ఎండకాలం నీరుకోసం యిబగింది అవుతున్నదని, అందుకు ఒక కుంటను సమిష్టిగా నిర్మించాలనుకున్నారు.

ఇలా నిర్మించాలనుకునే కుంట ఇరవై ఎకరాల వ్యవసాయ భూమి సేద్యానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ భూమి కూడా గ్రామం విడిచివెళ్ళిన ఒక ధనికరైతు భూమి. అందుకు యిట్టి భూమిని గ్రామ సంఘ నాయకత్వంలో భూమిలేని నలుగురు పేద కూలీలకు పంచడం జరిగింది. కుంట నిర్మాణ సమయంలో సమిష్టి తిండిగింజలకుగాను తునికాకు టేకేదార్ల నుండి అభివృద్ధి పన్నుగా ఐదువేల రూ॥లు వసూలుచేశారు.

పని ప్రారంభంరోజున దళం కూడా గ్రామ ప్రజలతోపాటు కుంట నిర్మాణపనిలో పాల్గొంది. మొత్తం గ్రామంలోని 44 కుటుంబాలకు చెందిన దాదాపు 50 మంది వరకు స్త్రీ, పురుషులు పిల్లలు కూడా ఎంతో ఉత్సాహంగా పనిలో పాల్గొన్నారు. మొత్తం కుంట నిర్మాణానికి నిర్ణయించుకున్న బంటాలు కుటుంబాలవారీగా విభజించుకుని పూర్తిచేయడం జరిగింది. వర్షాకాలం కట్ట తెగిపోయే ప్రమాదముంటుందని గ్రామస్తులందరూ భావించి ఆ కట్టను తిరిగి మరింత పటిష్టంగా పోయడం జరిగింది.

తిండిగింజలకు కేటాయించుకున్న ఐదువేల రూ॥లను ప్రజలు తిరిగి చెల్లించగా, అట్టి డబుగితో గ్రామ సమిష్టి అవసరాలకోసం సహకార సంఘాలను ఏర్పాటుచేసుకున్నారు.

గ్రామంలో సహకారసంఘం ఏర్పడడానికి ముందే ప్రజలు తమ సంప్రదాయంలో భాగంగా సమిష్టి శ్రమతో ఆర్జించిన 1400 రూ॥లకు తోడుగా ప్రతి కుటుంబం నుండి పంట సీజన్‌లో పోగుచేసి ఏర్పర్చుకున్న ధాన్య నిల్వలు కూడా వున్నాయి. వీటిని గ్రామంలో అవసరమున్నవారికి యిస్తూ వారి అవసరాలు తీర్చి తిరిగి వారి నుండి మిత్తితో వసూలుచేసుకునేవారు. ఈ పద్ధతి గత కొద్దికాలంగా కొనసాగుతోంది.

సహకార సంఘంలో చేరడానికి ఐదు రూ॥ల సభ్యత్వ రుసుంగా నిర్ణయించుకున్నారు. అలా 150 రూ॥లతో పాటు ఐదు వేలు కలిపి సహకార సంఘంలో ప్రారంభ పెట్టుబడిగా జమ చేసుకున్నారు. అప్పు మంజూరు-వసూళ్ళ విషయంలో

*(తరువాయి 26వ పేజీలో)*

# విప్లవోద్యమాభివృద్ధికై కృషిచేస్తూ ఫాసిస్టు ప్రభుత్వదాడిలో

మహబూబ్‌నగర్ జిల్లా, ఆమ్రాబాద్ మండలం నల్లమల అడవి నల్లవాగు ఒడ్డున మే 22న ఉదయం 9 గంటలకు మకాంలో వుండి భోజనంచేస్తున్న దక్షిణ తెలంగాణా ప్రత్యేక గెరిల్లాదళంపై గ్రేహౌండ్స్ చేసిన దాడిలో సెంట్రీలో వున్న **కామ్రేడ్ వెంకన్న**, డిఫెన్స్ టీమ్ బాధ్యుడు **కామ్రేడ్ జనార్ధన్‌**లు అమరులైనారు. మిగతా ముగ్గురు కామ్రేడ్స్ కాల్పులు జరుపుతూ, గాయపడి శత్రువు రాపిడ్ ఫైరింగ్ నుండి బయటపడ్డారు. ప్రభుత్వ దాడిని ప్రతిఘటిస్తూ ఉద్యమాభివృద్ధికి కృషిచేస్తూ యీ అమరుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని శపథం చేద్దాం.

మహబూబ్‌నగర్ జిల్లా పానగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన కా॥ జనార్ధన్ (చంద్రన్న) వయసు 22 సం॥లు. వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించాడు. ముగ్గురు అన్నదమ్ములలో మూడవ వాడు. ఇంటర్‌మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే పార్టీ పరిచయంతో ఉత్తేజంపొంది, 1989 నుండి వనపర్తి టౌన్ హాస్టల్‌లోనే వుంటూ వార్డెన్ అవినీతికి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యార్థులతో కలిసి పోరాడి సాధించుకున్నారు. వనపర్తి టౌన్‌లో సారారేట్లు, కల్లురేట్ల తగ్గింపు, గుడిసెవాసులు, రిక్షా కార్మికుల పోరాటాలలో, బి.జె.పి. గూండాలకు వ్యతిరేకంగా నిలబడి తరిమికొట్టడంలో చురుకైన పాత్ర వహించాడు. వనపర్తిని ఆనుకునివున్న సరళాసాగర్ ఉద్యమ విస్తరణకు క్యాంపెయిన్ చేయడంలోనూ, వనపర్తి పట్టణంలో, సరళాసాగర్ గ్రామాల ఏరియాలలో సారా నిషేధం కోసం మిలిటెంట్‌గా కృషిచేశాడు. 1991 నుండి 1992 జూన్ వరకు ఆర్.ఎస్.యు. నాయకుడిగా వుంటూ తన యూనిట్‌లోని కామ్రేడ్ సర్దార్, కా॥ రాజులు బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైనా చలించకుండా వారి ఆశయసాధనకు పూనుకున్నాడు.

వనపర్తి కాంటాక్టు స్థలంలో శత్రువుచేతిలో పడి తప్పించుకుని ఆగస్టు 1992లో పూర్తికాలం కార్యకర్తగా నల్లమల దళంలో సభ్యుడిగా చేరి పైలట్‌గా అడవిలో బాటలపై పట్టు సంపాదించాడు. చెంచు ప్రజల డాక్టర్‌గా, వాళ్ళలో ఒకడిగా వుంటూ దళంలో క్రమశిక్షణా పద్ధతులు అమలుచేయడంలో, కమాండర్ కాషన్ ఫాలో కావడంలో ఆదర్శప్రాయమైన కామ్రేడ్‌గా ఎదిగాడు. పార్టీ క్యాంపులు, సమావేశాలలో రక్షణపనులు, సరుకులు చేరవేయడం, కామ్రేడ్స్‌ను తీసుకురావడం, తరలించడం వంటి పనులలో చురుకైన పాత్ర వహించాడు. 1996 దక్షిణ తెలంగాణా మిలిటరీ క్యాంపుకు సరుకులు చేరవేయడంలో లోపం జరిగి శత్రువుకు తెలిసి పెద్దయెత్తున పోలీసులతో కూంబింగ్ మొదలైన సమయంలో కా॥ జనార్ధన్ చుట్టూవుండే పెంటలకు వెళ్ళి సమాచారం సేకరించడంలో, తీగుల్‌లో అమరులు కా॥ నారన్న, కా॥ అంజన్నలతో క్యాంపుచుట్టూ రక్షణ వలయంగా వుంటూ ఎప్పుడు దాడి జరిగినా ఎదుర్కోవడానికి సిద్ధంగా వుండడంలో చాలా చురుకైన కామ్రేడ్‌గా తన బాధ్యత నిర్వహించాడు. ఆయుధాల రిపేరింగ్‌లో నైపుణ్యం సాధించి ఎన్నో ఆయుధాలను రిపేర్‌చేసి దళాలకు అందించాడు. కా॥ జనార్ధన్ అమరుల గురించి, ప్రజల సమస్యల గురించి చాలా బాగా పాటలు రాసేవాడు. 1996 జులైలో దక్షిణ తెలంగాణాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక దళంలో పార్టీ కమిటీ మెంబర్ అయినాడు. తీగుల్ ఎన్‌కౌంటర్‌లో శత్రువును ప్రతిఘటిస్తూ దళంతోపాటు తప్పుకున్నాడు. మే 1వ తేదీన నల్లగొండ జిల్లా వీరవెల్లి మైక్రోవేవ్ స్టేషన్‌పై చేసిన రెయిడ్‌లో తన బాధ్యతను నిర్వహించాడు.

మహబూబ్‌నగర్ జిల్లా నల్లమల అడవిలో చింతపెంట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో డిఫెన్స్‌టీమ్ బాధ్యుడిగా వున్న కా॥ జనార్ధన్, శత్రువు చేసిన రాపిడ్‌ఫైరింగ్‌లోనే కౌంటర్‌ఫైర్ చేస్తూ ఒక పోలీసును మట్టికరిపించి తన రక్తం చిందించి నేలకొరిగాడు. 1992 నుండి తనతో పనిచేసిన కామ్రేడ్స్ చాలామంది అమరులైనా, తండ్రి చనిపోయినా, తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నా ఒక రోజు కూడా ఇంటివైపు ఆలోచించకుండా ఉద్యమాభివృద్ధికి కృషిచేసి తుదిశ్వాస వదిలాడు.

## కామ్రేడ్ పందుల శ్రీను (వెంకన్న)

మహబూబ్‌నగర్ జిల్లా, నల్లమల అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కా॥ జనార్ధన్‌తోపాటు అమరుడైన కామ్రేడ్ వెంకన్న నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయితీలోని మల్లారెడ్డి గూడెంలో 27 సం॥ల క్రితం ఒక పేద కుటుంబంలోని వెంకటమ్మ, శంకరయ్యలకు చిట్టచివరివానిగా పుట్టాడు. కా॥ శ్రీను తన గ్రామంలో పదవ తరగతి వరకు చదివి హైద్రాబాద్‌లో ఇంటర్ పూర్తిచేసినాడు. తరువాత బ్రతుకుతెరువు కోసం లారీ క్లీనర్‌గా పనిచేస్తున్న క్రమంలో పార్టీతో పరిచయం అయి పార్టీ చెప్పిన పనిని చేస్తుండేవాడు. 1991 చివరలో ఫుల్‌టైమర్‌గా ఆలేరుదళంలో సభ్యుడిగా ఒక సంవత్సరం పనిచేసిన తరువాత తల్లిదండ్రులను మర్చిపోలేక చూసివస్తానని వెళ్ళి యింటివద్దనే వుండిపోయాడు. 1993లో దళం మాట్లాడిన తర్వాత సంఘంలో పనిచేస్తానని చెప్పాడు. అప్పటినుండి సంఘ నాయకుడిగా వుంటూ సంఘసభ్యుల, ప్రజల ఆదరణను పొందాడు. రెండు సం॥లు అలా పనిచేసిన తర్వాత 1995లో పార్టీసభ్యత్వం పొంది మూడు గ్రామాలను కలిపి పెట్టిన సెల్‌కు కా॥ శ్రీను కార్యదర్శిగా ఎన్నికైనాడు. సి.పి.ఎమ్. గూండాలకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యలపై మండలం మొత్తంమీద వేలాదిమంది రైతులను కదిలించి నారాయణపురంలో ధర్నా చేయించి, హైద్రాబాద్ మీటింగ్‌కు వందలమంది ప్రజలను తరలించాడు. నిరగింధంలో కూడా దళానికి షెల్టర్ చూస్తూ తిండి సేకరించేవాడు. గ్రామ పెత్తందార్లు, రాజకీయ నాయకులు కలిసి కా॥ శ్రీనును పోలీసులకు పట్టించినా, ఎన్ని చిత్రహింసలు పెట్టినా, రహస్యాలను చెప్పకుండా మూడు నెలల జైలుజీవితం గడిపి వచ్చి తన సంఘసభ్యులతో జైలుజీవితం, చిత్రహింసలు విప్లవంలో మామూలే అంటూ తెలియజెప్పాడు. 1995లో జరిగిన ఏరియా ఆర్.వై.ఎల్. కాన్ఫరెన్సులో ఆర్.వై.ఎల్. అధ్యక్షుడిగా ఎన్నికై చౌటుప్పల్

# అసువులుబాసిన ప్రజావీరులకు అరుణారుణ జోహార్లు !

మండలంలో రైతాంగ సమస్యలపై జరిగే బహిరంగసభకు పదిహేను రోజుల క్యాంపెయిన్‌లో వేలాదిమందిని కదిలించాడు. 1995 డిసెంబరులో పార్టీ అవసరాలరీత్యా దళంలో చేరాడు. తన తోటి కామ్రేడ్స్ శత్రునిరగింధానికి భయపడి లొంగిపోయినా, కొంతమంది అమరులైనా ధైర్యంగా ముందుకు కదిలాడు. పై కమిటీ నిర్ణయం మేరకు దక్షిణ తెలంగాణా కొరియర్‌గా తీసుకున్నారు. కొరియర్‌గా మెదక్‌జిల్లాలో పనిచేస్తుండగా పోలీసులు ఎదురుపడి కాల్పులు జరిపితే తనవద్ద ఆయుధం లేకున్నా దళం వద్దనే వుంటూ శత్రుబారి నుండి తప్పించుకున్నాడు. స్పెషల్ దళం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో గ్రేహౌండ్స్ చేసిన దాడిలో సెంట్రీలో వున్న వెంకన్న ఒక పోలీసులను నేలకొరిగించి శత్రుతూటాలకు బలైనాడు. కా॥ వెంకన్న ఆశయాలను ప్రజాయుద్ధంలో, పోరుదారిలో మునుముందుకే తీసుకుపోదాం.

## కా॥ కనకాచారి (కేసరి)

జూలై 9న టి.యు. దళం ఏరియాలో జరిగిన ఏక్సిడెంటల్ ఫైర్‌లో టి.యు. సి.ఓ. అయిన కా॥ వేణు అమరుడైనాడు.

కా॥ కనకాచారి 31 సం॥ల క్రితం నల్లగొండ జిల్లా సర్వేల్ గ్రామంలో పేద కుటుంబంలో జన్మించాడు. తన గ్రామంలోనే హైస్కూలు చదువు పూర్తిచేసి హైద్రాబాద్‌లో డిగ్రీ పూర్తిచేశాడు. మొదట నిరుద్యోగిగా వుంటూ తర్వాత కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబంతో సహా హైద్రాబాదుకు వచ్చాడు. కార్మికుడిగా పనిచేస్తున్న క్రమంలో జంటనగరాల కార్మిక రంగాలలో పార్టీ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాలలో భాగమై పనిచేశాడు. పార్టీ అవసరాలరీత్యా ఉప్పల్, నాచారం ప్రాంతాల్లో ప్రైవేటు పరిశ్రమలలో కార్మిక నాయకుడిగా పనిచేస్తూ యాజమాన్యపు కుటిల ఎత్తుగడలను, దోపిడీ అణచివేతలను, తొత్తు కార్మిక నాయకుల ద్రోహాన్ని ఎండగట్టాడు. 1992లో శత్రువు కార్మికరంగంపై చేస్తున్న దాడిలో పార్టీ ఆర్గనైజర్లు అమరు లవుతున్నా, తన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని పార్టీలోకి పూర్తికాలం కార్యకర్తగా వచ్చాడు. అప్పటికే కార్మికోద్యమం దెబగితినడంతో హోటల్ వర్కర్స్‌ను ఆర్గనైజ్‌చేసే బాధ్యతను పార్టీ అప్పగించింది. తనకు ఆ రంగం కొత్తదైనప్పటికీ, కార్మికులను సంఘటితంచేసి జంటనగరాల కార్మిక సమాఖ్యను నిర్మించడానికి ఎంతో కృషిచేశాడు. తను ఎక్కడ పనిచేసినా ఆ రంగాన్ని నిర్దిష్టంగా అధ్యయనం చేస్తూ రిపోర్టులు రాయడానికి నిరంతరం కృషిచేసేవాడు. 1994 సిటీ మహాసభలో ప్రభుత్వరంగ సంస్థలలో కేంద్రీకరించి పనిచేయాలనే పార్టీ నిర్ణయంలో భాగంగా కా॥ కేసరికి ఆ బాధ్యత అప్పగించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తూ ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన ఆర్థిక విధానాలు కార్మికులను ఎలా అధోగతిపాలు చేస్తున్నాయో, యూనియన్ నాయకత్వాలు ఎలా ప్రక్కదారి పట్టిస్తున్నాయో కార్మికులకు తెలియజేసేవాడు. పార్టీ నాయకత్వంలో జరిగిన పలు యాక్షన్‌లలో చొరవగా పాల్గొన్నాడు. 1996 జూలైలో జరిగిన మిలిటరీ క్యాంపులో తనది భారీ శరీరమైనా అన్ని ఐటమ్స్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచాడు. 1996 నవంబరులో సి.ఓ.గా పని ప్రారంభించాడు. 1996 డిసెంబరులో, 1997 ఫిబ్రవరిలో జరిగిన ఎన్‌కౌంటర్లలో కా॥ రామేశ్వర్‌తో సహా నలుగురు కామ్రేడ్స్ అమరులుకావడంతో సిటీ నుండి డి.సి. తీర్మానంలో భాగంగా మెదక్ జిల్లాకు వచ్చాడు. దళజీవితం కొత్త అయినప్పటికీ అందరి అభిమానాలను చూరగొంటూ జిల్లాకమిటీ జోన్‌లోని దళంలోని సాక్ సమావేశాల్లో వుంటూ దళాన్ని పొలిటికల్‌గా ఎడ్యుకేట్ చేయడానికి మార్క్సిస్టు ప్రాథమిక తరగతులు చెప్పే బాధ్యతను స్వీకరించాడు. సాక్ సభ్యుడిగా వుంటూ గ్రామీణ ఉద్యమంలో తన పాత్ర నిర్వహిస్తూ ఊహించని సంఘటనలో, కామ్రేడ్స్ అందరికీ తుది వీడ్కోలు చెప్పి అమరుడైనాడు. కార్మికోద్యమంలో ప్రత్యక్ష జీవితానుభవం కలిగిన కార్మికుడు, ఆందోళనాకారుడు, సమర్థవంతమైన ఆర్గనైజర్ కూడా అయిన కా॥ కేసరి కార్మికోద్యమ నిర్మాణానికి చేసిన కృషిని ముందుకు తీసుకుపోతూ చివరివరకు అమరుని ఆశయానికి పునరంకితమవుదామని శపథంచేద్దాం.

## కామ్రేడ్ సోమరాజు (రవి)

1997 ఏప్రిల్ 10న భీమనపల్లెలో ఆలేరు దళసభ్యుడు కా॥ రవి సాయంత్రం 6 గం॥లకు షెల్టరు నుండి కాంటాక్టుకు వెళ్తూ శత్రువు చేతిలో పడి అమరుడైనాడు. శత్రువు ఎన్ని చిత్రహింసలు పెట్టినా, దళం వున్న షెల్టరుకానీ, అపాయింట్‌మెంట్‌కు వచ్చే కామ్రేడ్స్ గురించికానీ ఒక్క మాట కూడా చెప్పలేదు. దళం ఊళ్ళో వున్న సంగతి శత్రువుకు ముందుగానే తెలిసి కా॥ రవిని తీసుకుని ఇండ్లను చెక్‌చేస్తూ దళం వున్న ఇంటిని చుట్టుముట్టగా, దళం ముందుగానే అలెర్టయ్యి ఫైర్‌చేస్తూ చాకచక్యంగా తప్పుకుంది. చివరకు కా॥ రవిని శత్రువు కాల్చిచంపి ఎన్‌కౌంటర్ కట్టుకథను అల్లారు.

కా॥ రవి (సోమరాజు) నల్లగొండ జిల్లా యాదగిరిగుట్ట మండలం సోమారం గ్రామంలో జర్మించాడు. ఆలేరు దళం ప్రారంభమైనప్పటినుండీ అక్కడ జరిగే పోరాటాలతో ఉత్తేజితుడై, గ్రామ భూస్వాములకు, ప్రజాపంథా తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా గ్రామంలో ముందుభాగాన నిలిచాడు. సంఘ నాయకుడిగా తన గ్రామంలోని ఏరియాలో జరిగే అనేక పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నాడు. దళం అప్పగించిన పనులను ఎటువంటి శషభిషలు లేకుండా తన బాధ్యతను నిర్వహించేవాడు. దళంలో, యింటి దగ్గర వున్నప్పుడు కూడా భూస్వాముల, ఇన్‌ఫార్మర్‌ల, ప్రజాపంథా గూండాలను, పోలీసులను ఎదుర్కోవడంలో తన వర్గకసిని ప్రదర్శించేవాడు. తనతోటి కామ్రేడ్స్‌తో, ప్రజలతో నవ్వుతూ, నవ్విస్తూ వుంటూ అదే సమయంలో అమరులైన కామ్రేడ్స్‌ను గుర్తుచేస్తూ ప్రభుత్వం హంతక పోలీసులు పోరాటక్రమంలో నేలకూలక తప్పదని చెప్పేవాడు. నాయకత్వ కామ్రేడ్స్ అమరులుకావడం ఉద్యమానికి

తీరని లోటని, వారిని కాపాడుకోవడం కోసం తీవ్రంగా కృషి చేయాలని కామ్రేడ్స్‌తో చర్చించేవాడు. ఉద్యమం యొక్క అభివృద్ధికి కృషిచేస్తూ కా॥ రవి శత్రువు ఫాసిజంకు బలయ్యాడు.

## కామ్రేడ్ నాగరాజు (భాస్కర్)

ప్రభుత్వ హత్యాకాండకు నిరసనగా పార్టీ నాయకత్వంలో జూన్ 4,5 తేదీలలో ఆంధ్రప్రదేశ్ దండకారణ్య బంద్ సందర్భంగా అనంతపురంజిల్లా కొండకమర్ల టెలిఫోన్ ఎక్స్ఛేంజీ దగ్ధంచేయడానికి చేసిన ప్రయత్నంలో కా॥ నాగరాజు (భాస్కర్) అమరుడైనాడు. ఎక్స్ఛేంజీ తలుపుతట్టిన కా॥ నాగరాజును పోలీసులు లోపలికి లాక్కుని తలుపులు వేసి చిత్రహింసలుపెట్టి కాల్చిచంపి తమపై కాల్పులు జరిపితే తాము కాల్చామని కట్టుకథను అల్లారు.

కా॥ నాగరాజు విప్లవోద్యమంలో కలగలిసిపోయిన కా॥ పరిటాల శ్రీరాములు నాయకత్వంలో జరిగిన రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కుటుంబంలో పుట్టాడు. ఆ క్రమంలో చిన్నప్పటి నుండీ పార్టీ పోరాటాలతో ఉత్తేజితుడై 1992 జనవరిలో పూర్తికాలం కార్యకర్తగా విప్లవజీవితం ప్రారంభించాడు. చిన్నప్పటి నుండి పరిటాల రవి లాంటి భూస్వాముల పట్ల తీవ్రమైన ద్వేషాన్ని కనబర్చేవాడు. వెంకటాపురం తదితర గ్రామాల్లో సంఘాలను దెబ్బతీసి రవి తన ముఠాను బలపర్చుకోవడానికి చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించినందుకు తన కుటుంబంపై ఎంత వత్తిడి వచ్చినా తన నిర్ణయాన్ని మార్చుకోకుండా, రవి ముఠా ప్రోద్బలంతో పి.ఆర్. కొట్లాలలో ప్రజల మధ్య వచ్చిన వైరుధ్యాలను ఉపయోగించుకుని నాగరాజు కుటుంబాన్ని తియ్యని మాటలతో లొంగదీసుకోవడానికి చేసిన ప్రయత్నాలను విఫలంచేశాడు. రవి ముఠా సేవలో ఆర్గనైజింగ్ కమిటీ చేస్తున్న ఆగడాల్ని ఎదిరించడంలో, ప్రజలపై, దళంపై దాడులుచేసి దెబ్బతీయాలన్న ప్రయత్నాలను ఎదుర్కొంటూ మారెన్నను ఖతంచేయాలన్న పార్టీ నిర్ణయాన్ని అమలుచేయడంలో అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శించాడు. ఏ.కె.ను దగ్గర పెట్టుకుని తనకంటే మొనగాడు లేడనే మారెన్నను మొండి దెబ్బతోనే పడగొట్టాడు. శత్రువుపై జరిగిన అన్ని దాడుల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నాడు. ఉద్యమ అవసరాలరీత్యా యితర ప్రాంతాలకు పోవలసివచ్చినపుడు చైతన్యంతో బాధ్యత తీసుకుంటూ ఆ క్రమంలో చిత్రావతి ఏరియా ఉద్యమ నిర్మాణం కోసం పనిచేస్తూ అమరుడైనాడు.

# తీగుల్ ఎన్‌కౌంటర్ అమరులకు జోహార్లు !

## కా॥ సూరన్న (బాబన్న, శివరాజన్న)

35 సం॥ల వయస్సున్న కా॥ శివరాజన్న గత 17 సం॥లుగా విప్లవోద్యమంలో అనేక రంగాలలో అవిరళ కృషి జరిపిన విప్లవకారుడు. వరంగల్ జిల్లా పగిడిపల్లె శివారు గ్రామానికి చెందిన కా॥ శివరాజన్న వరంగల్ ఉద్యమ నిర్మాత అయిన జన్ను చిన్నాలకు అనుచరుడు. జన్ను చిన్నాలు అమరత్వం శివరాజన్నను ఆచరణవైపు నడిపించి పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా చేరేటట్లు చేసింది. 1982 నుండి వరంగల్‌లో 1+2 దళంలో దళసభ్యుడిగా పనిచేస్తూ పీడిత ప్రజలతో కలిసిపోయి భూస్వాములకు వ్యతిరేకంగా, రైతుకూలీ సంఘాలను, రాడికల్ యువజన సంఘాలను పెట్టడంలో ఎంతో కృషిచేశాడు.

1985 ప్రభుత్వ దాడి నుండి ప్రజా పోరాటాలను, పోరాట కార్యకర్తలను రక్షించుకునేందుకు దక్షిణ తెలంగాణాకు, ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లాకు పోరాటం విస్తరించింది. ఆ క్రమంలో నల్లమల అడవిలోకి వెళ్ళి గిరిజన ప్రజల, చెంచు ప్రజల అభిమానాన్ని చూరగొన్న డాక్టర్లలో శివరాజన్న ఒకరు. పార్టీ ఏ రంగంలో అప్పగించిన పనినైనా పట్టుదలతో చేసేవాడు.

1989 నుండి 1991 వరకు దక్షిణ తెలంగాణా రీజినల్ కమిటీకి బాబన్న కొరియర్ బాధ్యతను నిర్వహించాడు. 1991 నుండి రీజినల్ కమిటీ డెన్‌కీపర్‌గా డెన్ మెయింటెయిన్‌చేస్తూవచ్చాడు. 1993లో రీజినల్ కమిటీ కార్యదర్శి అరెస్టుకావడంతో 1994 వరకూ కా॥ బాబన్న కాంటాక్టు లేకపోయినా తను నేర్చుకున్న టైలరింగ్ వృత్తి ద్వారా బ్రతుకుతూ పార్టీ కాంటాక్టుకోసం ప్రయత్నించి 1994 చివరిలో పార్టీ కాంటాక్టులోకి వచ్చి అప్పటి నుండి సిటీ డెన్‌కీపర్‌గా వుంటూవచ్చాడు. 1997 జనవరిలో జంటనగరాల డి.సి. చేసిన తీర్మానానికి అనుగుణంగా మెదక్ జిల్లాకు వచ్చి దళంలో పనిచేస్తున్న క్రమంలో తీగుల్‌లో విశ్రాంతి తీసుకుంటున్న దళంపై నరహంతక సి.ఆర్.పి.ఎఫ్ మూకలు జరిపిన దాడిలో ఆరోగ్యం బాగులేక రిట్రీట్‌కు కాలు సహకరించని కా॥ శివరాజన్నను మిగతా ముగ్గురు కామ్రేడ్స్‌ను పోలీసులు పట్టుకుని కాల్చిచంపారు. ఆ అమరుల ఆశయం మహోన్నతమైనది. అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని ప్రతినబూనుదాం.

## కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి (అంజన్న, జహీర్ సిద్దిక్)

మెదక్‌జిల్లా తీగుల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ అమరులలో కా॥ శ్రీనివాసరెడ్డి ఒకరు. మెదక్‌జిల్లా నర్సాపూర్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కా॥ శ్రీనివాసరెడ్డి (జహీర్, అంజన్న) హైస్కూల్ చదువు పూర్తిచేసి తన యింట్లో వున్న ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా పనిచేస్తూ తన గ్రామంలోని సంఘంలో పనిచేస్తూ, భూస్వాముల, పెత్తందార్ల దోపిడీ విధానాలను అసహ్యంచుకుంటూ కా॥ జహీర్ సిద్దిక్ (గిరాయిపల్లి అమరుడు) స్ఫూర్తితో 1990లో పూర్తికాలం కార్యకర్తగా విప్లవంలోకి వచ్చాడు. కా॥ శ్రీనివాస్‌రెడ్డి కొంతకాలం గిరాయిపల్లి దళంలో దళసభ్యునిగా పనిచేసి తరువాత కొరియర్‌గా పనిచేస్తూ పి.సి., ఆర్.సి. అప్పజెప్పిన బాధ్యతలను ముందుండి స్వీకరించేవాడు. 1993 బెంగుళూరు అరెస్టులలో చాకచక్యంగా తప్పించుకుని ఇందుప్రియాల్ దళంలో కొంతకాలం దళసభ్యుడిగా పనిచేసి తరువాత 1994లో దుబాగిక దళంలో సాక్ సభ్యుడిగా పనిచేస్తూ దుబాగిక ఏరియాలోని ప్రజల సమస్యలను అర్థంచేసుకుంటూ,

దళంలోని వ్యక్తిగత పనివిధానం, తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుతూ, శత్రునిరగింధాన్ని ఎదుర్కొంటూ పంచాయితీ ఎన్నికలకు బందోబస్తు వచ్చిన ఆర్.పి.ఎఫ్. పోలీసులపై దాడిచేసి ఆయుధాలను స్వాధీనంచేసుకున్న సంఘటనలో, నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పోలీసుస్టేషన్ దాడిలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు.

1996 దక్షిణ తెలంగాణా స్పెషల్ గెరిల్లాదళానికి డిప్యూటీ బాధ్యతలు నిర్వహిస్తూ తుపాకుల మెకానిక్‌గా వుంటూ తుపాకులను ఎప్పటికప్పుడు చెక్‌చేసి, శత్రువు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేటట్లు, మిలిటరీ పద్ధతులను పాటిస్తూ తను చురుకుగావుంటూ, తోటి సభ్యులను చురుకుగా వుంచుతూ ప్రతి పనిలో ముందుండి ఉత్సాహపరిచేవాడు. పార్టీలోకి వచ్చిన తరువాత ఎలక్ట్రీషియన్ పని కూడా నేర్చుకున్నాడు. దక్షిణ తెలంగాణా రీజియన్‌లో ఆయుధాల రిపేరింగులో కా॥ శ్రీనివాసరెడ్డి కీలకపాత్ర వహించి ఎంతో కృషిచేశాడు. ఆర్.సి. యిచ్చిన బాధ్యతలను నిర్వహించడంలో భాగంగా మెదక్ జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామంలో శత్రువు దళంపై దాడిచేసిన క్రమంలో యింటి నుండి బయటకు వస్తున్న క్రమంలో శత్రు తూటాలకు గురై అమరుడైనాడు.

## కామ్రేడ్ మల్లేష్ (నారన్న)

1997 మార్చి 24న మెదక్‌జిల్లా తీగుల్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన ఐదుగురిలో స్పెషల్ గెరిల్లాదళం కమిటీ మెంబర్ కా॥ నారన్న ఒకరు. శత్రువుతో వీరోచితంగా పోరాడి శత్రువును నిలువరించి దళాన్ని రక్షించే క్రమంలో అమరుడైన కామ్రేడ్ నారన్న నల్లగొండ జిల్లా గుండాల మండలం వెలిజాల గ్రామం బురుజుబావిలో జన్మించాడు. 27 సం॥ల వయసు కలిగిన కా॥ మల్లేష్ గ్రామం వరంగల్‌జిల్లా సరిహద్దులో వుండడంతో ఆ జిల్లా పోరాట ప్రభావంతో ఉత్తేజితుడై భూస్వాములకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయడం, పార్టీ అప్పగించిన పనులన్నీ చేస్తుండేవాడు. 1992 చివరలో కా॥ మల్లేష్ అరెస్టయ్యి బయటికిరావడంతో పార్టీకి అనుమానం వచ్చి బయటకు వెళ్ళి బతకమని పంపితే టౌన్‌లో ఆటో నడిపి జీవనం సాగించాడు. మల్లేష్ పరిస్థితి పర్వాలేదని తేలిన తర్వాత 1995లో పూర్తికాలం కార్యకర్తగా పార్టీలోకి తీసుకోవడం జరిగింది. కొంతకాలం ఆలేరు దళంలో పనిచేసిన తర్వాత అవసరాలరీత్యా 1995 అక్టోబరులో మహబూబ్‌నగర్‌లో, తరువాత అచ్చంపేట సెంట్రల్ గెరిల్లాదళంలో పనిచేసి తిరిగి దక్షిణ తెలంగాణా స్పెషల్ గెరిల్లాదళంలో పార్టీకమిటీ మెంబర్‌గా పనిచేశాడు. పార్టీ క్యాంపులు నిర్వహించినా, ఆయుధాల రిపేరింగ్ క్యాంప్‌లోగానీ సరుకులు చేరవేయడంలో ముందుభాగాన నిలిచి బరువు ఎక్కువ వున్నవాళ్ళకు, మోయలేనివాళ్ళకు సహకరిస్తూ అప్పజెప్పిన పనులే కాకుండా వాలంటరీగా అన్ని పనులూ చేసేవాడు. అడవిలో మలేరియాతో ఆరోగ్యం దెబ్బతిన్నా చిరునవ్వుతో అందరితో కలుపుగోలుగా వుంటూ మిలిటరీ ప్రాక్టీసు నైపుణ్యం కోసం తాను ప్రయత్నంచేస్తూ తోటి కామ్రేడ్స్‌ను ప్రోత్సహించేవాడు. చదువు రాకపోయినప్పటికీ నేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తూ, చదువు నేర్చుకుంటూ తనకు తెలిసిన విషయాలు ప్రజలకు చెప్పడంలో మొహమాటం లేకుండా ముందుండేవాడు. పెరుగుతున్న ఉద్యమ అవసరాలు తీర్చడంకోసం ఏర్పాటుచేసిన స్పెషల్ గెరిల్లాదళానికి కా॥ మల్లేష్ అమరత్వం తీరని నష్టం. ❑

## లక్ష్మాపూర్ ఎన్‌కౌంటర్ అమరులు

కామ్రేడ్ శ్యామల (జ్యోతి) ➲

కామ్రేడ్ అశోక్ ⬇

కామ్రేడ్స్ శ్యామల (లక్ష్మక్క), భారతక్క

కామ్రేడ్ సిద్ధి రాములు

(21వ పేజీ తరువాయి)

నియమాలను రూపొందించుకున్నారు. అలాగే యీ సంవత్సరం తునికాకు సేకరణ సమయంలో సమిష్టిగా శ్రమచేసి రెండు వేల రూ॥లను ఆర్జించి పెట్టుబడి మొత్తంలో కలుపుకున్నారు. అలాగే యీ సం॥ వెదురుకూలీల పనుల సందర్భంగా కూడా మరిన్ని నిధులను సహకార సంఘానికి జమచేయాలనుకున్నారు.

సమిష్టిగా నిర్మించుకున్న కుంటలో చేపలు కూడా పెంచుతున్నారు. చేపల అమ్మకం ద్వారా వచ్చే డబుగిను కూడా సహకారసంఘంలో జమచేయాలనుకున్నారు. ఇంటికి రెండు పనస మొక్కలను యివ్వాలనుకున్నారు. గ్రామంలో సమిష్టిగా మేక, పంది పిల్లలను కూడా పెంచుకోవాలనుకున్నారు. ఇప్పపూల సీజన్‌లో షావుకార్లు తక్కువ ధరకు గ్రామస్తుల నుండి సేకరించి తర్వాత కొరతగా వున్నప్పుడు వుండే డిమాండ్ మూలంగా లాభాలు గడిస్తున్నందున యీసారి సహకారసంఘమే మార్కెట్ ధరలను దృష్టిలో పెట్టుకుని ఖరీదు చేయాలనుకుంది. ఆ తదుపరి వాటిని అమ్మి గ్రామ సహకార సంఘ నిధుల్లో జమ చేయాలనుకున్నారు. ఇలా తమకు వీలైనన్ని పద్ధతుల్లో వనరులను సమీకరించుకుని గ్రామ సమిష్టి శ్రమ–ఉత్పత్తుల ద్వారా సహకార సంఘాన్ని అభివృద్ధి చేయాలనుకున్నారు.

అలాగే కుంటక్రిందనున్న వ్యవసాయ భూమిలో రెండవ పంటను సమిష్టిగాగానీ, విడివిడి వ్యక్తులుగాని సేద్యంచేసి, సహకార సంఘానికి నిధులను సమీకరించాలనుకున్నారు.

గ్రామస్తులే హెల్త్‌కేర్ సెంటర్‌ను ఏర్పాటుచేసుకుని ప్రాథమిక వైద్య చికిత్సలకు కావలసిన మందులను సమకూర్చుకుని నిర్వహిస్తున్నారు. కేవలం మందుల ఖరీదును మాత్రమే రోగుల దగ్గర తీసుకుని, తిరిగి మందుల కొనుగోలుకై అట్టి డబుగిను వినియోగించాలనుకున్నారు.

ఇలా 'X' అనే గ్రామంలో ప్రజలు ప్రాథమికంగా తమకు అవసరమైన వాటిని తామే సమకూర్చుకోవాలనుకున్నారు. సహకార సంఘ నియమ నిబంధనలు రూపొందించుకున్నారు. తరతరాలుగా యీ దోపిడీ ప్రభుత్వం తమకు ఏం చేయలేదని, చేసేది కూడా లేదని గుర్తించి పోరుపథంలో పురోగమిస్తున్నారు.

## నియమ నిబంధనలు

1. సహకార సంఘంలో సభ్యుడు కావాలనుకున్నవారు స్థానిక గ్రామవాసియై వుండాలి.
2. సహకార సంఘంలో చేరడానికి ఐదు రూ॥ల సభ్యత్వ రుసుము చెల్లించాలి. ప్రతి సం॥కి సభ్యత్వాన్ని రెన్యూవల్ చేయించు కోవాల్సి వుంటుంది.
3. సహకార సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆమోదించిన–నిర్ణయించిన కార్యక్రమంలో సభ్యులు తప్పక పాల్గొనాలి.
4. సంఘాన్ని అభివృద్ధి చేయడానికై తనవంతు కృషిని వెనకా ముందు ఆడకుండా ప్రతి సభ్యుడూ కృషిచేయాలి.
5. ఇతర గ్రామస్థులకు బహిరంగం కాకుండా రహస్యంగా సంఘాన్ని పనిచేయించడానికి ప్రతి సభ్యుడూ బాధ్యతతో ప్రవర్తించాలి.
6. ఈ క్రింది అవసరాలకు మాత్రమే నిర్ణయించిన డబుగి లభించును.
   ఎ) పశువుల కొనుగోలు, ఎరువులు–విత్తనాలు యితర వ్యవసాయ పనిముట్లకై 500 రూ॥ల నుండి 2,000 రూ॥ల వరకు.
   బి) వైద్య సదుపాయాలకై 100 నుండి 500 రూ॥ల వరకు.
   సి) పెళ్ళి తదితర సామాజిక (కుటుంబ) కార్యక్రమాలకై 500 నుండి 1,000 రూ॥ల వరకు.
7. సహకార సంఘం ఏర్పడిన మొదటి రెండు సం॥ల్లో స్థానిక సహకార సంఘం నిర్ణయించిన అవసరాల కొరకై కేటాయించిన డబుగి మాత్రమే దొరుకును (ఉదా. 500 రూ॥ల నుండి 1,000 రూ॥ల లోపు).
8. ఒక్కో సభ్యునికి సం॥లో ఒకే అవసరానికి (ఒకేసారి) డబుగి లభించును.
9. నెల ఒక్కింటికి ప్రతి వంద రూ॥లకు ఒక రూపాయి (పైన) వడ్డీచొప్పున చెల్లించాలి.
10. ఏ సభ్యుడూ తీసుకున్న డబుగిను రెండు సం॥లకు మించి చెల్లించకుండా వుండకూడదు.
11. ధాన్యరూపంలో సహాయం తీసుకుంటే ఒక కుడో (8 కిలోలు)కు రెండు పయిలీల (2 కిలోలు) చొప్పున తిరిగి పంటకాలంలో చెల్లించాల్సివుంటుంది.

## అటవీ భూమి స్వాధీనం

దక్షిణ బస్తర్ డివిజన్ కుంట రేంజి కన్నయ్యపాడు గ్రామంలో పెద్మా దేవాలు గ్రామంలో అధికారాలన్నీ చేతిలో పెట్టుకుని అడవి భూములన్నీ ఆక్రమించి, భూమిలేని రైతులకు దొరకకుండా చేస్తున్నాడు. ఇంతేగాక పాత ఏరియా నుండి తన కుటుంబ సభ్యులను పిలిపించి యిస్తుండేవాడు. దీన్ని గ్రహించిన గ్రామ డి.ఏ.కె.ఎమ్.ఎస్. వీడి చర్యలను వ్యతిరేకించింది. అయినా వినకుండా ప్రజలను, సంఘాన్ని బెదిరిస్తుండేవాడు. ఇది రోజురోజుకీ పెరిగిపోతుండడంతో ఒకరోజు ప్రజాపంచాయితీ ఏర్పాటుచేసి ప్రజలు నిలదీసి అడగడమేగాక రెండు చెంపదెబ్బలు కొట్టారు. వారి సంఘటితశక్తి చూసి బెదిరిన పెద్మాలు ఆరు కుంటల అటవీ భూమిని వదులుకున్నాడు. భూమిలేని రైతులు దీన్ని సాగుచేసుకోవడానికి సిద్ధమయ్యారు.

## కోరెవాయి, బూడువుపాడు గ్రామాల భూసమస్య పరిష్కారం

గొల్లపల్లి రేంజిలోని కోరెవాయి, బూడువుపాడు గ్రామాల మధ్య సరిహద్దు భూమి సమస్య చాలాకాలం నుండి సాగుతూ గొడవలు జరిగాయి కూడా. DAKMS ముందుకువచ్చి చొరవతో యీ సమస్య పరిష్కారానికి పూనుకుంది. ఇరు గ్రామాల ప్రజలతో మీటింగు ఏర్పాటుచేసి, సమస్యను చర్చించి రెండు గ్రామాలకు

## 'X' గ్రామంలోని సహకార సంఘం కార్యక్రమం వివరాలు

| | |
|---|---|
| గ్రామంలో కుటుంబాలు | : 44 |
| గ్రామ జనాభా | : 250 |
| జిల్లా | : గడ్‌చిరోలి |

గ్రామంలో సింగిల్ టీచర్ పాఠశాల వుంది.

గ్రామంలో ప్రభుత్వ నర్సుబాయి వుంటుంది.

గ్రామంలో విద్యుచ్ఛక్తి, బోరింగ్‌లు వున్నాయి.

| | |
|---|---|
| ప్రజాచెరువు నిర్మాణంలో ప్రజలు పాల్గొన్న రోజులు | : 30 |
| చెరువుకట్ట పొడవు | : 80 గజాలు |
| కట్ట ఎత్తు | : 3 మీటర్లు |

పనిలో పాల్గొన్న శ్రామికులు తమ సొంత పనిముట్లతో పనిచేశారు.

సమిష్టి భోజనాల ఖర్చు : 5,000 రూ॥లు

'తూము' నిర్మాణం మిగిలిపోయింది.

మరోవైపు గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ చెరువుపై 60 వేలు ఖర్చయినా నీరు అందడంలేదనే అసంతృప్తి ప్రజల్లో వుంది.

గ్రామంలో ఏర్పాటుచేసుకున్న సహకార సంఘ సభ్యత్వ రుసుం : 5 రూ॥లు.

సహకార సంఘ నిధి : 7,250 రూ॥లతో పాటు కొంత ధాన్యం.

గ్రామంలో ప్రజలు 'హెల్త్ యూనిట్' ఏర్పర్చుకున్నారు.

ఉపయోగపడే విధంగా ఆ భూమిలో ఒక చెరువు నిర్మించాలని తీర్మానించింది. అలాగే మిగులు భూమిని రెండు భాగాలుగా పంచుకోవాలని తీర్మానించి చెరువు పోయడానికి సిద్ధపడ్డారు.

### ఉన్న కుంటను పంచుకున్న ముగ్గురు పేదరైతులు

పంజల్‌వాయ గ్రామంలో ముగ్గురు భూమిలేని రైతులు వున్నారు. మిగులుగా వున్న ఒక కుంట భూమిని వీరు 2,3 ఎకరాల చొప్పున పంపకం చేసుకున్నారు. అయితే యీ ముగ్గురు రైతులు గత కొంతకాలం నుండి అదే గ్రామంలోని మధ్యతరగతి రైతుల వద్ద ఖలాటి (జీతగాళ్ళు)లుగా వుండడంతో వారి బ్రతుకుతెరువుకి యీ భూమిని పంచడం జరిగింది.

అలాగే గున్‌రాయి, పొట్టెమాంగు గ్రామాల మధ్య సరిహద్దు భూమి సమస్యను కూడా డి.ఏ.కె.ఎమ్.ఎస్. నాయకత్వంలో పరిష్కరించుకున్నారు.

## ఉత్తర తెలంగాణా :

### ప్రతిఘటన చర్యలతో శిక్షించబడ్డ పోలీసులు

**వరంగల్ జిల్లా :** మద్దూర్ మండలం కొండాపూర్ గ్రామంలో రాంమూర్తి అనే కానిస్టేబుల్‌ను యిద్దరు యువకులు గొడ్డలితో నరికి చంపారు. అనేక బూటకపు ఎన్‌కౌంటర్ హత్యల్లో ప్రధానపాత్ర వహించిన రాంమూర్తి ప్రజలపాలిట రాక్షసుడిగా తయారయ్యి లంచాలకోసం ప్రజల్ని వేధిస్తూ సంఘ నాయకత్వం కోసం మఫ్టీలో తిరుగుతుండేవాడు. 19.2.1996న మధ్యాహ్నం కొండాపూర్ బస్టాండ్‌లో ప్రజల మధ్య వున్న సమయంలో రాంమూర్తిని బంధించేందుకు యువకులు ప్రయత్నించగా తప్పించుకోవడానికి పారిపోతుండగా యువకులు వెంబడించి నరికి చంపి పీడ వదిలించుకున్నారు.

ఇదే జిల్లా వర్ధన్నపేటలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అయిల్ రెడ్డిని పాలకుర్తి ఏరియా గెరిల్లాదళం ఖతంచేసింది. గత దశాబ్ద కాలం నుండి సంఘసభ్యుల్ని వేటాడడం, అరెస్టుచేసినవారిని చిత్రహింసలు పెట్టడంలో ప్రధానపాత్ర వహించడం, అనేక బూటకపు ఎన్‌కౌంటర్ హత్యల్లో కీలకమైన పాత్ర వహించడం, ప్రజలపట్ల క్రూరంగా ప్రవర్తిస్తూ, దళం కదలికల గురించి తెల్సుకునేందుకు ఊరూరా తిరగడం సాగిస్తూవచ్చాడు. 1984 నుండి అయిల్‌రెడ్డిని ఎన్నిసార్లు హెచ్చరించినా తన పద్ధతుల్ని మార్చుకోనందున 17.6.1996న దళం కాల్చిచంపింది.

వరంగల్ జిల్లా రేగొండ మండలం పోచంపల్లిలో శాంతికుమార్ అనే హోమ్‌గార్డును విప్లవ ప్రజానీకం ఖతంచేశారు. గతంలో కొంతకాలం సంఘంలో పనిచేసి దిగజారిపోయి హోమ్‌గార్డుగా మారి సంఘసభ్యుల్ని అరెస్టుచేయించడం, ఇండ్లు చూపిస్తూ దాడిచేయించడం, పోలీసుల దాడి నుండి తప్పుకుని దాక్కున్న సంఘసభ్యుని ఆచూకీ తెలుసుకుని ఎన్‌కౌంటర్ చేయించడం లాంటి విప్లవ ప్రతీఘాతుక కార్యకలాపాలు సాగిస్తూ రాగా, ఒకమారు సంఘసభ్యుల దాడి నుండి తప్పించుకోగా, మరొకమారు సంఘసభ్యుల ప్రతిఘటన దాడిలో మట్టిగరిచాడు.

**ఆదిలాబాద్ జిల్లా :** జిల్లా కేంద్రానికి 4 కి.మీ దూరంలో 10.9.1996న జోనేరావ్ అనే ఎస్.ఎస్.ఎఫ్. కానిస్టేబుల్ ప్రజల చేతుల్లో ఖతమయ్యాడు. జోనేరావ్ అనేక ఎన్‌కౌంటర్ హత్యల్లో చురుగ్గా పాల్గొన్నాడు. విప్లవకారుల్ని చంపగలిగితే అవార్డులు, రివార్డులు సంపాదించుకోవచ్చునని అడవులలో, గూడాలలో తిరుగుతూ సంఘసభ్యుల్ని అరెస్టుచేస్తూ చిత్రహింసలు పెడుతూ సమాచారం రాబట్టుకునేందుకు ప్రయత్నించేవాడు. దళాలకోసం వేట సాగించే పోలీసు బ్యాచ్‌లకు నాయకత్వం వహించడం సైతం చేసేవాడు. వీడి పీడ వదిలించుకునేందుకు పార్టీ అనుమతి తీసుకున్న గ్రామ యువకులు జోనేరావును అంతంచేసే అవకాశం కోసం ప్లానులో వున్న పరిస్థితుల్లో ఒక యువకుడు జోనేరావును నమ్మిస్తూ

స్నేహంగా వుండి, సెప్టెంబరు 10న జోనేరావు సైకిల్‌మోటార్‌పై ఆదిలాబాద్ పట్టణానికి పోతుండగా పనిమీద నేను కూడా వస్తానని చెప్పి నమ్మించి సైకిల్ మోటార్‌పై వెనకాల కూర్చుండి ప్రయాణిస్తూ ఆదిలాబాద్ పట్టణానికి 4 కి.మీ. దూరంలో సైకిల్‌మోటార్‌ను ఆపించి వెంట తెచ్చుకున్న కత్తితో జోనేరావ్‌ను కసితీరా పొడిచి జోనేరావు రివాల్వర్‌తో కాల్పులు జరిపినా తప్పించుకుని నేరుగా అడవిలోకి పోయి దళాన్ని కలుసుకుని దళసభ్యుడిగా పనిచేయడానికి నిర్ణయించుకుని దళంలోనే వుండిపోయాడు. కత్తిపోట్ల గాయాలతో రక్తస్రావమై జోనేరావ్ చనిపోయాడు. నైపుణ్యంతో, ఆత్మవిశ్వాసంతో చిన్న కత్తితోనైనా సరే బలమైన శత్రువును మట్టుబెట్టవచ్చుననే మావో సూక్తిని ఆచరణలో పెట్టి విజయం సాధించాడు.

ఇదే జిల్లా బోథ్ మండల కేంద్రంలో హోంగార్డుగా పనిచేస్తుండే గురుదేవ్‌సింగ్‌ను గెరిల్లాదళం కాల్చిచంపింది. దళం సమాచారాన్ని, సంఘనాయకుల సమాచారాన్ని సేకరించేందుకు ప్రయత్నిస్తూ వుండడం, ఎస్.ఎస్.ఎఫ్. బలగాలు దళాలకోసం తిరుగు తున్నప్పుడు గైడ్‌గా వ్యవహరిస్తూ పైలట్‌గా పనిచేయడం సాగిస్తూ వచ్చేవాడు. ఎన్నిసార్లు హెచ్చరించినా తన పద్ధతుల్ని మార్చుకోనందున దళం శిక్షించింది.

**సింగరేణి :** ఆదిలాబాద్‌జిల్లా సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలోని మంచిర్యాల పట్టణంలో శివసేన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ అయిన సత్యకాం దండేకర్‌ను 1996 నవంబరు 5న పట్టపగలు కాల్చిచంపడం జరిగింది. పోలీసు డిపార్టుమెంట్ గైడెన్సుతో, సహాయ సహకారాలతో సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజావ్యతిరేక, విప్లవ వ్యతిరేక అరాచకులతో ఏర్పడ్డ ఫాసిస్టు ముఠాకు సత్యకాం దండేకర్ నాయకుడిగా వ్యవహరిస్తూ వచ్చాడు. ఈ అరాచక ముఠా కార్యకలాపాలు ప్రధానంగా పీపుల్స్‌వార్ పార్టీ, పార్టీ అనుబంధ సంఘాల కార్యకలాపాలను దెబగితీసే లక్ష్యంతో పనిచేయడం జరిగింది. ఈ ముఠాకు పోలీసు డిపార్టుమెంటు నుండి గైడెన్సుతో పాటు ఆయుధాలు, పోలీసుల రక్షణ, డబుగి సప్లయి జరిగేది. పీపుల్స్‌వార్ పార్టీ ఆర్గనైజేషన్‌ను దెబగితీయించే ఆలోచనతో వివిధ పార్టీల నాయకులు కూడా యీ ముఠా నాయకులకు అండదండలు ఇస్తూ సహకరిస్తూండేవారు. శివకుమార్ అనేవాడి నాయకత్వంలో శివసేన ముఠా అనేక హత్యలు, రేప్‌లు, డబుగిలు వసూలుచేయడం, సి.కా.స. సభ్యుల్ని, సానుభూతిపరుల్ని హింసిస్తూండేవాడు. పార్టీ సానుభూతిపరులైన ముగ్గురిని చంపారు. దాదాపు మరో 10 మంది వరకు యితరుల్ని హత్యచేశాడు. పోలీసు ఇన్‌ఫార్మర్‌లతో, పార్టీ వ్యతిరేకులందరితో శివసేన సంబంధాలు పెట్టుకుంటూ పార్టీని దెబగితీసేందుకు ప్రయత్నిస్తూ వచ్చారు. బెల్లంపల్లిలో యీ ముఠా సభ్యులైన అనిల్‌ను, ఈటె వెంకటేశ్‌ను మరియు శ్రీరాంపూర్ ఏరియా టేకుమట్లకు చెందిన గోపాల్‌రావు అనే ఇన్‌ఫార్మర్‌ను మనం శిక్షించి చంపడం మరో ముగ్గురు శిక్షకు గురై గాయపడడం జరిగింది. పార్టీకి సవాల్‌గా నిలిచి హత్యలు సాగిస్తూ, దుష్ప్రచారం చేస్తూ వచ్చిన శివకుమార్‌ను అంతర్గత కలహాల మూలంగా ఎన్‌కౌంటర్ పేరుతో శ్రీరాంపూర్ పోలీసులే కాల్చిచంపడం జరిగింది. కాగా శివసేనకు అసలు నాయకుడిగా వ్యవహరిస్తున్న దండేకర్ మాత్రం పీపుల్స్‌వార్ పార్టీని, సికాసను దెబగితీసే ప్రయత్నాలను మానుకోలేకపోతున్నందుకు దండేకర్‌ను కూడా ఖతంచేయక తప్పలేదు. పీపుల్స్‌వార్ పార్టీకి సవాల్‌గా మారిన శివసేన నాయకుల్ని, గూండాలను హతమార్చాలని పెద్దయెత్తున డిమాండు చేస్తూన్న ప్రజానీకం దండేకర్ కుక్కచావు చావడంతో సంతోషించారు. పోలీసు వర్గాలు బాధకు గురైనాయి. ప్రజలకు, విప్లవానికి శత్రువులుగా మారినవాళ్ళు ఏ పేరుతో చెలామణి అయినా, పాలకవర్గాల అండదండలు కలిగివున్నా, పోలీసు డిపార్టుమెంటు అండగా వున్నా విప్లవశక్తుల చేతుల్లో శిక్షకు గురికాక తప్పదని శివసేన ముఠాలోని మిగతా అరాచకులను పార్టీ హెచ్చరిస్తోంది. ❑

## గ్రామాభివృద్ధి కార్యక్రమం

తునికాకు రేటు పెరుగుదల కోసం పోరాటం జరిగిన ప్రాంతంలో తునికాకు కాంట్రాక్టర్ల నుండి పార్టీ వసూలుచేసిన ఫండ్ నుండి ఒకటిన్నర శాతం డబుగిను గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆ ప్రాంతపు గ్రామాల్లోని స్కూలుపిల్లల అవసరాలకోసం (డ్రెస్సులు, పాఠ్యపుస్తకాలు, నోట్సు తదితర) ఖర్చుచేయాలని ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీ తీర్మానించినదాని ప్రకారంగా ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఏరియాలోని గ్రామాలైన దొందరి, ఖావోజీపేట, ఫకీర్‌పేట్, నారాయణపూర్, గోదుమల్లె, పెద గోదుమల్లె గ్రామాలలో కుటుంబానికి రెండు డ్రెస్సుల చొప్పున (ఒక బాలుడు, ఒక బాలికకు) యివ్వడం జరగ్గా లక్ష్మీపూర్, తుమ్మల్‌పాడి, బాదిగూడెం, రాజులగూడెం గ్రామాలలో కుటుంబానికి ఒక డ్రెస్సు చొప్పున **57** వేల రూ॥ల విలువ కలిగిన **450** డ్రెస్సులను పంపకం చేయడం జరిగింది. పార్టీ పంపకంచేసిన కొత్త డ్రెస్సులు వేసుకుని గ్రామాలలో పిల్లలు నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ ఊరేగింపులు జరిపి సంతోషాన్ని వ్యక్తపరుస్తూ పార్టీపట్ల మరింత అభిమానాన్ని ఏర్పర్చుకున్నారు. ఆలివ్ గ్రీన్ నిక్కర్లు, తెల్లని షర్టులు వేసుకుని బడికి పోతుండే తమ పిల్లల్ని చూస్తూ తల్లిదండ్రులు సంతోషించగా పార్టీ తీసుకున్న యీ కార్యక్రమాన్ని ప్రజలు ప్రశంసించారు.

# పోరాటపథంలో మహిళ

## వరంగల్ జిల్లాలో అమరుల నెత్తుటి మరకల మధ్య జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం :

వరంగల్ జిల్లా చిట్యాల ప్రాంతంలో 1996 మార్చి 6న పోలీసుల తూటాలకు నేలకొరిగిన కామ్రేడ్ లతక్క శరీరం నుండి కారిన నెత్తుటి మడుగు తడి ఆరకముందే, కమురువాసనల పొగలతో కాష్టంలో రగిలే మంటలు యింకా ఆరిపోకముందే వరంగల్ మహిళాలోకం గుండెల్లో విప్లవజ్వాల రగుల్కొని విప్లవోద్వేగంతో మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంది. మహిళా ప్రతిఘటన రగుల్కొంది. మహిళా అమరవీరులకు జోహార్లు తెల్పుతూ జిల్లా అంతటా వాల్‌పోస్టర్లు, కరపత్రాలతో ప్రచారం సాగింది. మహిళల హక్కులకై పోరాడండి, స్త్రీ విముక్తి జరగనిదే సమాజ విముక్తి జరగదు, ఆకాశంలో సగం పోరాటంలో సగం నీవు, వరకట్న హంతకులను శిక్షించాలి, మహిళలపై పోలీసుల అత్యాచారాలు దౌర్జన్యాలు నశించాలి, మహిళలపై పురుషాధిపత్యం నశించాలి, సమానమైన పనికి సమానమైన వేతనం కావాలి అంటూ బ్యానర్లు, ప్లేకార్డులతో, నినాదాలతో వరంగల్ పట్టణం నుండి పట్టణ చుట్టుపట్ల గల దాదాపు 15 గ్రామాల నుండి వందలాదిగా మహిళలు కదిలి రెండు వేల మంది మహిళలతో వరంగల్‌లో బహిరంగసభ జరిగింది. వరంగల్ ప్రతిధ్వనించేలా మహిళా కంఠాలు నినదించాయి. శ్రామికవర్గ మహిళల గురించి, పాలకవర్గాల ప్రభుత్వాల దమనకాండ గురించి, మహిళాలోకం పోరాడాల్సిన అవసరం గురించి స్థానిక చైతన్య మహిళా సమాఖ్య నాయకులతో పాటు మరికొందరి ప్రసంగాలు సాగాయి. మరొకవైపు జిల్లాలోని యితర ప్రాంతాల్లో కూడా మహిళలు కదకదం కల్పుతూ నినదించారు. చిట్యాల, రేగొండ, మొగుళ్ళపల్లి, భూపాలపల్లి, జఫర్‌గఢ్ మండలకేంద్రాల్లో వందలాదిమంది మహిళలు ఊరేగింపులు జరిపారు. కామ్రేడ్ లతక్క మృతిపై న్యాయవిచారణ జరిపించాలి, మహిళల్లారా గృహ బంధనాల నుండి బైటకు రండి, వరకట్న హత్యలపై న్యాయవిచారణలు జరపాలి అంటూ బ్యానర్లు, ప్లేకార్డులతో గొంతెత్తి నినాదాలిస్తూ ఊరేగింపులు జరిపారు.

చిట్యాల మండలంలోని అందుకుతండ అడవిలో 1996 మార్చి 6న ఉదయం దొంగచాటుగా కాల్పులు జరిపి కామ్రేడ్ లతక్కను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్యచేసిన పోలీసుల చర్యను నిరసిస్తూ న్యాయవిచారణ జరిపి హంతక పోలీసుల్ని శిక్షించాలని డిమాండ్ చేస్తూ రేగొండ మండల కేంద్రంలో 200 మంది మహిళలు ధర్నా జరిపి, ఊరేగింపుతీసి ఎమ్మార్వోకు మెమొరాండం సమర్పించారు.

చిట్యాల మండలం ఒడితెల గ్రామంపై సి.ఐ. శివకుమార్, ఎస్.ఐ.లు రమణకుమార్, సంజీవ్, నాగరాజుల నాయకత్వంలో స్పెషల్ పోలీసులు 1996 జులై నెలలో దాడిచేసి రైతుకూలీ సంఘం ఏరియా కార్యదర్శి భార్యను అరెస్టుచేసి తీసుకెళ్తుండగా 200 మంది మహిళలు పోలీసులకు అడ్డంతిరిగి అరెస్టుచేసి తీసుకుపోతున్న మహిళను అక్కడికక్కడే విడిపించుకున్నారు.

నిజామాబాద్ జిల్లాలోని చింతకుంటలో గంగామణి, కృష్ణవేణిలపై పోలీసుల అత్యాచారాన్ని నిరసిస్తూ వరంగల్ జిల్లా ధర్మసాగరం మండలం, పీసర గ్రామంలో మహిళావిముక్తి సంఘం నాయకత్వంలో 250 మంది మహిళలు ప్రదర్శన జరిపి అనంతరం బహిరంగసభ నిర్వహించి చంద్రబాబు ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ఉపన్యసించారు. అదే విధంగా ధర్మసాగర్ మండలం ఉనికచెర్ల, రాంపూర్ గ్రామాలలో, హసన్‌పర్తి మండలం మడిపల్లి, అన్నాసాగరం గ్రామాలలో వరకట్నపు హత్యలను నిరసిస్తూ గ్రామానికి 30 మంది వరకు ఊరేగింపులు జరిపి నినాదాలు చేశారు. అదే విధంగా ఘనపూర్ మండలం వెంకటాద్రిపేట్ గ్రామ భూస్వామి ప్రజలు ఆక్రమించిన భూమిని పోలీసుల అండతో తిరిగి సాగుచేసుకోగా గ్రామంలోని 50 మంది మహిళలు ఆ భూమిలోని 10 ఎకరాల మిర్చిపంటను తెంపుకొచ్చుకున్నారు. అదే విధంగా నర్మెట్ట మండలం పోతారం గ్రామంలో ప్రజలకోసం పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్న జంపన్నను పోలీసులు అరెస్టుచేసి తీసుకెళ్ళగా ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చిచంపగలరనే ఆందోళనతో ఆయనను కాపాడుకోవడానికి గ్రామంలోని 150 మంది మహిళలు పోలీసు స్టేషన్ ముందు ధర్నాచేయడంతో కోర్టులో హాజరుపర్చారు.

చేర్యాల మండలం కిష్టంపేట గ్రామంపై పోలీసులు దాడిచేసి సంఘసభ్యుడి తల్లిదండ్రులను చిత్రహింసలు పెట్టడాన్ని నిరసిస్తూ మహిళావిముక్తి సంఘం నాయకత్వంలో పెద్దయెత్తున మహిళలు కదిలి పోలీసులకు ఎదురుతిరిగి ఎస్.ఐ., సర్వర్ క్షమాపణ చెప్పాలని నిలదీశారు. పోలీసుస్టేషన్ ముందు ధర్నాచేశారు. మహిళల ప్రతిఘటనను తట్టుకోలేక ఎస్.ఐ. క్షమాపణ చెప్పాడు. అదే విధంగా జనగామ మండలం వడ్లకొండ గ్రామంపై పోలీసులు దాడిచేసి గ్రామస్తుల్ని పట్టుకుని గ్రామంలో ప్రజల ముందే కొడుతూ పోలీసు స్టేషన్‌కు తీసుకుపోతుండగా గ్రామప్రజలు అడ్డంతిరిగి నిలదీశారు. ప్రధానంగా మహిళలు చీపురుకట్టలు, చెప్పులు చేతబట్టి అడ్డంతిరిగి పోలీసుస్టేషన్ నుండి మీ ఎస్.ఐ. వచ్చి క్షమాపణ చెప్పేవరకు మిమ్మల్ని వదలమని పోలీసుల్ని చుట్టుముట్టి బంధించారు. ఈ విషయం చెప్పి ఎస్.ఐ.ని తీసుకురా పొమ్మని ఒక కానిస్టేబుల్‌ను పంపగా ఎస్.ఐ. మురళీధర్ వచ్చి ప్రజలకు క్షమాపణ చెప్పి 'నా ముఖం చూసి వదలండి, మరొకసారి యిలా జరగనివ్వన'ని చేతులెత్తి దండం పెట్టడంతో వదిలిపెట్టారు. అదే విధంగా పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తరాలపెల్లి గ్రామ ప్రజలు ఎన్నికల్ని పూర్తిగా బహిష్కరించడమే కాకుండా ఎన్నికల డ్యూటీపై వచ్చిన పోలీసులకు కనీసం మంచినీళ్ళు సైతం యివ్వకపోవడంతో మండిపడ్డ పోలీసులు సాయంత్రం వరకు ఒక్క ఓటు సైతం పడకపోవడాన్ని సహించలేక బలవంతంగా ఓట్లు వేయించేందుకు యిళ్ళపై దాడిచేస్తూ యిళ్ళ నుండి మహిళల్ని బయటకు

# నాగేటిచాళ్ళల్లో పురోగమిస్తున్న భూఆక్రమణ పోరాటాలు, యితర పోరాటాలు

దున్నేవారికే భూమి చెందాలనే నినాదంతో తరతరాల నుండి భూస్వాముల కబంధహస్తాల్లో వుంటున్న వేలు, లక్షలాది ఎకరాల భూముల్ని కూటికి, గుడ్డకు అలమటిస్తున్న పేదరైతాంగం పీపుల్స్‌వార్ పార్టీ మరియు విప్లవ సంఘాల నాయకత్వంలో ఉవ్వెత్తున కదిలి భూఆక్రమణ పోరాటాలు సాగిస్తూరాగా దోపిడీవర్గ ప్రభుత్వాలు భూస్వాములకు అండగా, దోపిడీకి దన్నుగా ప్రజలపై నిరగింధకాండను అమలుజరపబూనుకుని చేన్లూ చెలకలపై నిరగింధ సెక్షన్లు ప్రకటించి, సాయుధ సైన్యాలను దింపి రాక్షస దమనకాండను సాగిస్తూ రైతాంగ పోరాటాలను రక్తమయం గావిస్తూ అణచివేస్తూ రావడం తెలిసిందే. పోలీసుల అండచూసుకుని, నిరగింధకాండను ఆసరా చేసుకుని ప్రజలు ఆక్రమించుకున్న భూముల్ని తిరిగి భూస్వాములు సాగుచేస్తూరావడం కూడా తెలిసిందే. నిరగింధకాండను తట్టుకోలేక ఆక్రమించుకున్న భూముల్ని సాగుచేయలేక వేలాది ఎకరాల భూములు పడావుపడిపోయిన సంగతి కూడా తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో భయపడితే బతుకులేదని, బతకలేమని గ్రహిస్తున్న ప్రజానీకం నిరగింధాల నధిగమిస్తూనే భూపోరాటాలతో పాటు యితర అనేక పోరాటాలు సాగించేందుకు పూనుకుంటున్నారు.

వరంగల్‌జిల్లా చిట్యాల మండలం ఒడితెల గ్రామ ప్రజలు భూస్వాములైన నాగబుచ్చమ్మ, వేణు మరియు యితర ముస్లిం భూస్వాముల భూముల్లో 1990లో జెండాలు పెట్టి నిరగింధం మూలంగా యింతకాలం సాగుచేయకపోయినవాళ్ళు భూమి దున్నకపోతే బువ్వ దొరకదని గ్రహించి 20 ఎకరాల భూమిని 35 మంది రైతులు సమిష్టిగా సాగుచేస్తున్నారు. శ్యామ్‌నగర్ (దొంగమంటిమూల) భూస్వామి పెరక కొమురయ్యభూమిని ప్రజలు ఆక్రమించుకుని ఒక సంవత్సరం కాస్తు చేసి నిరగింధం మూలంగా తిరిగి కాస్తు చేయకపోవడం, పోలీసుల సహాయంతో భూమిని కౌలుకు యిస్తూ భూస్వామి అనుభవిస్తూరాగా రైతుకూలీ సంఘం నాయకత్వంలో తిరిగి ప్రజలు సంఘటితపడి తలా 20 గుంటల చొప్పున పదిమంది పేదలు ఆక్రమించి పంచుకుని సాగుచేసుకుంటున్నారు. అలాగే చచ్చిన శవాలను సైతం పీక్కుతినే రాబందుల్లాగా రైతుల భూముల్నే కాకుండా బిచ్చమెత్తుకు బతికే బహురూపులోల్లకు చెందిన 16 ఎకరాల భూముల్ని సైతం రేగొండ మండలం కాకర్లపెల్లి భూస్వాములైన మొగిలి, భిక్షపతిలు ఆక్రమించుకుని గత పదేళ్ళ నుండి కాస్తుచేసుకుంటుండగా విప్లవ సంస్థ నాయకత్వంలో బహురూపులోల్లు సైతం ఏకమై తిరగబడి భూస్వాముల ఆధీనంలో గల 16 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. రైతుకూలీ సంఘం కలప స్మగ్లర్ల నుండి స్వాధీనం చేసుకున్న కలపతో బహురూపులోల్లకు గుడిసెలు నిర్మించారు. అదే విధంగా రేగొండ మండలంలోని గూడెప్పల్లి గ్రామ లంబాడీలు, మాల, మాదిగలు, యాదవులు, స్థానిక వెలమ దొరలకు వ్యతిరేకంగా గతంలో అనేక పోరాటాలు సాగిస్తూవచ్చిన వారు తిరిగి 1996లో సమ్మారావు కుంట క్రింద సిరికొండ లక్ష్మణ్‌రావు అనే భూస్వామి ఆధీనంలో వున్న ఐదెకరాల చెరువుశిఖం భూమిని రైతుకూలీ సంఘం నాయకత్వంలో ప్రజలు కదిలి తలా 20 గుంటల చొప్పున పదిమంది పంచుకుని దున్నుకుంటున్నారు. అలాగే భూపాలపెల్లి మండలంలోని వేషాలపల్లె గ్రామంలోని ముత్తంరావు ఆధీనంలోని భూమిని, ఫారెస్టు డిపార్టుమెంటుకు చెందిన బొంచకుంట చెరువుభూమిని సంఘం నాయకత్వంలో ప్రజలు కదిలి భూమిని ఆక్రమించుకుని 70 యిళ్ళు వేసుకున్నారు.

ఆదిలాబాద్‌జిల్లా చెన్నూర్ ఏరియా వేమనపెల్లి మండలం బమ్మెన గ్రామానికి చెందిన వందమంది ప్రజల సమక్షంలో సంఘ నేతృత్వంలో స్థానిక భూస్వాములైన రాజేశ్వర్‌రావు, వెంగళరావు, సత్యానారాయణరావు, సాగర్‌రావులపై విచారణ జరిగింది. 1990లో ప్రజాకోర్టులో జరిగిన తీర్పును అతిక్రమించి నిరగింధాన్ని ఆసరా

లాక్కువస్తూ రవికెలు చినిగిపోయేలాగా లాఠీలతో బాదడం సాగించారు. పోలీసులు సాగిస్తున్న యీ దౌర్జన్యకాండకు మండిపడ్డ గ్రామ మహిళలు, పురుషులు చెప్పులు, చీపుర్లతో పోలీసులపై తిరగబడి బూతులు తిడుతూ ఘర్షణకు పూనుకున్నారు. ప్రజలు ప్రతిఘటించిన సంగతి తెలుసుకుని హుటాహుటిన వచ్చిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్.పి.) ప్రజలకు క్షమాపణ చెప్పి పోలీసులను తిట్టి ఎండలో నిలబెట్టాల్సివచ్చింది.

సింగరేణి ప్రాంతంలోని మందమర్రిలోని ఒర్రెగడ్డ కార్మికబస్తీకి ఆనుకుని తెల్లకల్లు దుకాణం వుండడంమూలంగా కల్తీకల్లు తాగి ఊగుతూ, తూగుతూ, పడిపోతూ గొడవలు చేస్తూ వుండడంతో బస్తీలోని మహిళలకు, స్కూలుకు పోయే పిల్లలకు, దారిన పోయే ప్రయాణీకులకు అనేక యిబగిందులు ఎదురవుతున్నందున ప్రజలు ఆందోళన చేసినప్పటికీ పోలీసుల అండతో దుకాణాన్ని ఆ స్థలం నుండి ఎత్తివేయనందున ఓపిక నశించిన 300 మంది మహిళలు ఊరేగింపుగా ఆందోళన సాగించి ఎమ్మార్వోకు మెమోరాండం సమర్పించి బస్తీ దగ్గరి నుండి కల్లు దుకాణాన్ని ఎత్తివేయాలని, కల్తీ కల్లును నిషేధించాలని డిమాండ్‌చేశారు. ప్రజల ఆందోళనకు తట్టుకోలేక దుకాణాన్ని ఎత్తివేయక తప్పలేదు. అదే విధంగా గుడుంబాకు, గుట్కాలకు వ్యతిరేకంగా శ్రీరాంపూర్ డివిజన్‌లో అఖిలపక్ష కమిటీ నేతృత్వంలో సాగిన ఆందోళనల్లో వందలాది మంది మహిళలు పాల్గొంటూవచ్చారు. ❑

చేసుకున్న యీ భూస్వాములు గతంలో వారికి వదిలిన హోల్డింగ్‌కన్నా అదనంగా భూముల్ని సాగుచేసుకుంటుండడమే గాకుండా కొంత భూమిని అమ్ముకున్నందుకుగాను తిరిగి 1996 జులైలో జరిగిన యీ విచారణలో గతంలో పెట్టిన హోల్డింగ్‌ను రద్దుచేస్తూ తీర్పుచెప్పారు. దీనితో భూస్వాములు ప్రజలతో ప్రాధేయపడగా భూస్వాములకు నాలుగు షరతులు పెట్టి ఒక హోల్డింగ్‌కు మూడు ఎకరాల తరి, ఐదు ఎకరాల కుష్కీ చొప్పున ఒక్కొక్క భూస్వామికి ఆరు ఎకరాల తరి, ఐదు ఎకరాల కుష్కీ చొప్పున 24 ఎకరాల తరిని, 20 ఎకరాల కుష్కీ భూమిని వదిలిపెట్టి మిగతా 38 ఎకరాల తరి భూముల్ని కుటుంబానికి 20 గుంటల చొప్పున భూములులేని 56 పేద కుటుంబాలకు పంపకం జరిపారు. ప్రస్తుతం వాటిని ప్రజలు సాగుచేసుకుంటున్నారు.

వేమనపెల్లి మండలానికే చెందిన లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన భూస్వాములైన అశోక్‌రావు, దయానందరావు, మనోహర్‌రావు, కమలాకర్‌రావు, సుగుణాకర్‌రావులు 1990లో ప్రజాకోర్టులో సంఘం పెట్టిన కండిషన్‌లను ఉల్లంఘించి భూస్వాముల భూములన్నిటినీ సాగుకాకుండా బంద్ పెట్టడం జరిగింది. ఫలితంగా భూస్వాములందరూ ప్రజల్ని ప్రాధేయపడగా తిరిగి 1996 జులైలో ప్రజల సమక్షంలో సంఘం విచారణ జరిపి భూస్వాములకు నాలుగు షరతులు పెడుతూ తీర్పుచేయడం జరిగింది. అవి ఏమంటే, 1. 1990 నుండి అనుమతి లేకుండా అమ్ముకున్న భూముల డబుగిల్ని కొన్నవారికి తిరిగి చెల్లించాలి; 2. ప్రజలకు వదిలిన భూములకు పట్టాలు చేయించి యివ్వాలి; 3. భూస్వాములు తమ ఆస్తుల్ని సంఘం ప్రజల అనుమతి లేకుండా అమ్మకూడదు; 4. భూములు దున్నుకునే రైతాంగాన్ని పోలీసులు అరెస్టుచేసి కేసులు పెడితే భూస్వాములే బాధ్యత వహిస్తూ ఖర్చులు చెల్లించాలి. ఈ విధమైన కండిషన్లు పెట్టి అశోక్‌రావుకు చెందిన 25 ఎకరాలు, మనోహర్‌రావుది 27 ఎకరాలు, దయానందరావుది 29 ఎకరాలు, కమలాకర్‌రావుది 15 ఎకరాల తరి, 25 ఎకరాల కుష్కీ భూములను భూములులేని 85 పేద కుటుంబాలకు యింటికి 20 గుంటల తరి, రెండు ఎకరాల కుష్కీ చొప్పున భూముల్ని పంపకంచేయగా సాగవుతున్నాయి.

వేమనపల్లి మండలం లింగాల గ్రామ భూస్వామి అయిన పైకాజీరావు కూడా గతంలో ప్రజలు ఆక్రమించుకుని పోలీసు నిరగింధం మూలంగా సాగుచేసుకోలేకపోతున్న భూముల్ని సంఘం నిబంధనల్ని ఖాతరు చేయకుండా అమ్ముకోవడం, కౌలుకు, పాలుకు యిస్తూ సాగుచేయడం సాగిస్తున్నందుకు గత సంవత్సరం మొత్తం భూముల్ని బంద్ పెట్టించి తిరిగి 1996 జులైలో పార్టీ నాయకత్వంలో గ్రామ ప్రజలు కదిలి భూస్వాములకు చెందిన 30 ఎకరాల తరి, 25 ఎకరాల కుష్కీని మొత్తం 55 ఎకరాల భూమిని 65 పేద కుటుంబాలు 20 గుంటల తరి, ఒక ఎకరం కుష్కీ చొప్పున పంపకంచేసుకుని సాగుచేసుకోవడం జరుగుతున్నది. అలాగే చెన్నూర్ మండలం ఆస్నాద్ గ్రామ భూస్వాములైన ఓంకార్‌రావు, జగన్నాధరావులు పోలీసు నిరగింధాన్ని ఆసరా చేసుకుంటూ ప్రజలు ఆక్రమించిన భూముల్ని వదలకుండా సాగుచేస్తూవస్తున్నందుకు 1996 జూన్ 7న సంఘం నాయకత్వంలో ప్రజలు కదిలి భూస్వామి ఓంకార్‌రావు ఇళ్ళను దహనంచేసి గ్రామం నుండి వెళ్ళగొట్టి భూముల్ని బంద్‌పెట్టారు. అదే విధంగా భీమిని మండలం రాళ్ళమెట్టుపల్లికి చెందిన భూస్వాములైన మందారపు సంజీవరావు, వెంకటరావులు పోలీసు నిరగింధకాండ ద్వారా ప్రజలు ఆక్రమించుకున్న భూముల్ని తిరిగి సాగుచేస్తుండడం, అమ్ముతుండడం, భూములన్నీ అమ్ముకుని గ్రామం వదిలి పోవడానికి ప్రయత్నిస్తుండడంతో ప్రజలు గమనించి 1996 జూన్‌లో సంఘం నాయకత్వంలో భూస్వాముల భూములు సాగుకాకుండా బంద్‌పెట్టడం భూస్వామిని గ్రామం నుండి తరిమికొట్టడం జరిగింది.

## ప్రజలపరం అవుతున్న భూస్వాముల మామిడితోటలు

భూస్వాముల అధీనంలో వున్న సర్వ సంపదలన్నీ ప్రజల కష్టార్జితమే. వాటి సృష్టికర్తలంతా ప్రజలే. వాటిననుభవించే హక్కుదార్లూ ప్రజలే అంటున్న విప్లవ ప్రజానీకం సంఘాల నాయకత్వంలో సంఘటితంగా కదులుతూ భూస్వాముల అధీనంలో వున్న మామిడి తోటలను సైతం ఆక్రమించుకుంటూ ఫలసాయాన్ని పంచుకుంటున్నారు.

వరంగల్‌జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఆకెనేపెల్లి గ్రామ భూస్వామి సురందమ్మకు చెందిన మామిడితోటను గతంలో ప్రజలు ఆక్రమించుకుని ఫలసాయాన్ని పంచుకోగా పోలీసు నిరగింధాన్ని ఆసరా చేసుకుని తిరిగి కాపలాదారుల్ని పెట్టి మామిడికాయల్ని అమ్ముకునేందుకు సురందమ్మ సిద్ధపడడంతో రైతుకూలీ సంఘం నాయకత్వంలో 1996 ఏప్రిల్ 20న మధ్యాహ్నం 500 మంది ప్రజలు విప్లవగీతాలు పాడుతూ కదిలి పది ఎకరాల మామిడితోటలోని కాయలన్నీ తెంపుకుపోయారు. అలాగే రేపాకపల్లె భూస్వామి సిలగాని వెంకటయ్యకు చెందిన మూడు ఎకరాల బత్తాయితోటను 100 మంది ప్రజలు కదిలి తెంపుకొచ్చుకున్నారు.

కరీంనగర్ జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెదరాతుపల్లె గ్రామానికి చెందిన భూస్వామి రమణారెడ్డికి చెందిన మామిడి తోటను సంఘం నాయకత్వంలో ఇద్దులాపూర్‌కు చెందిన 150 మంది కదిలి స్వాధీనం చేసుకున్నారు. మామిడికాయలతోపాటు తోటలోని కలపను సైతం స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా పెద్దపెల్లి మండలం రాగినేడు గ్రామ భూస్వామికి చెందిన మామిడితోటలోని దాదాపు ఐదు క్వింటాళ్ల కాయల్ని రాగినేడు మరియు కొత్తపల్లి గ్రామ ప్రజలు కదిలి తెంపుకున్నారు. అదే విధంగా పెద్దపెల్లి మండలం దొంగతుర్తి గ్రామ భూస్వామి

జితేందర్‌రెడ్డికి చెందిన మామిడితోటను సంఘం నాయకత్వంలో 100 మంది ప్రజలు కదిలి స్వాధీనం చేసుకోగా భూస్వామి రిపోర్టుపై పోలీసులు దాడులు జరిపి ప్రజల నుండి కొంతమేర మామిడికాయల్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

ఆదిలాబాద్ జిల్లా మందమర్రి మండలంలోని చిర్రకుంట గ్రామానికి చెందిన అత్తె వెంకటికి చెందిన పది ఎకరాల మామిడితోటను రాడికల్ యువజన సంఘం నాయకత్వంలో ప్రజలు కదిలి ఫలసాయాన్ని తెంపుకున్నారు. అలాగే ముదికుంట గ్రామంలో మంచిర్యాలకు చెందిన భూస్వామి నారాయణరెడ్డికి చెందిన వంద ఎకరాల మామిడితోటను ప్రజలు ఆక్రమించి సగం తోట కాయల్ని తెంపుకొచ్చుకున్నారు. అప్పుసప్పులు చేసి తోటను గుత్తకు పట్టానని ప్రజల కాళ్ళూవేళ్ళూ పట్టుకుని బ్రతిమిలాడి నందుకు యీసారి క్షమిస్తున్నాం మరొకమారు గుత్త పట్టకూడదని హెచ్చరించి గుత్తపట్టినవారికి సగం కాయల్ని వదిలిపెట్టారు.

## అక్రమ కర వ్యాపారాన్ని అడ్డుకున్న ప్రజలు :

ఆదిలాబాద్ జిల్లా దహేగాం మండలం, ఖర్జీ గ్రామ ప్రజలు గతంలో అనేకమార్లు కర్ర స్మగ్లర్లను బెదిరిస్తూ హెచ్చరిస్తూ వచ్చినప్పటికీ స్మగ్లర్ల కర్ర తరలింపు ఆగకపోవడంతో 35 బళ్ళపై తరలిపోతున్న టేకు కలప స్మగ్లింగును సంఘం నాయకత్వం పట్టుకుని స్మగ్లర్లకు దేహశుద్ధి చేసి కలపనంతా స్వాధీనం చేసుకుని గ్రామంలోని పేద కుటుంబాలకు పంచిపెట్టారు. అదే విధంగా నెన్నెల మండలంలోని కుశ్నపల్లి గ్రామ ప్రజలు సంఘం నాయకత్వంలో ఫారెస్టు హౌస్‌లో గల ఫర్నీచర్ అంతటిని స్వాధీనం చేసుకుని 3,500 రూ॥లకు వేలంపెట్టి ఆ డబుగిను గ్రామ సమిష్టి అవసరాలకు వినియోగించడం జరిగింది. గ్రామంలో ఒకవైపు సి.ఆర్.పి.ఎఫ్. క్యాంపు వుండగానే ప్రజలు యీ చర్యకు పూనుకున్నారు.

## కూలీలు, పాలేర్ల పోరాటాలు :

పగలూ రాత్రి అనకుండా ఎండా వానలెదురైనా అక్కెర, ఆపదలెన్నున్నా రెక్కల్ని ముక్కలు చేసుకుంటూ ఆరుగాలం కష్టపడుతూ శ్రమకు తగ్గ ఫలితం లేక కడుపునిండా కూడులేక, దొరల పెత్తనాల క్రింద బాంచె బ్రతుకు బతుకుతూ వుండే పాలేర్లు సంఘాల నాయకత్వంలో సంఘటితమవుతూ ఏటేటా పోరాటాలు సాగిస్తూ విజయాలు సాధించుకుంటూ వస్తున్నారు. ఎట్టి బతుకులు బతుకుతూ తవ్వెడు జొన్నలకు తంగెల్లు అయినా పీకేయడం మానుకుంటూ జీతాల్లో పెరుగుదలల్ని, బట్టలు, చెప్పులు, సెలవుల్ని సాధించుకుంటూ వస్తున్నారు. పాలేర్లే కాకుండా దినసరి కూలీలు సైతం పోరాడుతూ కూలీరేట్లు పెంచుకుంటున్నారు.

వరంగల్ జిల్లా చిట్యాల దళం ఏరియాలోని అనేక గ్రామాలలోని పాలేర్లు సంఘం నాయకత్వంలో సమ్మెలుచేస్తూ సంవత్సరానికిగాను పొందే జీతాల మొత్తాల్లో పెరుగుదలతో పాటు సెలవులు, డ్రెస్సులు, చెప్పులు కూడా సాధించుకున్నారు. వెలిశాల గ్రామంలో పదిరోజులు సమ్మెచేసి సం॥కి 8,000 వున్న జీతాన్ని 9,200 రూ॥లకు పెంచుకున్నారు. ఒడితెల గ్రామంలో పది రోజులు సమ్మెచేసి 7,500 నుండి 8,300 రూ॥లకు పెంచుకున్నారు. లింగాల గ్రామంలో రెండురోజులు సమ్మెచేసి 9,000 నుండి 10,000 రూ॥లకు పెంచుకున్నారు. కాకర్లపెల్లి గ్రామంలో 4 రోజులు సమ్మెచేసి 5,500 నుండి 7,500 రూ॥లకు పెంచుకున్నారు. బాగిర్డిపేటలో 8 రోజులు సమ్మెచేసి 9,500 నుండి 10,000 రూ॥లకు పెంచుకున్నారు. గూడెప్పల్లి గ్రామంలో 5 రోజులు సమ్మెచేసి 8,500 నుండి 9,500 రూ॥లకు పెంచుకున్నారు. మైలారంలో 3 రోజులు సమ్మెచేసి 7,000 నుండి 8,000 రూ॥లకు పెంచుకున్నారు. వెల్లంపల్లిలో 4 రోజులు సమ్మెచేసి 7,500 నుండి 8,500 రూ॥లకు పెంచుకున్నారు. ఘనపురం క్రాస్‌లో 4 రోజులు సమ్మెచేసి 7,000 నుండి 8,000 రూ॥లకు, గుమ్మడవెల్లిలో 4 రోజులు సమ్మెచేసి 8,000 నుండి 9,000 రూ॥లకు పెంచుకున్నారు. అదే విధంగా దుబ్యాల, కొమటిపెల్లి, మొట్లపెల్లి, పోతుగల్లు, వేములపల్లి, మొలకలపెల్లి తదితర గ్రామాలలో 9,000 నుండి 10,000 రూ॥లకు, అలాగే టేకుమట్ల, పంగిడిపల్లి, రాఘవాపూర్, వెంకట్రావ్‌పల్లి, కొత్తపేట గ్రామాలలో 9,500 నుండి 10,000 రూ॥లకు పెంచుకున్నారు. పై గ్రామాలన్నింటిలో జీతాల పెరుగుదలతో పాటు సం॥కి 24 రోజుల సెలవులతో పాటు డ్రెస్సు, చెప్పుల్ని సాధించుకున్నారు. పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురైతే యజమానులు చికిత్స చేయించేలా ఒప్పందాలు జరిగాయి. అలాగే గొర్రెలకాపర్లు తమ జీతాలను యింతకుముందు పొందుతున్న జీతాలపై అదనంగా 1,000 రూ॥లు పెంచుకున్నారు. స్త్రీల దినసరి కూలీ 20 నుండి 25 రూ॥లకు, పురుషులకు 30 నుండి 40 రూ॥లకు పెంచుకున్నారు.

కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలం గుమ్ములాపూర్ గ్రామంలోని 15 మంది పాలేర్లు రెండు రోజులు సమ్మెచేసి 7,500 రూ॥లుగా వున్న జీతాన్ని 8,500 రూ॥లకు పెంచుకున్నారు. కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో 18 మంది పాలేర్లు రెండు రోజులు సమ్మెచేసి 8,300గా వున్నజీతాన్ని 9,500 రూ॥లకు పెంచుకున్నారు.

## పేపరుమిల్లు యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాడి కూలీరేట్లను పెంచుకున్న వెదురు కూలీలు :

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ పేపరుమిల్లు యాజమాన్యానికి వ్యతిరేకంగా ప్రతి ఏడు లాగానే యీ సంవత్సరం (1996) కూడా మంగి ఏరియా కూలీలు సంఘ నాయకత్వంలో పోరాడి కూలీరేట్లను, యితర హక్కుల్ని పెంచుకోగలిగారు. ఆరు

రోజుల పాటు సమ్మె సాగించి 5.75 రూ॥లుగా వున్న కట్బాయి రేటును 7.00 రూ॥లకు పెంచాలని డిమాండుచేసి 6.25 రూ॥లు సాధించుకున్నారు. 2.50గా వున్న డుల్బాయి రేటును 5.00 రూ॥లకు పెంచుకున్నారు. 25 పైసలున్న రీబెండింగ్ రేటును 35 పైసలకు పెంచాలని డిమాండుచేసి 27 పైసలకు పెంచుకోగల్గారు. 30 రూ॥లు వున్న రోడ్డు పనికి 40 రూ॥లు డిమాండుచేసి 35 రూ॥లు సాధించుకున్నారు. అలాగే కట్బాయి మొదటి పేమెంటుకు 6.25 రూ॥లు కాగా నెలనెలకు 25 పైసలు పెంచేలాగా, రేట్లతో పాటు పనిముట్లకోసం, రేషన్ కోసం మార్కెట్టుకు పోయి రావడానికి వాహనాలు సప్లయిచేసేలాగ పనిచేస్తుండే క్రమంలో కూలీలు ప్రమాదాలకు లోనైతే వైద్యసదుపాయాలు, నష్టపరిహారాలు కల్పించేలా ఒప్పందాలు జరిగాయి. గిరిజన ప్రాంతంలోని అడవి సంపదనంతా తరలించుకుపోతున్న మిల్లు యాజమాన్యం కోట్లాది రూపాయల లాభాలను సంపాదించుకుంటుంటే గిరిజనులకు మాత్రం కేవలం చాలీచాలని కూలీడబుగిలు తప్ప మరేమీ మిగలడంలేనందున గిరిజన గ్రామాల అభివృద్ధికిగాను పేపరుమిల్లు యాజమాన్యం అభివృద్ధి ఫండ్ యివ్వాలని డిమాండుచేసి గత సంవత్సరం లక్ష రూ॥లు డిమాండుచేసి తీసుకోగా యీ సంవత్సరం (1996) రెండు లక్షలు డిమాండుచేసి యాజమాన్యాన్ని ఒప్పించగలిగారు.

కూలీలతోనే గాకుండా కూలీలతో పనులు చేయించే కంపెనీ వర్కర్ల చేత కూడా సమ్మె పోరాటం చేయించి జీతభత్యాల పెరుగుదల సాధించడం జరిగింది. ఏరియాలో కూలీలచేత పనులు చేయించే 50 మంది కంపెనీ వర్కర్లు గత 15-20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వారికి పర్మినెంటు లేకపోగా సరిపడు జీతం కూడా చెల్లించడం లేదు. కాగా వర్కర్సనందరిని సంఘటితపర్చి వారం రోజుల పాటు సమ్మెచేయించేసరికి పనులన్నీ కుంటుపడి కూలీలతో పాటు వర్కర్లకు కూడా జీతాలు పెంచేందుకు యాజమాన్యం ఒప్పుకోక తప్పలేదు. నెలకు 1050 రూ॥లుగా వున్న జీతం 1300 రూ॥లకు పెరిగి విజయం సాధించారు.

## కార్మికరంగం

### సింగరేణి డ్రైవర్ల పోరాటం :

ఏళ్ళ తరబడి ఆక్టింగ్ చేస్తున్న డ్రైవర్లను పర్మినెంటు చేయాలని, కంపెనీ యిస్తున్న డ్రెస్సులను కుట్టించుకుంటు న్నందుకు టైలరింగ్ ఛార్జీల క్రింద డ్రెస్సుకు 120 రూ॥ల చొప్పున చెల్లించాలని, సీనియర్ డ్రైవర్లకు సి-గ్రేడ్ యివ్వాలనే డిమాండ్లతో మందమర్రి డివిజన్లోని సింగరేణి కంపెనీ డ్రైవర్లందరూ తమ విధులను బహిష్కరించి 15.3.1996న జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు కొనసాగించారు. నాలుగు రోజుల పాటు విధులను బహిష్కరించడం, రిలే నిరాహారదీక్షలు చేయడంతో మేనేజ్మెంటు తప్పని పరిస్థితుల్లో దిగివచ్చి ఆక్టింగ్ డ్రైవర్లకు ప్రమోషన్ యివ్వడానికి, డ్రెస్సుకు 100 రూ॥లు కుట్టుకూలీ చెల్లించడానికి, కొంతమంది డ్రైవర్లకు సి-గ్రేడ్ యివ్వడానికి అంగీకరించడంతో విజయం సాధించి డ్రైవర్లు తమ పోరాటాన్ని విరమించారు.

గైర్హాజరు లేకుండా అధికోత్పత్తి తీసి ఉత్పత్తి లక్ష్యాన్ని పూరించేవారికి సైకిళ్ళు, వాచ్లు, స్టీలుపాత్రలు, బంగారం, నగదు డబుగిలు తదితర ప్రోత్సాహకాలతో ఆశలు కల్పిస్తూ కార్మికుల శ్రమశక్తిని మరింతగా పిండుకునేందుకు పూనుకుంటూవచ్చిన సింగరేణి యాజమాన్యం అదే పద్ధతిలో 1996 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో గైర్హాజర్ లేకుండా పనిచేసినవారికి 2,000 రూ॥ల చొప్పున నగదు బహుమతినిస్తామని మందమర్రి డివిజన్ మేనేజ్మెంట్ ప్రకటించింది. ఫలితంగా కార్మికులు గైర్హాజర్ లేకుండా గణనీయంగా ఉత్పత్తితీశారు. కాని ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా ఉత్పత్తిని రాబట్టుకున్నాక 2,000 రూ॥ల నగదుకు బదులు తక్కువ రేటు గల డైవింగ్ సెట్లును యిచ్చేందుకు మేనేజ్మెంట్ ప్రయత్నించడంతో 3.9.1996న కె.కె.-2 గని కార్మికులు, 6.9.1996న కె.కె.-2, కె.కె.-5 గనుల కార్మికులు సమ్మె జరిపి మేనేజ్మెంట్ మోసాన్ని తిప్పికొట్టారు.

సైకిల్పై బొగ్గుపెళ్ళలను తీసుకెళ్ళుతున్నాడనే కారణంతో 14.9.1996న మందమర్రిలోని కె.కె.-2 గని కార్మికుడ్ని సి.ఐ.ఎస్.ఎఫ్. పోలీసులు అటకాయించి తీవ్రంగా కొట్టడంతో యీ విషయం తెలిసిన గని కార్మికులంతా వెంటనే తమ విధుల్ని బహిష్కరించి కార్మికుడ్ని కొట్టినందుకు పోలీసులు ముక్కు నేలకు రాసి తప్పయిందని క్షమాపణ చెప్పాలని, గాయపడిన కార్మికునికి మేనేజ్మెంటు చికిత్సచేయించి 3 నెలల వరకు గని పైభాగం (ఉపరితలం)లో సులభమైన పని కల్పించాలని కార్మికులంతా డిమాండ్చేశారు. కార్మికుల ప్రతిఘటనకు భయపడి పోలీసులు క్షమాపణ చెప్పగా, ట్రీట్మెంట్ చేయించి మూడు నెలలు గని ఉపరితలంలో పని కల్పిస్తామని మేనేజ్మెంట్ ఒప్పుకోక తప్పలేదు.

ఏండ్ల తరబడి వివిధ కేటగిరీ పనుల్లో ఆక్టింగ్ చేస్తున్నవారిని పర్మినెంటు చేయాలనే డిమాండుతో 1.6.1996 నుండి నాలుగు రోజుల పాటు సోమగూడెం-3 గని కార్మికులు సమ్మెచేయగా పర్మినెంటు చేయడానికి ఒప్పుకోకుండా ఆక్టింగ్ చేస్తున్న లాడీస్ కార్మికులు జనరల్ మజ్దూర్లుగా మారడానికి 47 మందికి అవకాశం కల్పిస్తామని మేనేజ్మెంటు ఒప్పుకోవడంతో సమ్మె విరమణ జరిగింది.

మేనేజ్మెంట్ సరిపడునంతగా బొగ్గు సప్లయిచేయనందుకు పీస్రేట్ కార్మికులైన కోల్ఫిల్లర్స్ జీతాన్ని కోల్పోతూ వరుసగా నష్టపోతున్నందున ఫాల్బ్యాక్ జీతంగా ఒకటిన్నర టబుగిలు కట్టివ్వాలని 1996 జులై 20 నుండి మూడురోజులు సమ్మె సాగించిన అనంతరం కార్మికుల డిమాండ్ను మేనేజ్మెంట్ ఒప్పుకుంది. ❑

# ఈస్ట్ డివిజన్‌లో పెంపొందుతున్న ప్రజాపోరాటాలు

తూర్పు, విశాఖ జిల్లాలో వైట్ బర్లీ పొగాకును ఐ.టి.సి., జి.పి.ఐ., ఎం.ఎల్, మెట్టపల్లి, మాజేటి మరియు చిన్నచిన్న కంపెనీలు దశాబ్దంపైగా రైతాంగం నుండి కొనుగోలు చేసి అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నాయి. మన పార్టీ నాయకత్వాన ఆ ప్రాంత రైతాంగం గిట్టుబాటు ధరను సాధించుకొనింది. మనదేశ పొగాకు అంతర్జాతీయ ప్రధాన కొనుగోలుదారుడయిన సోవియట్ రష్యా పతనం కావడంతో, వ్యాపారం దెబగితిన్నది. దీన్ని సాకుగా తీసుకుని కంపెనీలు రైతాంగాన్ని నడ్డివిరచి, అప్పుల ఊబిలోకి నెట్టింది. నిరగింధాన్ని ఆసరాగా తీసుకొని, రైతాంగం వద్ద నుండి పొగాకును చిత్తనుసారం కొనుగోలుచేసి, గత ఒప్పందాన్ని తుంగల్లోకి తొక్కాయి. దాంతో రైతాంగం పొగాకు పోరాట కమిటీని ఏర్పరచుకొని బిడ్డింగ్‌ను బంద్ చేసింది. ఒక కేజీ 35 రూ॥లకు పెంచాలని, రవాణాసదుపాయాలు లేని గ్రామాలలో బిడ్డింగు కేంద్రాలని ఏర్పాటు చేయాలని, వంద కేజీల బేలుకు 15శాతం చొప్పున ట్రాన్స్‌పోర్టు చార్జీలను చెల్లించాలనే డిమాండ్లు మేనేజ్‌మెంటు మెడలువంచి పోరాడి సాధించుకున్నారు. తూర్పు, విశాఖలో గత కొన్ని ఏళ్ళుగా పత్తి వ్యాపార పంటను రైతాంగం పండిస్తోంది. అధిక పెట్టుబడులు పెట్టి, కల్తీ మందుల మోసాలను సైతం ఎదుర్కొంటూ, నిరంతరం ప్రకృతితో యుద్ధం చేస్తూ కష్టించే రైతాంగం అమ్మకాలలో షావుకార్ల మోసాలకు గురవుతున్నారు. దళారుల మోసాల్ని ఎండగడుతూ, సంఘాలు గ్రామాలలో విస్తృతంగా పోస్టర్లు, కరపత్రాలు, క్యాంపెయిన్‌ల ద్వారా ప్రచారంచేసి, ఆయా ప్రాంతాలలో ప్రత్తి పోరాట కమిటీలను ఏర్పాటుచేసుకుని, స్థానికంగా వుండే షావుకార్లను చర్చలకు పిలిచి ప్రత్తి కొనుగోలురేట్లను నిర్ణయించుకున్నారు. సబ్‌ప్లాన్ ఏరియాలో నాణ్యతలేని పత్తి 18 రూ॥కు, రాజవొమ్మంగి, కొయ్యూరు, నాతవరం మండలాల్లో 24 నుండి 29 రూ॥లకు పోరాటకమిటీ ప్రజల సమక్షంలో షావుకార్లతో ఒప్పందం చేసుకున్నారు. కోరుకొండ దళం ఏరియాలోని చింతపల్లి, గూడెం మండలాల్లోని లంకపాకల, ఆర్.వి.నగర్, వంగసార, జంగశేర్‌పల్లి సెంటర్లలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కాఫీబోర్డులో పనిచేసే కూలీలు ప్రతి సంవత్సరం ప్రభుత్వంతో పోరాడి కూలీరేట్లు పెంచుకుంటున్నారు. ఈ సంవత్సరం కూడా కూలీరేట్ల పెంపుదల కోసం కాఫీ ప్లాంటేషన్ కండక్టర్సు మరియు కాఫీ కూలీలు తమ డిమాండ్లని పరిష్కరించనిచో సమ్మెచేస్తామని డి.ఎమ్.సి., డివిజనల్ మేనేజర్లకు డిమాండ్ల పత్రాలు సమర్పించారు. ప్రభుత్వం మరియు యూనియన్ మధ్య చర్చల్లో యీ విధంగా ఒప్పందం జరిగింది.

ఒక కిలో కాఫీ పిక్కలు తెంపడానికి గత సంవత్సరం 90 పైసలుగా వున్న కూలీని యీ సంవత్సరం ఒక రూపాయికి, 37.90 రూ॥లుగా వున్న రోజుకూలీని 43.30 రూ॥లకు పెంచుకున్నారు.

గత సంవత్సరం ఒప్పుకున్న యితర డిమాండ్లను అమలుచేస్తానని మేనేజ్‌మెంట్ ఒప్పుకున్నది.

చిత్రకొండ తహసీల్ జనభ గ్రామంలో ఇరవై కుటుంబాలవారు హమాలీపని చేసి జీవనం సాగిస్తున్నారు. వీరు ముఖ్యంగా పడవలు నడిపేవారు. లారీ అంత సరుకును పడవలో వేసుకుని ముగ్గురు మనుషులే సరుకులు తేవాలి. లారీ సరకు సమయానికి రాకపోతే, 3,4 రోజులైనా అక్కడే వుండి సరుకు తేవాలి. దానికి ఒక్కరికి 40 నుండి 45 రూ॥ల రోజుకూలీ యిస్తున్నారు. హమాలీ కూలీలు ‘ఆదివాసీ చాసి మూల్య సంఘ్’ అనే సంఘంగా ఏర్పడి షావుకార్లను నిలదీసి, పడవను నడపడానికి రోజుకు 40 రూ॥లు, బస్తాలు ఒకచోట మోయడానికి 5 నుండి 7 రూ॥లు, రెండవ చోట మోయడానికి 6 నుండి 8 రూ॥లు, దినకూలీ స్త్రీ పురుషులకు సమానంగా 25 రూ॥లు సాధించుకున్నారు.

### ఊరేగింపులు – సభలు :

తరతరాలుగా ఆదివాసులు భూమిపై హక్కు కొరకు పోరాడేక్రమంలో సాధించుకున్న 1/70 చట్టం సక్రమంగా అమలుకావడంలేదు సరికదా, ఆ చట్టాన్ని సవరించాలని తెలుగుదేశం ప్రభుత్వం యోచిస్తోంది. గిరిజన భూముల్ని అన్యాయంగా ఆక్రమించుకున్న గిరిజనేతరులకు న్యాయం చేస్తానంటూ చట్టాన్ని సవరించి గిరిజనులకు అన్యాయం చేయడానికి తలపెడుతుందీ ప్రభుత్వం. దీనికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలతో కూడిన ఒక అఖిలపక్ష కమిటీ ఏర్పడి, ఫిబ్రవరి 24వ తేదీన ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ప్రచారం, వీధి మీటింగులు, చర్చలు వగైరాలు పెద్దయెత్తున జరిగి, ర్యాలీకి తప్పక వేలాదిమంది వస్తారని పోలీసులు అంచనావేసి, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, అధికారులకు ర్యాలీకి సహకరించ వద్దని, నక్సలైట్లు ర్యాలీ వలన బలపడతారని సలహా యివ్వడంతో, అన్ని పార్టీలవాళ్ళు తప్పుకున్నారు. ఒక్క నాయకుడు హాజరు కాలేదు. వాహనాల్ని పంపలేదు. అయినాగాని ప్రజలే చొరవచేసి దాదాపు 1,500 మంది కొయ్యూరులోని అల్లూరి సీతారామరాజు పార్క్ నుండి మండల రెవిన్యూ అధికారి కార్యాలయం వరకు ఊరేగింపుతీసి స్థానిక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ర్యాలీని విఫలంచేయడానికి అన్ని ప్రయత్నాలు చేసినా విఫలం కాకపోవడం, ప్రజల ఓట్లతో ఎన్నిక కాబడ్డ నాయకులు గిరిజనులైవుండి కూడా ఆదివాసీ వ్యతిరేక విధానాలకు కట్టుబడి వున్నారనేది ప్రజానీకం స్పష్టంగా గ్రహించి, వారిపై మరింత కసిని, ఆగ్రహాన్ని కల్గించింది. తమ సమస్యల పరిష్కారానికి మరింతగా సంఘటితమవుతున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా సబ్‌ప్లాన్ ఏరియాలో కాపుసారా వ్యాపారం మద్యనిషేధంకంటే పెచ్చుపెరిగిపోయింది. అధికార్లు, పోలీసుల అండదండలతో సారా తయారుచేయడం,

వ్యాపారం పెరిగిపోయింది. దీన్ని అడ్డుకోబోయిన మిలిటెంట్లపైకి సారాకాసేవాళ్ళు తిరగబడుతుండడంతో, సంఘం నాయకత్వంలో 50 మంది మహిళలు కదిలి బట్టీలను పగులగొట్టి, సారానంతటినీ స్వాధీనం చేసుకుని గ్రామ పెద్ద దృష్టికి తెచ్చినా సమాధానం రాకపోవడంతో, ఆగ్రహించిన మహిళలు 18 కిలోమీటర్ల దూరంలోని మండలకేంద్రానికి 100 మందితో కాలినడకన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం యొక్క సారా నిషేధం ఎంత బూటకమో ఎండగడుతూ శంఖవరం మండలాధికారికి వినతిపత్రం యిచ్చారు. సబ్‌ప్లాన్ ఏరియాలో మన పార్టీ నాయకత్వాన భూపోరాటాలు పెరగడం, ఏలేశ్వరం స్టేషన్‌పై రెయిడ్‌ను సాకుగా తీసుకుని విప్లవోద్యమాన్ని కాలరాచివేయాలని ప్రభుత్వం గ్రామాలపై తీవ్ర నిరగింధాన్ని అమలుజరుపుతూ ప్రజాసంఘ నాయకుల్ని, ప్రజల్ని తీవ్ర చిత్రహింసలకు గురిచేస్తే, యిద్దరు మిలిటెంట్లను చంపివేసి, మరో యిద్దర్ని ఎందుకూ పనికిరాని విధంగా చిత్రహింసలకు గురిచేసింది. 'ప్రజా' ప్రతినిధుల ద్వారా శంఖవరం మండల కేంద్రంలో గ్రామాల్లో నిరగింధ వాతావరణానికి వ్యతిరేకంగా 500 మందితో ర్యాలీ నిర్వహించారు. పోలీసు దాడుల్ని నిలుపుచేయాలనీ, చిత్రహింసలకు బలైన లచ్చన్న, సూరిబాబుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని మండల రెవిన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

విశాఖ జిల్లా ఏజెన్సీ మండలాల్లోని కొయ్యూరు, చింతపల్లి, కె.వీధి, జి.మాడుగుల మండలాల్లో పండించే అపరాల అమ్మకాలు-కొనుగోలు నవంబరు నుండి మొదలై ఫిబ్రవరి నెలల్లో జరుగుతుంది. మార్కెట్ రేటుకు కిలోకు ఒక రూపాయి తగ్గించి వ్యాపారులు కొనుగోలు చేయాలని డిమాండ్ వుంది. అయితే వ్యాపారులు గ్రామానికి ఒక రేటు, సంతకొక రేటు చొప్పున కొనుగోలుచేసి దోపిడీచేస్తున్నారు. 1996-97లో సీజన్ మొత్తంగా ఒకే రేటు అమలవ్వాలనే డిమాండ్ ముందుకొచ్చింది. దీంతోపాటు, తూకాల్లో, కొలతల్లో మోసాలు జరుగుతున్నాయి అని శక్తుల్ని కలుపుకొచ్చే ఉద్దేశ్యంతో స్థానిక కమిటీలు ఏర్పాటుచేసి వాటికి నాయకత్వం వహించేందుకు గూడెం-కొయ్యూరు-చింతపల్లి మండల కమిటీ నిర్మాణం జరిగింది. అపరాల్లో ప్రధానంగా తెలుపు-ఎరుపు గొచ్చుకందుల విషయంలో కేంద్రీకరించిన తీరు గొచ్చు కందుల్లోనే తెలుపు, ఎరుపు రెండు రకాల రేటు అనే తేడా లేకుండా నాలుగు కిలోల కుంచానికి 65 రూ॥లు డిమాండుచేశారు. మీటింగ్‌లు, ర్యాలీలు, కరపత్రాలు, పోస్టర్ల ద్వారా పోరాట ప్రచారం జరిగింది. సరైన గిట్టుబాటు ధరలు కల్పించాలని మండల సెంటర్ జి.కె. వీధిలో ర్యాలీ నిర్వహించి మండల అధికారులకు మెమొరాండాలు యిచ్చారు. స్థానిక సభలు జరిగాయి. గత సం॥ తుఫాను తాకిడికి కోనసీమలో మొత్తం గ్రామాలన్నీ నేలమట్టమయ్యాయి. ప్రజలు కూడు గూడు గుడ్డలకు దూరమై విలవిలలాడిపోయారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయం స్వాహాచేసే దళారుల జేబులకే సరిపోలేదు. వరదబాధితుల సహాయం కొరకు వసూలుచేస్తుంటే మన కార్యకర్తలపై నిరగింధం ఎక్కువ చేశారు. వివిధ రూపాలలో 35 క్వింటాళ్ళ బియ్యాన్ని తాళ్ళరేవు మండలంలో 1,300 కుటుంబాలకు, ఎంజారం, పెదగోపిలంక, కాలనీ, చినగోపిలంక, పిల్లింక, కాకినాడ పుటమొగ (మహాలక్ష్మీనగర్) మున్నగు గ్రామాలలో కుటుంబానికి పది కిలోల చొప్పున పంపకాలు చేశారు. పది వేల రూ॥లకు దుప్పట్లు, చీరలు కొనుగోలుచేసి, మన సంఘ నాయకులే స్వయంగా యానాం అవతల యింజిరం ఎర్రగుంటపాలెం, పక్షిపాలెం గ్రామాలలోని 350 కుటుంబాలకు ఒక్కొక్క దుప్పటి, చీరెను అందజేశారు. స్థానిక రాజకీయాల కారణంగా రెడ్ల ఆధిపత్యం వుండడంచే దళిత కుటుంబాలకు ఏ ఒక్కరికీ సహాయం అందలేదు. మనం అడ్డంకుల్ని అధిగమించి దళిత కుటుంబాలకు సహాయంచేయడం తోనూ, మన పార్టీ రాకకోసం వాళ్ళు ఎదురుచూస్తున్నట్లు ఉత్సాహంగా చెప్పారు. ఈ రకంగా ప్రకృతి వైపరీత్యాలలో బాధలకు గురైన ప్రజానీకాన్ని, పార్టీ నాయకత్వంలో పోరాడే ప్రాంత ప్రజల నుండి సౌహార్ద్రపూర్వక సహాయం అందించే క్రమంలో ప్రజలు పాలవర్గ పార్టీల ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక స్వభావాల్ని మరింతగా అర్థంచేసుకోవడమేగాక తీవ్ర నిరగింధంలో కూడా మన పార్టీ ప్రజలపట్ల ఎంత బాధ్యతగా వుందో అర్థంచేసుకునేందుకు వీలుంటుంది.

## దేహశుద్ధులు, ఖతంలు :

దోమాడుగుల మండలం లోవసింగ్ పంచాయితీ ఎర్రగుప్ప గ్రామంలోని వండలం చిట్టిబాబు రెండు సం॥ల క్రితం తన యింటిలో జరిగిన దొంగతనంను దళం దృష్టికి తీసుకొచ్చి, ఆ ఊరివాళ్ళపైనే పంచాయితీ చేయమని చెప్పడంతో, దళం ఆ గ్రామానికి వెళ్ళింది. వాడు జి. మాడుగుల పోలీసు స్టేషన్‌కెళ్ళి చెప్పి, లోవసింగ్, ఎర్రగుప్ప నడుమ గల రోడ్డుకు యిరువైపులా వున్న గుట్టల్లో పోలీసులతో మాటువేయించి, సెంట్రీగా చెట్టుపైన, దళంకోసం సెంట్రీగా మరో ఇన్‌ఫార్మర్‌ను వుంచి గ్రామంలోని దళం దగ్గరకు వచ్చాడు. ఇంతసేపు ఎక్కడికి వెళ్ళావని దళం ప్రశ్నించినా గట్టిగా బుకాయించాడు. పోలీసులు మాటువేసిన మధ్య నుండి దళం వెళ్ళినా, పోలీసుల మధ్య సమన్వయ లోపంతో దళం సురక్షితంగా తప్పుకున్నది. చిట్టిబాబు ద్రోహం ప్రజల నుండి కూడా సమాచారం తెలుసుకున్న తర్వాత ప్రజలముందు బయటపెట్టి, వాడికి సహకరించిన తండ్రికి కూడా దేహశుద్ధి చేసి, చిట్టిబాబును దళం ఖతంచేసింది. గూడెం మండల వంచుల పంచాయితీ మురగాడపల్లి గ్రామంలో మాబడి ఉపాధ్యాయునిగా ఒక సం॥ కాలం నుండి పనిచేస్తూ మొదట్లో పిల్లలకు చదువు బాగా చెప్పి మంచి పేరు తెచ్చుకుని, తర్వాత పిల్లలకిచ్చే బియ్యం, పప్పులు తింటూ మహిళలతో అక్రమ సంబంధాలేర్పర్చుకుని, ప్రశ్నించిన వారిని పోలీసులకు పట్టిస్తానని బెదిరిస్తూ, దళం యొక్క ఆనుపానులు పోలీసులకు చేరవేస్తున్న వాడిని చంపి ప్రజలు పీడ వదిలించుకున్నారు.

గూడెం మండలం కొడిసింగి గ్రామంలో సంఘ నాయకులైన కోమయ్య, సత్తిబాబులు పార్టీకి నమ్మకం కలిగించి దళాన్ని చంపాలనే ఉద్దేశ్యంతో ఊరిలో పోలీసులు లేరని, మేము

సెంట్రీచేస్తామని నమ్మకంగా ఊరి మధ్య యింట్లో సమావేశం ఏర్పాటు చేయబోతే, దళం ఊరి అంచున గల యింట్లోనే సమావేశం వేసింది. దాంతో వాళ్ళ పథకం దెబగితినిందని, దళ కమాండర్‌ను, డిప్యూటీని కనీసం వాళ్ళింటికి రమ్మని బలవంతం చేశారు. ఇంతలో సెంట్రీ పోలీసుల్ని చూసి దళాన్ని అలెర్టుచేయగా, దళం క్షేమంగా తప్పుకుంది. తర్వాత ఆ యిద్దరు ఇన్‌ఫార్మర్‌లను ప్రజలముందు పంచాయితీ చేసి, దేహశుద్ధిచేసింది.

ఒరిస్సా రాష్ట్రంలో చిత్రకొండ తహసిల్ జనభా గ్రామ పరిసరాల్లో ప్రజల్ని బెదిరించి, కొట్టి దారుల్లో తిరిగేవారి డబుగిలు, బంగారాన్ని దోచుకోవడం, పదిమంది ముఠాగా ఏర్పడి గ్రామాలపై పడి దాడులుచేసి మేకలు, కోళ్ళు, డబుగిలు దోచుకోవడం, బెంగాల్ నుండి వచ్చి చేపలుపట్టేవాళ్ళ వద్ద వలలను దొంగతనం చేసి, అమ్ముకోవడం చేసేవాళ్ళు. ఆ ముఠా నాయకులైన నర్సింగ్, ఆనంద్‌లు యిద్దరు అన్నదమ్ములు. ఆనంద్‌ను ఒకసారి దేహశుద్ధిచేసి, దొంగతనాలు మానమని హెచ్చరించినా దళాన్ని పట్టించేందుకు వీళ్ళిద్దరు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో వీళ్ళిద్దర్ని ప్రజలముందు విచారించి దళం దేహశుద్ధి చేసింది.

ఈస్ట్‌లో భూపోరాటాలు పెద్దయెత్తున సాగడంతో భూస్వాములు గూడా సంఘటితమై పోలీసు అధికారులకు డబుగిలిచ్చి గ్రామాలపై దాడులు చేయించడం పెరిగింది. పత్తిపాడు మండలంలో ప్రధానంగా భూస్వాములు సంఘం ఏర్పాటుచేసుకుని పోలీసు క్యాంపు పెట్టుకుని సంఘ నాయకత్వంను దెబగితీయటానికి పోలీసులు, భూస్వాములు ఉమ్మడిగా పథకాలు వేసి గోకవరంలో సంఘం ప్రెసిడెంటు నాగోజీ ముసలయ్యను, గూడెం ముసలయ్యను హత్యలుచేశారు. నిరగింధానికి కారకులైన భూస్వాములను దళం, 32 మంది మిలిటెంట్లు కలిసి మూడు బ్యాచ్‌లుగా ఏర్పడి పెద్దపాలెం గ్రామంలో తీవ్రంగా దేహశుద్ధిచేసి కేసుల చుట్టూ త్రిప్పినందుకు లక్ష రూ॥ల జరిమానా విధించారు. వందలాదిమంది సమక్షంలో ఖాళీచేసిన పోలీసుక్యాంపును పేల్చివేసింది. దీంతో భూస్వాములు దూకుడుగా ముందుకు రావడం ఆగిపోయింది.

## కాపుసారా, కల్లు వ్యతిరేక పోరాటం :

ఆంధ్రలో సారా నిషేధం కొనసాగుతున్న కారణంగా కోరుకొండ సంత పరిసర ప్రాంత గ్రామాల్లో కాపుసారా అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రజలు సారాకు బానిసలై గ్రామంలో తగాదాలు అధికం కాసాగాయి. ఒరిస్సా రాష్ట్రం సరిహద్దు గ్రామాలైన సరిమగూడ, భీమారం, మల్లగూడల్లో కాపుసారా పెద్దయెత్తున తయారుచేస్తూ ఆంధ్ర సరిహద్దు గ్రామాలకు కావిళ్ళలో మోసుకొచ్చి అమ్ముతున్నవారిని ఎన్నిసార్లు హెచ్చరించినా మానకపోవడంతో పరిసర గ్రామాల సంఘాల్ని దొండలగొంది గ్రామంలో సమావేశపర్చి, పది సారా కావిళ్ళను ధ్వంసంచేసి సారాకాసేవాళ్ళలో ముఖ్యమైనవారిని దేహశుద్ధిచేసి హెచ్చరించారు. జనభాలో షావుకార్లు మల్కనగిరి జిల్లా నుండి యిప్పపువ్వు, బెల్లం, అమ్మోనియా లారీలు లారీలు తెప్పించి అమ్మకాలు కొనసాగించి, సారా వ్యాపారం విపరీతంగా పెరగడానికి కారణమైనారు. దాంతో వాళ్ళని ప్రజలలో పంచాయితీ జరిపి, అమ్మకాల్ని బంద్ చేయించారు. చిత్రకొండ తహసిల్ బొంగురుపాడులో 20 బిందెల పులుపును ప్రజలు పగులగొట్టారు. చిత్రకొండలో కాపుసారా ఒక కుటీర పరిశ్రమగా కొనసాగుతోంది. వారానికి కనీసం మూడు లారీల యిప్పపువ్వు సారాకు ఉపయోగిస్తున్నారు. తయారైన సారా చిత్రకొండలో అమ్మడమేగాక చుట్టుపట్ల గ్రామాలలో సప్లయి చేయడం, ఆంధ్రకు విపరీతంగా స్మగ్లింగ్ చేస్తున్నారు. పోలీసులు, అధికారులు లంచాలు మింగి యీ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా వ్యాపారులను హెచ్చరిస్తూ, సారా వలన కలిగే అనర్థాలను వివరిస్తూ సారా తాగడం మానుకోమని చెబుతూ కరపత్రాలు, బ్యానర్లు, పోస్టర్లు వేస్తూ ప్రచారం జరిగింది. కొండల్లో సహజ అడవుల్లోని జీలుగు చెట్ల నుండి దొరికే కల్లు తాగడంతో వచ్చే కష్టనష్టాలు తీవ్రరూపం దాల్చాయి. విశాఖ జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని కునుకుర్రు అనే గ్రామంలో చెట్ల విషయంలో కల్లుదొంగతనం చేస్తున్నారనే గొడవ మొదలై తలలు పగులగొట్టు కోవడం, ఒకరి మెదడుకు దెబగి తగలడం, కన్నవరంలో చెట్ల వద్దనే వచ్చిన గొడవల్లో కల్లు పంచుకునే విషయంలో తగువు మొదలై వింటిబద్దలు దింపుకోవడంతో ప్రాణాపాయ స్థితి ఏర్పడడం, యిలా అనేక అనర్థాల కారణంగా జీలుగుచెట్లు నరికివేయాలని అన్నవరం, గార్లమెట్ట, కన్నవరం గ్రామ మహిళలు సిద్ధమయ్యారు. ఇప్పుడు నరికినా సం॥ తర్వాత మళ్ళీ వస్తుంది కాబట్టి, యిలా కాకుండా జీలుగుకల్లు మాన్పించే పద్ధతుల్లో రైతాంగాన్ని చైతన్యపరుస్తూనే యీ పని చేయాలని నిర్ణయించుకుని చెట్లని నరికివేశారు.

## నిర్బంధం - ప్రతిఘటన - బంద్‌లు :

విశాఖ జిల్లా గూడెం మండలం గొందుపల్లి గ్రామంలో మాజీ దళసభ్యుడు యిచ్చిన సమాచారంతో ముగ్గురు సంఘ నాయకుల్ని అరెస్టుచేసి బెదిరించి తప్పుడు కేసులు పెట్టి ఐదువేల రూ॥లు లంచం తీసుకుని వదిలిపెట్టారు. అదే విధంగా ఆదివాసీ విప్లవ మహిళాసంఘం నాయకులైన సన్యాసక్క, సుభద్రక్క, సత్యవతి, కాసులమ్మలను యాంటీ నక్సలైట్ స్క్వాడ్ పోలీసులు అరెస్టుచేసి తీసుకెళుతుంటే ప్రజలందరూ నిలదీశారు. పోలీసులు వారిని తరిమేయడంతో, పోలీసులకంటే ముందుగా స్టేషన్‌కు వెళ్ళి సి.ఐ.ని నిలదీశారు. తమ నాయకుల్ని వదిలేంత వరకు ధర్నాచేశారు. ప్రజల నిరసనకు తలొగ్గి ఏ కేసులు లేకుండానే వాళ్ళని వదిలివేశారు.

ఏరియాలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న విప్లవోద్యమాన్ని అణచివేసేందుకు గెరిల్లాజోన్ నిర్మాణం జరగకుండా అడ్డుకొనేందుకు పాలకవర్గాలు, ప్రభుత్వం రాక్షస నిరగింధాన్ని గ్రామ ప్రాంతాలలో అమలుచేస్తున్నాడు. దళాన్ని, సంఘ నాయకుల్ని, కార్యకర్తల్ని, సానుభూతిపరుల్ని, సాధారణ ప్రజల్ని,

*(తరువాయి 38వ పేజీలో)*

# పోలీసు నిర్బంధాన్ని పోరాటం ద్వారా ప్రతిఘటించి తమ నాయకుడ్ని రక్షించుకున్న సింగరేణి కార్మికవర్గం

సింగరేణి పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీరాంపూర్ డివిజన్‌లో సికాస ఆర్గనైజర్ (పి.ఆర్.) అయిన కామ్రేడ్ దుర్గం స్వామి (రమేష్)ని పోలీసులు అరెస్టుచేసి చిత్రహింసలు పెడుతూ ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చిచంపే ప్రమాదాన్ని శంకించిన కార్మికులు తమ నాయకుడ్ని ప్రాణాలతో రక్షించుకునేందుకు నిరవధిక సమ్మెలు, బంద్‌లు సాగించి కోర్టుకు అప్పగించేలా చేసి ప్రాణాలతో రక్షించుకున్నారు.

కొన్ని నెలలక్రితం వరకు శ్రీరాంపూర్‌లోనే సింగరేణి గని కార్మికుడిగా పనిచేసిన కామ్రేడ్ స్వామి పూర్తికాలం కార్యకర్తగా కార్మికుల్ని ఆర్గనైజ్ చేసేందుకు ఉద్యోగాన్ని వదులుకుని, భార్యాపిల్లల్ని వదులుకుని కార్మికుల్లో పనిచేస్తూరాగా **10.3.'97**న సాయంత్రం **7** గంటల ప్రాంతంలో శ్రీరాంపూర్ ఆర్.కె.-**6** ప్రాంతంలోని ఉదయ్‌నగర్‌లో దారివెంట నడుచుకుంటూ పోతున్న స్వామిపై పోలీసులు దాడిచేసి పట్టుకుని స్వామి దగ్గరి రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వెంటనే కామ్రేడ్ స్వామి అరుస్తూ నినాదాలివ్వడంతో అరెస్టువిషయం అక్కడి జనాలకు అర్థమై జనం గుమికూడగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసి స్వామిని కొట్టుకుంటూ ఆటోలో వేసుకుని వెళ్ళిపోయారు.

నాలుగు నెలల క్రితమే అదే డివిజన్‌లో తమ తోటి గనికార్మికులైన కామ్రేడ్స్ కొప్పుల రవి, దాడి శ్రీనివాస్‌లను అరెస్టుచేసి హింసించి తప్పించుకుపోయారని ప్రచారంచేసి ఎదురు కాల్పుల పేరుతో శ్రీరాంపూర్‌లోనే కాల్చిచంపిన ఘోర దురంతం యింకా తమ మనస్సుల్లో కదలాడుతున్న పరిస్థితుల్లోనే కా॥ స్వామిని పోలీసులు అరెస్టుచేసి తీసుకెళ్ళడం, అతను పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నవాడై వుండడంతో కా॥ స్వామిని ఎదురుకాల్పుల పేర కాల్చిచంపుతారనే భయంతో తమ నాయకుడ్ని ప్రాణాలతో కాపాడుకోవాలనే తపనతో వెంటనే పత్రికా విలేకర్ల దగ్గరకు పరుగెత్తి స్వామి అరెస్టు వార్తను తెలియపర్చారు. అలాగే స్థానిక రాజకీయ నాయకులకు తెలియపర్చి స్వామి ప్రాణాలకు హాని జరక్కుండా చూడాలని కోరారు. తెల్లవారేసరికల్లా స్వామి అరెస్టువార్త డివిజన్ వ్యాప్తంగా పాకిపోయింది. ఉదయానికల్లా దినపత్రికల్లో వార్తలు వచ్చాయి. మరొకవైపు తమ నాయకుడ్ని కాపాడుకునేందుకుగాను కా॥ స్వామిని వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో పోలీసు చర్యను నిరసిస్తూ **11**న ఉదయం మొదటి షిఫ్ట్ నుండి శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఆర్.కె.-**7**, ఎస్.ఆర్.పి.-**1**, ఎస్.ఆర్.పి.-**3**, ఎస్.ఆర్.పి.-**3**ఏ గనుల కార్మికులు విధులను బహిష్కరిస్తూ సమ్మెను ప్రారంభించారు. మరొకవైపు కా॥ స్వామిని వెంటనే కోర్టుకు హాజరుపర్చాలనే డిమాండ్‌తో రామకృష్ణాపూర్‌లోని విప్లవ ప్రజానీకం స్వతహాగా చొరవతో పూనుకోగా **11**వ తేదీన రామకృష్ణాపూర్ బంద్ జరిగింది. పట్టణంలోని వ్యాపారసంస్థలన్నీ బంద్ పాటించాయి. ప్రజల, కార్మికుల ఒత్తిడి మేరకు స్థానిక రాజకీయ నాయకులు స్వామి గురించి పోలీసుల్ని తెలుసుకోగా స్వామిని మేము అసలు అరెస్టే చేయలేదని పోలీసులు బుకాయించారు. అదే విషయాన్ని పోలీసు అధికారులు పత్రికా ముఖంగా ప్రకటించారు. కా॥ స్వామిని వెంటనే కోర్టుకు హాజరుపర్చాలని మరొకవైపు రాష్ట్ర పౌరహక్కుల సంఘంవారు, స్థానిక విప్లవ సంస్థలవారు డిమాండుచేయగా యింకొకవైపు ప్రజల ఒత్తిడిని తట్టుకోలేని వివిధ బూర్జువాపార్టీల నాయకుల బృందం **12**వ తేదీనాడు ముఖ్యమంత్రిని, హోమ్‌మంత్రిని కలుసుకుని స్వామిని కోర్టుకు హాజరుపర్చాలని విజ్ఞప్తిచేశారు. మరొకవైపు **13**వ తేదీనాటికి కార్మికుల నిరవధిక సమ్మె ఐదు గనులకు విస్తరించింది. కాగా కా॥ స్వామిని కోర్టుకు హాజరుపర్చకపోగా మరో ఐదుగురు కార్మికుల్ని అరెస్టుచేశారు. ఈ పరిస్థితుల్లో మరొకవైపు కా॥ స్వామి అరెస్టును ఖండిస్తూ, వెంటనే కోర్టుకు హాజరుపర్చాలని డిమాండు చేస్తూ పోలీసుచర్యల్ని నిరసిస్తూ పీపుల్స్‌వార్ పార్టీ సింగరేణి బెల్ట్ కమిటీ, వికాస, సికాస, మహిళా విముక్తి సంఘం, ఆర్.వై.ఎల్., మరియు ఆర్.ఎస్.యు.లు మార్చి **15**న సింగరేణి పారిశ్రామిక ప్రాంత బంద్‌కు సంయుక్తంగా పిలుపునిచ్చాయి. **15** నాటికి స్వామిని కోర్టులో హాజరుపర్చకపోతే సింగరేణివ్యాప్తంగా అన్ని గనుల్లోనూ నిరవధిక సమ్మెను సాగించకతప్పదని హెచ్చరించడం జరిగింది. విప్లవసంస్థల పిలుపుమేరకు బెల్లంపల్లి రీజియన్‌లోని శ్రీరాంపూర్, మంచిర్యాల, రామకృష్ణాపూర్, మందమర్రి, బెల్లంపల్లి, మాదారం, గోలేటి ప్రాంతాల్లో బంద్ జరిగింది. కాసిపేట గని కార్మికులు తమ విధులను సైతం బహిష్కరించి బంద్‌లో పాల్గొన్నారు. బంద్ విజయవంతంకాగా, బెల్లంపల్లి, మాదారం, గోలేటి, రెబగిన ప్రాంతాలలో పోలీసులు జోక్యం చేసుకుని వ్యాపారస్తులను బెదిరిస్తూ బలవంతంగా దుకాణాలను తెరిపించేందుకు పూనుకున్నారు. స్వామిని ఎన్‌కౌంటర్‌పేర కాల్చిచంపితే తీవ్ర పరిణామాలు ఏర్పడ వచ్చునని స్థానిక రాజకీయ నాయకులు ప్రభుత్వంముందు తమ ఆందోళన వెలిబుచ్చారు. వెంటనే కోర్టుకు హాజరుపర్చకపోతే **15**వ తేదీ తర్వాత యితర ప్రాంతాలకు సమ్మె విస్తరించగలదనే భయం సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడింది. కా॥ స్వామిని బెల్లంపల్లి పోలీసుస్టేషన్‌లో చిత్రహింసలు పెడుతూ మేము అరెస్టుచేయలేదని బుకాయిస్తున్న పోలీసులు యీ పరిస్థితులరీత్యా కా॥ స్వామిని కోర్టుకు హాజరుపర్చక తప్పలేదు. **14**వ తేదీనాడే అరెస్టుచేశామనే పేరుతో **15**న స్వామిని కోర్టుకు హాజరుపర్చారు.

పోరాటం ద్వారా పోలీసు నిరగింధాన్ని కుట్రల్ని తిప్పికొడుతూ ఐదు రోజుల పాటు నిరవధిక సమ్మె సాగించి తమ నాయకుడ్ని కాపాడుకుని సింగరేణి కార్మికులు విజయం సాధించారు. అందుకు కార్మికవర్గానికి సికాస విప్లవ జేజేలు పలికింది. ❑

# బ్రిటన్‌లో ఎన్నికలు – విప్లవకర కార్మికవర్గ పార్టీ నిర్మాణావశ్యకత

1997 మే 2న బ్రిటీషు ప్రజలు గత 18 సం॥లుగా అధికారంలో వున్న కన్సర్వేటివ్ పార్టీని అధికారంలోంచి దింపి సోకాల్డ్ 'న్యూ లేబర్' ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీతో అధికారంలోకి తీసుకువచ్చారు. బ్రిటీషు పార్లమెంటులో వున్న మొత్తం 659 సీట్లలో 419 సీట్లను అంటే 179 సీట్ల మెజారిటీని యీ పార్టీ సంపాదించింది. కన్సర్వేటివ్ పార్టీ యింతకుముందు వున్న 175 సీట్లను పోగొట్టుకుని కేవలం 166 సీట్లను సంపాదించగలిగింది. ఇది 1830 నుండి ఆ పార్టీ ఎదుర్కొన్న ఘోరమైన ఓటమిగా పేర్కొనవచ్చు. మొదటిసారిగా, మూడవ పార్టీ అయిన లిబరల్ డెమోక్రాట్స్ 45 సీట్లను సంపాదించి తన సంఖ్యను రెండింతలు చేసుకుంది. ఐరిష్ రిపబ్లికన్ పార్టీ రాజకీయ విభాగమైన సియూన్‌ఫైన్ దక్షిణ ఐర్లండు నుంచి రెండు సీట్లను గెల్చుకుంది. అయితే వీరు ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ హాజరుకారు. ఈ ఫలితాలు లేబర్‌పార్టీకి వున్న మద్దత్తుకంటే ఎక్కువగా కన్సర్వేటివ్ పార్టీ పట్ల పేర్కొన్న నిరాశా నిస్పృహలను సూచిస్తున్నాయి. 1992 ఎన్నికల్లోకంటే 30 లక్షల ఓట్లు తగ్గడాన్నిబట్టి యిది తెలుస్తోంది. ఈ రెండు పార్టీల వ్యవస్థలో కన్సర్వేటివ్ పార్టీ పట్ల ప్రజలలో పేరుకునివున్న అసంతృప్తి లేబర్‌పార్టీకి ఘనవిజయాన్ని సాధించిపెట్టింది.

## సంక్షోభం : థాచరిజం యొక్క ఫలితం

స్వచ్ఛమైన ప్రభుత్వాన్నందిస్తానని మార్గరెట్ థాచర్ వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చింది. కాని ఆమె అధికారంలో కేంద్రం బలోపేతమై స్థానిక పాలనా సంస్థలకు ప్రాముఖ్యతనివ్వకపోవడం, గ్రేటర్ లండన్ కౌన్సిల్ రద్దుచేయడం, పార్లమెంటుకి బాధ్యత వహించని ప్రైవేటు వ్యక్తులు లేదా అర్ధ–స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలకు అధికారాన్ని పంచడం జరిగింది. 50 పెద్ద వ్యాపార సంస్థలను ప్రైవేటైజ్ చేయడంవల్ల పది లక్షల మంది ఉద్యోగులు వీధులపాలయ్యారు.

జాతీయాదాయంలో 40 శాతంగా వున్న అట్టడుగు ప్రజానీకం యొక్క వాటా 23 శాతం నుండి 17 శాతానికి పడిపోగా పై 20 శాతం ఉన్నతవర్గాల వాటా 37 శాతం నుండి 44 శాతానికి పెరిగింది. పై వర్గానికి చెందినవారి ఆదాయపు పన్నును 83 శాతం నుంచి కేవలం 30 శాతానికి తగ్గించింది. దీంతో జనాభాలోని 10 శాతానికి చెందిన ఆదాయం 1979 కన్నా 60 శాతం పెరిగింది.

ఈనాడు బ్రిటన్‌లోని మిలియనీర్ల సంఖ్య (మిలియనీర్ అంటే 10 లక్షల పౌండ్ల కంటే ఎక్కువ వున్న శ్రీమంతులు) ఒక లక్ష కాగా, అది వారానికి 200 చొప్పున పెరుగుతున్నది. కాని మరోవైపు గ్రేట్ డిప్రెషన్ నాటి నుండి ఎన్నడూ లేనంతగా దారిద్ర్యం పెరిగిపోతున్నది. మూడు వంతుల జనాభా అపరిశుభ్రమైన పరిస్థితులలో క్రిక్కిరిసి నివసిస్తున్నారు. తీవ్రమైన నిరుద్యోగం, ఆదాయ భద్రత లేకపోవడం లాంటి సమస్యలతో సతమతమవు తున్నారు. హాలన్‌షెఫెల్డ్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం ప్రస్తుత నిరుద్యోగ రేటు వారు చెప్పున్నట్లుగా 7 శాతం కాక 14.2 శాతం. పారిశ్రామిక కేంద్రమైన ఇంగ్లాండులో పురుష నిరుద్యోగులు 30% వరకు వున్నారు. ఉద్యోగ భద్రత క్షీణించిపోతున్నది. క్షయ, న్యూమోనియా, రికెట్స్, అతిసార వ్యాధి లాంటి రోగాలు తిరిగి ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ఒకప్పుడు బ్రిటన్ ఎంతో గర్వంగా చెప్పుకునే జాతీయ ఆరోగ్య పరిస్థితి ఎంత హీనస్థితిలో వుందంటే, ఒక మామూలు హెర్నియా ఆపరేషన్ చేయించుకోవాలంటే ఒక పేషెంటు కనీసం రెండు సం॥లు వేచిచూడాలి. బ్రిటీషు స్కూళ్ళ విద్యాప్రమాణాలు యూరప్‌లోని అన్ని దేశాల్లోకంటే హీనంగా వున్నాయి.

---

(ఈస్ట్‌లో పోరాటాలు ...... : *36వ పేజీ తరువాయి*)

మహిళల్ని, చివరకు పిల్లల్ని సైతం దారుణ హింసలకు గురిచేస్తున్నారు, చంపుతున్నారు. ఒక యుద్ధ వాతావరణం మన పోరాట ప్రాంతమంతా అలుముకునివుంది. శత్రువుయొక్క ఎత్తుగడలు, దాడులకు ప్రతి ఎత్తుగడలు వేస్తూనే, ఎన్‌కౌంటర్ల మధ్యనే అనేక నిరసన చర్యలకు ప్రతిఘటన చర్యలకు ప్రజలు సిద్ధమవుతున్నారు.

ఈస్ట్‌లో రాయిపల్లిలో ప్రత్తిరైతుల సమస్యలపై చర్చిస్తున్న దళాన్ని ANS కిరాతకులు దాడిచేయగా, యిద్దరు కామ్రేడ్స్, ఒక గ్రామ మహిళ మృతిచెందిన దానికి నిరసనగా ఎమ్.ఎల్ కంపెనీకి చెందిన ఒక పొగాకు గోడౌన్, రెండు లారీలను భస్మంచేయగా 14 లక్షల రూ॥ల నష్టం జరిగింది. తాండవ రిజర్వాయర్‌కు చెందిన ఇంజనీరు ఆఫీసును, ఒక మార్‌ఫోన్‌ను, ఒక ఆర్టీసి బస్సును మిలిటెంట్ల సహాయంతో దళం తగులబెట్టింది. చోద్యంలో కో–ఆప రేటివ్ బ్యాంకును తగులబెట్టడంతో 75 లక్షల విలువైన బాండ్లు తగులబడ్డాయి. నవంబరు 24న ఎల్లవరం దళంపై ANS పోలీసులు దాడిచేయగా యిద్దరు కామ్రేడ్స్ అమరులైనారు. రైతాంగ సమస్యలపై కేంద్రీకరించిన దళాన్ని దొంగచాటుగా కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్ కథ అల్లాడు. దీనికి నిరసనగా డివిజన్‌వ్యాపిత బంద్ డిసెంబరు 10న జరిగింది. అన్ని సెక్షన్ల ప్రజల నుండి పూర్తి మద్దత్తు వచ్చింది. మొత్తం డివిజన్ అంతా సంపూర్ణంగా బంద్ జరిగింది. ❑

ఇన్నేళ్ళ థాచర్ పరిపాలన బడా ద్రవ్య పెట్టుబడాదారుల, చట్టావ్యాపారుల ముఠాలను, సాంఘిక పరాన్నభుక్కులను తయారుచేసి మరోవైపు పెద్దసంఖ్యలో ప్రజలను అధికమైన కష్టనష్టాలకు గురిచేసింది. నిరుద్యోగ పెరుగుదల, తీవ్ర రూపం దాల్చిన అసమానతలు, క్షీణిస్తున్న విద్యావ్యవస్థ, పూర్తిగా భ్రష్టుపట్టిపోయిన ఆర్థిక, బ్యాంకింగ్ వ్యవస్థలు, విస్తృతంగా అదుపుచేయబడి కేంద్రీకృతమై వున్న కార్పొరేట్ మీడియా వీటన్నింటితో బ్రిటీషు సమాజం కృశించిపోతున్నది. టోరీలు (కన్సర్వేటివ్)లు ప్రాతినిధ్యం వహించే పాలకవర్గాల పరిపాలనా ఫలితమే నేడు లక్షలకొద్దీ అడుక్కునేవాళ్ళు, దిక్కూదివాణం లేనివాళ్ళు, నిరాశ్రితులు పెరిగిపోవడం. ఈనాడు ఎన్నికల్లో టోరీలు ఓడిపోవడానికి వారి పరిపాలన పట్ల ప్రజల్లో రగిలిన తీవ్ర అసంతృప్తే కారణం.

18 సం॥ల నుంచి ఎదురులేని అధికారాన్ని కొనసాగిస్తున్న కన్సర్వేటివ్ పార్టీ కార్మికసంఘాల్ని అణచివేసి థాచరిజాన్ని ప్రవేశపెట్టగలిగానని విర్రవీగుతూ అమెరికా ఆర్థిక, విదేశీ పాలసీలకు ఒక సాధనంగా తయారై, విపరీతమైన సంపదతో తులతూగుతూ దిగజారిపోయి పరిపాలించే సత్తువను కోల్పోయింది. బ్రిటన్‌లోని అనేక కీలకరంగాలలోని ద్రవ్య, పారిశ్రామిక పెట్టుబడుల్లో అత్యధిక శాతాన్ని విదేశీ కార్పొరేషన్లు మింగేశాయి. లండన్ బ్రిడ్జిని అమెరికాకు అమ్మివేస్తుండడాన్ని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. బ్రిటీషు పెట్టుబడిదారీ విధానానికి సంకేతంగా వున్న రోల్స్‌రాయిస్ యిప్పుడు జర్మన్ బి.ఎమ్.డబ్ల్యు. అధీనంలో వుంది.

టోరీల్లోని అనేకమంది ఉన్నత పదవుల్లో వున్న నాయకులు అనేక లైంగిక, ద్రవ్య కుంభకోణాల్లో పట్టుబడ్డారు. ఇద్దరు పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో ప్రశ్నలు అడగడానికి ఒక అరబ్ షేక్ దగ్గర డబుగి తీసుకున్నారు. వీటన్నింటితోపాటు టోరీ ఎమ్.పీ.లు యూరోపియన్ యూనియన్ పట్ల తమ వైఖరిని గురించి బహిరంగంగానే కీచులాడుకుంటున్నారు. యూరప్‌లో మరింతగా సమైక్యమైన (ఎయిర్‌బస్, షెల్ లాంటివి) బ్రిటీషు బూర్జువాజీలోని మెజారిటీ సెక్షను టోరీల అమెరికా అనుకూల వైఖరిని దుయ్యబట్టారు. ఈ తిరుగుబాటు జాన్ మేజర్ ప్రభుత్వాన్ని ఎలాంటి చర్యా తీసుకోలేని స్థితికి నెట్టింది. అందువల్లనే బ్రిటీషు బూర్జువాజీ దాన్ని చింకిపాతలా ప్రక్కన పడవేసి న్యూ లేబర్ పార్టీని తీసుకువచ్చింది.

టోనీ బ్లేయర్ హఠాత్తుగా బ్రిటీషు ప్రెస్సులో హీరో అయ్యాడు. బడా బూర్జువాజీ అదుపులో వున్న ప్రచార మాధ్యమాలు అతని రాజకీయ ఉంపుడుగత్తెలుగా తయారయ్యాయి. 'న్యూ లేబర్'లోని బ్లేయర్ వాస్తవానికి తన విధానాలలో మరింత సనాతనుడు (కన్సర్వేటివ్), బూర్జువాజీ యొక్క వక్త కావడం వల్ల యిందులో ఆశ్చర్యమేమీ లేదు. ఉద్యోగాలను కల్పించేవారుగా ''లక్షాధికారులకు ఆహ్వానం'', ''సేవారంగం జాతీయం చేయబడదు'' లాంటి ప్రకటనలను చూస్తే అతన్ని కన్సర్వేటివ్‌ల నుంచి భిన్నంగా చూడడానికి ఎలాంటి కారణమూ కనిపించదు. అతడు కన్సర్వేటివ్ పార్టీ యొక్క పన్నుల పాలసీని మెచ్చుకోవడమేగాక మరో ఐదేళ్ళ దాకా దాన్ని మార్చబోనని వాగ్దానం చేశాడు. అంతేగాక యీ రెండు ప్రభుత్వాల యొక్క యూరప్ పట్ల వున్న పాలసీలో చెప్పుకోదగ్గ తేడా ఏమీ లేదు. ఐరిష్ సమస్య విషయంలో లేబర్ పార్టీ ఎప్పుడూ కూడా కన్సర్వేటివ్ పార్టీని సమర్థించింది.

## లేబర్‌పార్టీ యొక్క పరివర్తన

లేబర్‌పార్టీ తన చరిత్ర యావత్తూ, పైకి సోషలిస్టు కబుర్లు చెబుతూ, బ్రిటీషు బూర్జువాజీకి, బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వక్తగానే పనిచేసింది. కాని గత దశాబ్దం నుండి యీ ''వామపక్ష'' ముసుగుని కూడా తీసివేసి 1994లో టోనీ బ్లేయర్ నాయకుడైనప్పటి నుండి కన్సర్వేటివ్‌ల నుండి ఏమీ భిన్నత్వం లేకుండా తయారైంది. దశాబ్దం క్రితం నైల్ కిన్నోక్ తమ పార్టీ ఎర్రజెండా స్థానంలో ఎర్రగులాబి పువ్వును తెచ్చాడు. 1994లో లేబర్ పార్టీ నాయకుడు బాన్‌స్మిత్ గుండెపోటుతో హఠాత్తుగా మరణించడంతో నాయకత్వ స్థానం కోసం మార్గెట్ బెకెట్, జాన్ ప్రెస్కాట్‌ల నాయకత్వంలోని సోకాల్డ్ 'పాత రక్షకులు' (ఓల్డ్ గార్డ్స్ – ట్రేడ్ యూనియనిస్టులు) మరియు టోనీ బ్లేయర్ నాయకత్వంలోని 'ఆధునికుల' మధ్య ఘర్షణ జరిగింది.

టోనీ బ్లేయర్ యీ పందెంలో గెలుపొంది తన మూడేళ్ళ నిరంకుశ అధికారంలో పార్టీని పూర్తిగా మార్చివేశాడు. అతడు నిర్వర్తించిన మొదటి కర్తవ్యం పార్టీ ప్రణాళికలో జాతీయీకరణకు సంబంధించిన నాల్గవ క్లాజును తొలగించడం. తరువాత పార్టీలో ట్రేడ్ యూనియన్ల ప్రభావాన్ని తగ్గించాడు. దీనికి వ్యతిరేకంగా 'వామపక్షం' వ్యక్తపర్చిన అసమ్మతిని నిర్దాక్షిణ్యంగా అణచివేశాడు. కన్సర్వేటివ్‌లు అమలుపరిచే ఆర్థిక, ద్రవ్య పాలసీలను అనుసరిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ''జాతీయీకరణ (నేషనలైజేషన్), పన్నుల విధాన సమ పంపిణీ, అందరికీ ఉద్యోగాలను కల్పించడాన్ని సాధించడం'' లాంటి సాంప్రదాయిక పాలసీలు కాలం చెల్లిపోయినవని బహిరంగంగానే ప్రకటించాడు.

సాంఘిక భద్రతలను విస్తరించడాన్ని లేబర్‌పార్టీ వ్యతిరేకిస్తుంది. తన ఎన్నికల ప్రణాళికలో విద్యా, ఆరోగ్య రంగాలలో మాత్రమే సంస్కరణలను ప్రతిపాదించింది. క్లాసురూములో విద్యార్థుల సంఖ్యని 30కి తగ్గిస్తాననీ, రెండున్నర లక్షల యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఉద్యోగ ట్రెయినింగ్ స్కీము ప్రవేశపెడతానని, చికిత్స కోసం వేచివుండాల్సిన సమయాన్ని

తగ్గిస్తానని గొప్ప విప్లవకరమైన వాగ్దానాలను చేసింది. కన్సర్వేటివ్‌ల పన్నుల వ్యవస్థలో ఏ మార్పులు తీసుకురానని చెప్పింది. కాని వీటన్నింటికి నిధులు ఎక్కడి నుంచి వస్తాయో మాత్రం చెప్పలేదు. ఇంకా ముఖ్యమైన విషయం నేరస్థులైన యువకులకు మరింత కఠినమైన శిక్షలు విధిస్తానని చెప్పింది. అంటే యింకో మాటలో చెప్పాలంటే నిరుద్యోగుల అసంతృప్తిని అణచివేయడానికి మరింత కఠినమైన చర్యలను చేపడుతుందన్నమాట.

అంతర్జాతీయ వ్యవహారాల్లో, ప్రత్యేకించి యూరప్ కామన్‌వెల్త్ వ్యవహారాల్లో కన్సర్వేటివ్‌లలాగా కాకుండా బ్రిటీషు బూర్జువాజీ తరఫున మరింత చురుకైన పాత్ర వహిస్తానని ప్రకటించింది.

కన్సర్వేటివ్‌లు పాటించిన తీవ్ర జాతి వివక్షత వల్ల 1.6 మిలియన్ల ఆసియన్ల ఓట్లు సాంప్రదాయికంగా లేబర్ పార్టీకి అనుకూలంగా వుంటూ వస్తున్నాయి. కాని యీనాడు వారిలో ఒక సెక్షన్ ధనవంతులై మధ్య, పై తరగతి ఆసియన్లు లేబర్ పార్టీకి విశ్వాసపాత్రంగా లేరు. అందుకని 40 నియోజకవర్గాల్లో నిర్ణయాత్మక పాత్ర వహించే మూడు శాతం ఆసియన్లను తనవైపు త్రిప్పుకోవడానికి వీరిలో అధికులు ముస్లింలు కావడంవల్ల కాశ్మీరుకు మద్దత్తుగా ప్రచారంచేస్తూ వచ్చింది. అయితే ఎన్నికైన పార్లమెంటు సభ్యుల్లో ఒక్క ఏసియన్ కూడా లేకపోవడం యీ పార్టీయొక్క ఆసియాపర మద్దత్తులోని డొల్లతనాన్ని తెలియజేస్తుంది.

లేబర్ పార్టీకి మెజారిటీ రావడం అంటే అర్థం ఉత్తర ఐర్లాండు పట్ల బ్రిటీషు వైఖరిలో మౌలికమైన మార్పు వచ్చినట్లు కాదు. 1985లో ఆంగ్ల–ఐరిష్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, అక్కడి ప్రజలు వ్యతిరేకంగా ఓటుచేసేవరకు, ఉత్తర ఐర్లాండు బ్రిటన్‌లో భాగంగానే వుంటుంది. ఉత్తర ఐర్లండులోని రోమన్ కాథలిక్ జాతీయ మైనారిటీకి ప్రాతినిధ్యం వహించే న్యాయమైన హక్కును ఐరిష్ ప్రభుత్వం కలిగివుంటుందని యీ ఒప్పందం గుర్తిస్తుంది.

స్కాట్‌లాండ్, వేల్స్‌లలో కన్సర్వేటివ్‌లు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయారు. మూడు సం॥ల టోరీల పాలనలో ఇంగ్లాండులోని దక్షిణ ప్రాంతం అభివృద్ధి చెందితే, ఉత్తర ప్రాంతం వినాశనానికి గురైంది. ఇక్కడ పెద్దసంఖ్యలో గనులను, పాత పరిశ్రమలను మూసివేయడం జరిగి 'న్యూ లేబర్' ఈ సమస్యలను పట్టించుకోక యీ ప్రాంతాలకు ప్రత్యేక అసెంబ్లీలను యివ్వడానికి ఒప్పుకున్నది. స్కాట్‌లాండ్, వేల్స్‌లలో ప్రత్యేక అసెంబ్లీలను డిమాండుచేస్తూ పెద్దయెత్తున ఉద్యమం జరిగింది. లేబర్ పార్టీ దీనికి ఒప్పుకోగా, కన్సర్వేటివ్‌లు యునైటెడ్ కింగ్‌డమ్ విచ్ఛిన్నమైపోవడానికి యిది మొదటిమెట్టు కాగలదని హెచ్చరించారు.

ఈ పైపై చిన్న బేధాలు తప్ప యీనాటి న్యూ లేబర్ = పాత కన్సర్వేటివ్‌లకు మౌలికమైన తేడా ఏమీ లేదు.

## ఎన్నికల ప్రహసనం

లేబర్ పార్టీ విజయం మహత్తరమైనదనీ, బ్లేయర్ బ్రిటన్‌లోనే అతి ప్రాచుర్యం గల వ్యక్తి అనీ మీడియా విపరీతంగా ప్రచారం చేసింది. అయితే అసలు వాస్తవం ఏమిటి?

అభిప్రాయ సేకరణలో మొదటినుండీ కూడా లేబర్‌పార్టీకన్నా టోనీ బ్లేయర్‌కు ప్రాచుర్యత గణనీయంగా తక్కువగా వుంది. అంతేగాక, తన స్వంత నియోజకవర్గంలోనే టోనీ బ్లేయర్ 16 వేల ఓట్ల తేడాతో గెలిస్తే జాన్ మేజర్ 30 వేల ఓట్ల తేడాతో గెలిచాడు. లేబర్ పార్టీ అధిక సంఖ్యలో సీట్లను గెలిచినప్పటికీ 1945 నాటి నుండి పోలిస్తే అతి తక్కువ ఓట్లతో గెలిచింది. అది 1992లో టోరీలు సంపాదించిన ఓట్ల శాతం (43.2%)తో సమానంగా వుంది.

ఇది రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలమంతటా అది అధికారంలో లేనప్పటికీ సంపాదించిన 45 నుండి 49 శాతానికంటే తక్కువ. కన్సర్వేటివ్‌లకు ఎన్నడూ లేనంత తక్కువ 30.6 శాతం ఓట్లు రాగా లిబరల్ డెమొక్రాట్స్‌కు 17 శాతం ఓట్లు (సీట్లు పది మాత్రమే) వచ్చాయి.

కాని మీడియా మొత్తం దాచిపెట్టిన అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమంటే, ప్రజలు యీ రెండు ప్రధాన పార్టీల మధ్య ఎలాంటి బేధాల్ని చూడకపోవడం వల్ల ఎన్నికలంటే పూర్తిగా లోపించిన ఉత్సాహం. మొత్తం పోలింగు రేటు 71.3% (1992లో 77.7%). ఇది రెండవ ప్రపంచయుద్ధం తరువాతి కాలంలో అతి తక్కువ శాతం. ప్రస్తుతం వున్న రాజకీయ పార్టీలంటే ప్రజలు విసిగిపోయారన్న విషయాన్ని యిది తెలియజేస్తుంది. కాని యీ శూన్యాన్ని నింపడానికి విప్లవకర ప్రత్యామ్నాయమేదీ లేదు.

బూర్జువా పార్టీలు భ్రష్టుపట్టిపోయి ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకున్న నేటి స్థితిలో బ్రిటన్‌లో కార్మికవర్గ విప్లవపార్టీ నిర్మాణానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. లేబర్ పార్టీ అనే పేరుతో వున్నప్పటికీ ద్రవ్య పెట్టుబడి వకాల్తాదారుడిగా బహిరంగంగా మొరటుగా ముందుకు వస్తోంది. కాని కార్మికవర్గ విప్లవపార్టీ నిలదొక్కుకోవాలంటే యీ ఎన్నికల యంత్రాంగం నుండి వేరుగా వుండాలి. ద్రవ్య పెట్టుబడిని నిర్మూలించడానికి స్పష్టమైన వ్యూహాన్ని, ఎత్తుగడలను కలిగివుండాలి. ఫాసిస్టుల నిరంకుశత్వాన్ని, మితవాదుల దాడులను త్రిప్పికొట్టగలిగే శక్తిని కలిగివుండాలి. అటువంటి విప్లవకర కార్మికవర్గ పార్టీ యీ అనుకూల పరిస్థితిని వినియోగించుకునే విధంగా ముందుకొస్తుందని ఆశిద్దాం. ❑

# దేశవ్యాప్తంగా 30 సం॥ల నక్సల్బరీ ఉత్సవాలు

# ఆంధ్ర, దండకారణ్య, బీహార్‌లలోని నక్సల్బరీ పంథాని కొనసాగిద్దామని ప్రతినచేద్దాం !

1997 మే 23న కలకత్తా జనసమ్మర్దపు వీధుల్లో మండు వేసవిలో మూడు గంటల పాటు సాగిన భారీ ప్రదర్శనానంతరం నక్సలగిరీ 30 సం॥ల ఉత్స సంబరాలన్నీ షహీద్ మినార్ మైదానం చేరుకున్నప్పుడు తళుక్కుమన్న ఓ వసంత మేఘం పెనుతుఫాను వెల్లువగా మారింది. ఆ వసంత మేఘం కేవలం మెరవడమేకాదు, గత 30 సం॥లుగా నక్సలగిరీ పంథాని ఆవిష్కరిస్తున్న నాగళ్ళు బెంగాల్ పోరాట క్షేత్రాల్లో మరోసారి విప్లవకర తిరుగుబాటు వెల్లువను ఫలింపజేస్తున్నాయా అని తలపించేటట్లుగా కుండపోతగా వర్షించింది.

నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని దర్శించే నక్సలగిరీ పంథాని విశ్వసించే మేధావులు, రచయితలు, సాంస్కృతిక కళాకారులు, కార్యకర్తలతో కూడిన 'నక్సలగిరీ 30 వసంతాల సన్నాహక కమిటీ' ఆవిర్భావంతో యీ కార్యక్రమం ఓ రూపాన్ని తీసుకోనారం భించింది. 1. నక్సలగిరీ పంథా; 2. 1969 ఏప్రిల్ 22న సి.పి.ఐ. ఎమ్.ఎల్ ఆవిర్భావం; 3. ఒక పోరాటరూపంగా ఎన్నికల బహిష్కరణ; 4. మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని ఎత్తిపట్టడం; 5. ఆంధ్ర, దండకారణ్య, బీహార్‌లలో కొనసాగుతున్న పోరాటాలకు మద్దత్తునివ్వడం వంటి అంశాలలోని మంచిని వీరంతా అంగీకరించారు. ఈ కమిటీకి కా॥ గౌతమ్‌ఘోష్, వరవరరావులు కన్వీనర్లు. కలకత్తాలో మార్చి 13న జరిగిన తొలి సమావేశంలో కమిటీ మే 23న 30 వసంతాల సంరంభాన్ని జరుపుకోవాలని నిశ్చయించింది. తాము వాస్తవంగా దున్నుతున్న విశాల భూములపై తమ హక్కులను ప్రకటించు కోవడానికి, వాటిని శత్రువుల నుంచి కాపాడుకోవడానికిగాను, నక్సలగిరీ ఖేరీబారి, ఫాన్సిదేవల నుండి 40 వేల మంది రాజ్‌బాన్సి గిరిజన రైతాంగం తమ సాంప్రదాయిక విల్లంబులను, విషపు ఆయుధాలను ఎత్తిపట్టిన రోజది. జ్యోతిబసు, ఇందిరాగాంధీ ప్రభుత్వ పోలీసులు మే 25న ఏడుగురు మహిళలను, యిద్దరు పిల్లలను చంపినప్పటికీ, దీర్ఘకాలిక లక్ష్యాన్ని మొట్టమొదటిసారిగా ప్రకటించిన దినం ప్రాముఖ్యతను గుర్తింపజేసేందుకుగాను కమిటీ మే 23నే నక్సలగిరీ ఉత్సవాల దినంగా ఎన్నుకుంది. భూస్వాముల చట్టవిరుద్ధ ఆక్రమణలోని భూముల్ని స్వాధీనం చేసుకోవడం, భూస్వామ్య గూండాల నుండి, పోలీసుల నుండి వాటిని కాపాడుకోవడం, గ్రామీణ విప్లవ రైతాంగ కమిటీల ద్వారా రాజ్యాధికారాన్ని కైవసం చేసుకోవడం అనే కా॥ చారుమజుందార్ ఎనిమిది డాక్యుమెంట్లలోని మార్గాన్ని తరువాత నక్సలగిరీ నిరూపించింది.

నక్సలగిరీ చరిత్రను, దాని ప్రాధాన్యతను ఆంధ్ర, దండకారణ్య, బీహార్ పోరాటాల కొనసాగింపులో దాని వ్యక్తీకరణను తెలిపే 'సబ్ కా బరీ నక్సలగిరీ' పుస్తకాన్ని కమిటీ రూపొందించింది. జాతీయ విముక్తి పోరాటాలను, ప్రజా విప్లవోద్యమాలను తలపింపజేసే 'సబ్ కా నామ్ వియత్నాం', 'సబ్ కా బరీ నక్సలగిరీ' వంటి నినాదాలతో 70వ దశకం ప్రతిధ్వనించింది.

ఈ ఉత్సవ సంరంభాలను ప్రచారానికి ప్రారంభ సూచికగా కలకత్తాలోని ఓ ముస్లిం ఇన్‌స్టిట్యూట్‌లో సెమినార్‌తో పాటు సి.పి.ఐ. (ఎమ్.ఎల్) ఆవిర్భావ దినంని కమిటీ జరిపింది. ఈ సెమినార్‌ని కా॥ గౌతమ్ ఘోష్ నిర్వహించగా కా॥ వరవరరావు, సుందర్ నావల్కార్, నితీష్ భట్టాచార్య, కంచన్‌కుమార్, చలసాని ప్రసాద్, విద్యుత్ భౌమిక్, చందన్‌రాయ్ తదితరులు ప్రసంగించారు. ఆర్.ఎస్.ఏ., నిశాంతిక సంస్థలు విప్లవ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాయి.

తమిళనాడు RSU, RYL, RCS యూనిట్లు ధర్మపురిలో నక్సలగిరీ 30 వసంతాల కార్యక్రమాన్ని జరిపాయి. కామ్రేడ్స్ భాస్కర్, వరవరరావు, జయరామచంద్రన్‌లు నక్సలగిరీ ప్రాధాన్యత గురించి ప్రసంగించి ధర్మపురి, ఉత్తర ఆర్కాట్ జిల్లాల్లోని ఎలగురి కొండల్లోకి నక్సలగిరీ వెలుగును ప్రసరింపజేసిన కా॥ అప్పు, బాలన్‌లకు నివాళులర్పించారు. ధర్మపురిలో 1980లలోని తీవ్ర నిరగింధం, ఎలగురి కొండల్లో బూటకపు ఎన్‌కౌంటర్ల తర్వాత దాదాపు దశాబ్దం పాటు నిశ్శబ్దం ఆవరించాక జరిగిన యీ సమావేశం విప్లవం వెనకడుగేయవచ్చుకాని అనివార్యంగా అది మరలామరలా పైకి లేస్తుందన్న విశ్వాసాన్ని తిరిగి ప్రజల్లో నెలకొల్పింది. సమావేశానంతరం విప్లవ గీతాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

నక్సలగిరీ 30 వసంతాల ఉత్సవాల నిర్వహణ కోసం బెంగుళూరులో ఓ కమిటీ ఏర్పడి 1997 మే 6న తొలి సమావేశాన్ని జరుపుకుంది. ఉత్తర తెలంగాణా, దండకారణ్య

గెరిల్లాజోన్లలో గ్రామరాజ్య కమిటీలు అమలుపరుస్తున్న మౌలికాభివృద్ధి, స్వయంపోషక కార్యక్రమాలకు పోటీగా సామ్రాజ్యవాదం, దాని తైనాతీలూ ముందుకు తెస్తున్న సిద్ధాంతాలా, భావనలా తీరుతెన్నుల గురించి కా॥ వరవరరావు ప్రసంగించాడు. వివిధ ఎమ్.ఎల్ గ్రూపుల కార్యకర్తలతో, మేధావులతో క్రిక్కిరిసిపోయిన యీ సమావేశపు హాలులో ప్రశ్నల, జవాబుల కార్యక్రమం అత్యంతాసక్తితో సాగింది.

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలగిరీ 30 వసంతాల ఉత్సవాల నిర్వహణ బాధ్యతను విరసం, AILRCలు చేపట్టాయి. 1967 నక్సలగిరీ తిరుగుబాటుకు మద్దత్తుగా సంఘీభావ కమిటీని ఏర్పర్చిన మొట్టమొదటి ప్రాంతాల్లో ఒకటైన గుంటూరు పట్టణాన్ని, దాని ప్రాధాన్యతనుబట్టి యీ ఉత్సవ నిర్వహణకుగాను ఎన్నుకున్నారు. కామ్రేడ్స్ కొల్లిపర రామనరసింహారావు, చాగంటి భాస్కర్‌రావు, డ్యాక్టర్ దేవినేని మల్లిఖార్జునుడు, బిక్కిరాములు నక్సలగిరీ శ్రీకాకుళ పోరాటాల వెలుగు వెల్లువను గుంటూరు జిల్లాలో ఎత్తిపట్టారు. గుత్తికొండ బిలం సమావేశంలో పాల్గొనడానికిగాను కా॥ చారుమజుందార్ యీ జిల్లాకు వచ్చాడు. కామ్రేడ్స్ గురవయ్య, సూర్యంలు యీ వీరోచిత సాంప్రదాయాన్ని కొనసాగించగా కామ్రేడ్స్ ఏసు, కుమారిలు సాంస్కృతిక రంగాలలో ఉదాహరణలై వెలుగొందారు. మే 10వ తేదీన యీ పట్టణంలో భారీ ప్రదర్శనతో 30 వేల మంది ప్రజలు హాజరైన బహిరంగసభతో ఉత్సవదినం జరిపారు. AILRC ప్రతినిధులైన కామ్రేడ్స్ వీరాస్వామి (PALA - తమిళనాడు), సెందర్‌వేగై (MPP - తమిళనాడు), వేణుగోపాల్ (JKSU - కేరళ), బారు సుట్‌వర్గ్ (విప్లవ సాంస్కృతిక కేంద్రం – పంజాబ్), రీనా, వికల్ప్ (ఢిల్లీ), కంచన్‌కుమార్ (AILRC - ఢిల్లీ), కాకరాల (AILRC - మద్రాసు), చలసాని ప్రసాద్ (AILRC ఆంధ్ర), కళ్యాణ్‌రావు (విరసం కార్యదర్శి), వరవరరావు (AILRC జనరల్ సెక్రెటరీ)లు యీ సభలో ప్రసంగించారు. AILRC కోశాధికారి కా॥ సి.ఎస్.ఆర్. ప్రసాద్ సభను నిర్వహించారు. ఆంధ్రలోని విప్లవ పోరాటాల, ప్రజా ఉద్యమాల నేపథ్యంలో కా॥ గద్దర్‌పై జరిగిన హత్యాయత్నంపై ఒక నాటికను ప్రజాకళామండలి ప్రదర్శించింది. ఈ సందర్భంగా కా॥ సునీత్ కుమార్ ఘోష్ సంపాదకత్వంలోని 'లిబరేషన్ ఆంథాలజీ' (ప్రజా ప్రత్యామ్నాయ) సబ్ కా బరీ నక్సలగిరీ గ్రంథాల తెలుగు అనువాదాలను ప్రచురించారు. రివిజనిస్టుల మద్దత్తు గల తెలుగుదేశం ప్రభుత్వానికి బలమైన కేంద్రాలలో ఒకటైన గుంటూరు పట్టణ సాయుధ విప్లవ సందేశంలో ప్రతిధ్వనించింది. ఈ దేశ పీడిత జనావళికి జీవించేందుకుగాను ఎటువంటి భూమీ లేదు. ఇటువంటి భూమిలేని నిరుపేద జనంమీద 'జన్మభూమి కార్యక్రమం' ఒక క్రూరమైన జోక్, వెక్కిరింపు తప్ప మరొకటి కాదు. పీడిత, శ్రామిక జనం శ్రమ ఫలితాన్ని కోరడమే పెద్ద నేరమైపోయింది. అందుకే సభ, శ్రమదానం కాదు, శ్రమకు తగ్గ ఫలితం కావాలి; జన్మభూమి కాదు దున్నేవారికే భూమి కావాలి అనే పిలుపిచ్చింది.

నక్సలగిరీ 30 వసంతాల కార్యక్రమానికి కా॥ సుసాన్ కన్వీనర్‌గా బొంబాయిలో ఒక కమిటీ ఏర్పడింది. మే 16న యీ కార్యక్రమం జరిగింది. అమరవీరుల స్థూపంపై కా॥ లక్ష్మణ్ పగార్ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. కా॥ వరవరరావు మరాఠీ భాషలో నక్సలగిరీ కవితా సంకలనాన్ని ఆవిష్కరించి 50 సం॥ల ''పెప్సీ స్వాతంత్ర్యాన్ని'' నక్సలగిరీ మార్గంలోని 30 సం॥ల ప్రజా పోరాటాలతో పోల్చిచూపాడు. కా॥ సుసాన్, కా॥ రాబర్ట్ పెర్‌టాడో (ఆవాహన నాట్య మంచ్ – మహారాష్ట్ర) ప్రసంగించారు. మహారాష్ట్ర ANM విప్లవ గీతాలతో సాంస్కృతిక కర్యాక్రమాన్ని నిర్వహించింది. పలు ఎమ్.ఎల్. గ్రూపుల కార్యకర్తలు, కార్మికులు హాజరైన యీ సమావేశపు హాలు 'నక్సలగిరీ ఏకీ రాస్తా' వంటి నినాదాలతో మార్మోగింది. ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి బతుకుతెరువు కోసం వచ్చిన తెలుగుజాతి కార్మికవర్గ ప్రజలు గడ్‌చిరోలి, చంద్రాపూర్ గుండా మహారాష్ట్రలోకి విప్లవ సంకేతాలను పంపిస్తున్న తమ ఉత్తర తెలంగాణా పోరాటాలను చూసేందుకై అత్యంత ఉత్సాహంతో కదిలివచ్చారు. ''తిరిగి తిరిగొచ్చింది నక్సలగిరీ, తనకు మరణమే లేదని నక్సలగిరీ'' అలా తూర్పున గర్జించిన నక్సలగిరీ వసంత మేఘం శ్రీకాకుళం, ఎలగురి, కేరళలోని వేనాడ, పంజాబ్, లఖింపూర్ ఖేరీ (ఉత్తర ప్రదేశ్)లకు వెళ్ళి యిపుడు ఆంధ్ర, దండకారణ్య, బీహార్‌ల గుండా పయనిస్తూ బెంగాల్‌లోకి తిరిగి ప్రవేశించింది. నక్సలగిరీ చెదరని విశ్వాసంతో తిరిగిస్తోంది. బీహార్, దండకారణ్యం, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, అస్సామ్, పశ్చిమ బెంగాల్ నుంచి కలకత్తాలో మే 23న జరిగే ప్రదర్శనలో పాల్గొనేందుకు పెద్దయెత్తున జనం కదిలివచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న యీ ప్రజానీకానికి విస్తృతమైన వసతి ఏర్పాట్లు జరిగాయి. వాలంటీర్లు నెల రోజులకు పైగా కలకత్తా నగరంలో, గ్రామాల్లో భారీయెత్తున ప్రచార కార్యక్రమాలు సాగించారు.

బెంగాల్ గ్రామీణప్రాంతాల్లో, కలకత్తాలో లక్ష కరపత్రాలను పంచిపెట్టారు. వాల్‌పోస్టర్లను కళ్ళకు కట్టేటట్లుగా అతికించారు. పోరాటాలను, అమరులను గుర్తుకుతెచ్చే చిత్రాలను పెద్దయెత్తున చిత్రించారు. బెంగాల్ పోరాటాల చరిత్రను విశ్లేషించే పలు పుస్తకాలను బెంగాలీ భాషలో ప్రచురించారు. కళ్ళు చెదిరే వేదికపై మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో చిత్తరువులను అలంకరించారు. విప్లవ పార్టీ నాయకత్వంకింద సాయుధ పోరాటం

కొనసాగింపును సూచించేలా అమరుడి చేతిలోని జెండాను, తుపాకిని మరో కామ్రేడ్ అందుకుంటున్నట్లుగా వుండే చిత్రాన్ని వేదికపై ప్రదర్శించారు. కలకత్తా నుండి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రజలు ఒక అమరుడి తండ్రయిన కా॥ సచ్చిదానంద చౌదరి అమరుల స్థూపం వద్ద జెండాని, నక్సలగిరీ అమరులపై బెంగాలీభాషలో రెండవ సంకలన గ్రంధాన్ని ఆవిష్కరించటాన్ని భావోద్వేగాలతో తిలకించారు.

కా॥ గద్దర్ నక్సలగిరీ పాటల క్యాసెట్‌ని విడుదల చేస్తున్నప్పుడు మేఘాల మెరుపులూ, ఉరుములూ జతకలిపాయి. అమరులకు విప్లవనీరాజనాలతో గద్దర్ ప్రారంభోపన్యాసం మొదలుబెట్టాడు. జననాట్యమండలి రచయిత, గాయకుడు, కళాకారుడు అయిన గద్దర్ ఆంధ్రా గ్రేహౌండ్స్ పోలీసులు తనపై చేసిన హత్యాప్రయత్నం అనంతరం ఆసుపత్రి నుండి విడుదలై మొట్టమొదటిసారిగా యీ బహిరంగసభకే హాజరైనాడు. ఇది అతనికి మరపురాని నక్సలగిరీ 30 సం॥ల ఉత్సవం. డప్పులు వాయిస్తున్న పలువురు జె.ఎస్.ఎమ్. కళాకారుల తోడుతో గద్దర్ పాట, ప్రదర్శన మొదలుపెట్టగానే ఆకాశం నుండి వర్షమేఘాలు అతనితో జతకలిపి భూమ్మీద ధారాపాతంగా వర్షించాయి. జె.ఎస్.ఎమ్. కళాకారుడైన కా॥ రమేష్ ఆధ్వర్యంలో జె.ఎస్.ఎమ్. కళాకారులు ధారాప్లావిత వర్షంలోనే గంటకు పైగా పాటలు పాడారు. అధ్యక్షుడు నక్సలగిరీ ఉత్సవాలను సమన్వయిస్తూ మాట్లాడాక కా॥ వరవరరావు యీ సభను నిర్వహించాడు. కా॥ సునీత్ కుమార్ ఘోష్, బేలాదత్తా, నిషిత్ భట్టాచార్య, చలసాని ప్రసాద్, బాబయ్య (కర్ణాటక), రమేష్, వత్తి సుధాకరరావు (ఆంధ్ర), కంచన్‌కుమార్ (ఢిల్లీ), విద్యుత్ భౌమిక్, చందన్‌రాయ్, యింకా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పలువురు వక్తల్ని ఉప కన్వీనర్ అయిన కా॥ గౌతమ్ ఘోష్ వేదికపైకి ఆహ్వానించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన యీ నక్సలగిరీ పతాకధారుల ఉపన్యాసాలు వర్షం వల్ల వినబడలేదు. కానీ ప్రదర్శన, పాటలందించిన ఉత్తేజంతో ప్రజలు నక్సలగిరీ నినాదాలను ప్రతిధ్వనింపజేస్తూ వర్షంలో అలాగే వుండిపోయారు. కమిటీ ఆధ్వర్యంలో తయారైన పుస్తకాల్ని వర్షం కారణంగా యీ సందర్భంలో ప్రకటించలేక నామమాత్రంగా విడుదల చేశారు. కా॥ కంచన్‌కుమార్ సంపాదకత్వంలో ఐదు హిందీ పుస్తకాలను కమిటీ ప్రచురించింది. అవి : 1. మార్క్సిస్టు దర్శక్; 2. చెరబండరాజు 'పునర్జన్మ'; 3. ద్రోణాచార్య ఘోష్ కవితలు; 4. లాల్ తారై; 5. బెంగాలీ జైలు కవితలు. ఈ హిందీ అనువాదాలు కాక 'నక్సలగిరీ ఒక ఊరి పేరు కాదు' అనే తెలుగు అనువాదం కూడా ప్రచురింపబడింది. ఈ సందర్భంగా వివిధ ఎమ్-ఎల్ గ్రూపులు పుస్తకాలు, నూతన ప్రచురణలు, బుక్‌లెట్‌లు, పత్రికలను అమ్మకాలకు, ప్రదర్శనకు సభామైదానంలోకి తెచ్చివుంచాయి. ఇటువంటి విప్లవ సాహిత్యాన్ని అరుదుగా మాత్రమే పొందగల ప్రజలు వర్షం కారణంగా అనూహ్యంగా చిరాకుకు, అసంతృప్తికి గురవాల్సివచ్చింది.

ఉత్తర దక్షిణాలను, తూర్పు పడమరలను చుట్టుముట్టే పెనుతుఫాను గురించి మావో అప్పట్లో ఊహించి భూమ్మీద ఏ శక్తీ ఆ తుఫానును ఆపలేదని ప్రకటించాడు. అది విప్లవ తుఫాన్. అది యిప్పుడు వర్షమేఘాల గర్జనతో, ఉరుములతో, వర్షంతో సాధారణంగానే మొదలైంది కానీ నూతన ప్రజాస్వామిక విప్లవ స్వప్నాన్ని ఫలింపజేసే దీర్ఘకాలిక సాయుధ పోరాటానికి ఒక మార్గాన్ని అందించే స్ఫూర్తిని కలిగించింది. ❑

---

(గుజ్రాల్ సిద్ధాంతమా ..... : 9వ పేజీ తరువాయి)

దేశంలోపల ఒక నిజమైన దేశభక్తియుత, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని పనిచేయకుండా చూడొచ్చు.

పై అన్ని అంశాలకు సంబంధించిన ప్రచారం ఎంత తీవ్ర స్థాయిలో వున్నదంటే నిజానికి జనాభాలోని అతి పెద్ద విభాగాలు, ప్రత్యేకించి మధ్యతరగతి వర్గాలు యీ తప్పుడు చైతన్యంతో కూరుకుపోయారు. ఈ వర్గాలు ఇండియా, పాకిస్తాన్, క్రికెట్ మ్యాచ్‌ని సైతం ప్రజ్వరిల్లుతున్న యుద్ధం లాగా వీక్షిస్తాయి. కానీ నిజమైన దేశభక్తి, సామ్రాజ్యవాదపు బందిపోటు దొంగలకు, వారి భారతీయ ఏజెంట్లకు వ్యతిరేకంగా జాతీయ గర్వంతో కూడిన భావనలు వంటివి జాతీయ దురహంకారపు వాగాడంబరపు ముసుగులో కప్పబడిపోతుంటాయి.

ఈరోజు దేశంలోపల అగ్రజాతి దురహంకారానికి వ్యతిరేకంగా పోరాటం లేకుండా భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా పోరాటం అన్నది ఊహించలేనట్టిది. అంతేకాకుండా పెద్ద జాతి దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలంటే సామ్రాజ్యవాదానికి, దేశంలోపలి వారి ఏజెంట్లకు వ్యతిరేకంగా నిలిచే ఓ బలమైన ఉద్యమమే ప్రధానంగా అవసరమై వుంది. పొరుగు దేశాలతో కుదుర్చుకున్న అన్ని రకాల అసమానపూరితమైన ఒడంబడికలను, ఒప్పందాలను రద్దుచేయమనే పిలుపును అది కోరుతుంది. భారత ఉపఖండంలోని విభిన్న జాతుల ప్రజలను కలపాలంటే విడిపోవడాన్నే ఏకైక ప్రజాస్వామిక ప్రాతిపదికగా విశ్వసిస్తూ జాతుల పోరాటాలను, వారి స్వయం నిర్ణయాధికార హక్కును గౌరవించి మద్దత్తు తెలిపే బలమైన ప్రజాభిప్రాయం ఏర్పడడం అవసరం. చివరగా మైనారిటీల, ప్రత్యేకించి ముస్లిం హక్కుల రక్షణకుగాను హిందూ దురహంకారానికీ, ఫాసిస్టు సామాజిక శక్తులకూ వ్యతిరేకంగా బలమైన లౌకిక ఉద్యమం యిపుడు చాలా అవసరం.

దక్షిణాసియాలోని భారత విస్తరణవాదపు నిర్మాణాన్ని కూల్చడానికి అగ్రజాతి దురహంకారపు శక్తుల నడ్డిని సమర్థవంతంగా విరగ్గొట్టగలిగేందుకు పై అన్ని రంగాలలో జరపవలసిన పోరాటమిది. ❑

# దోపిడీ పాలకవర్గాలు నిర్వహిస్తున్న బూటకపు స్వాతంత్ర్య 50 సం॥రాల స్వర్ణోత్సవాలను బహిష్కరించండి !

# ఆగస్టు 15న రాష్ట్రమంతటా నల్లజెండాలను ప్రదర్శించి నిరసనను వ్యక్తం చేయండి !!

భారత దేశానికి 'స్వాతంత్ర్యం' వచ్చి **50** సం॥లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అన్ని పాలకవర్గ పార్టీలు ప్రజలకు పిలుపు నిచ్చాయి. వచ్చింది స్వాతంత్ర్యం కాదని, జరిగింది అధికార మార్పిడి మాత్రమేననీ, తెల్లదొరల స్థానంలో నల్లదొరలు వచ్చారనీ, బ్రిటీష్ సామ్రాజ్యవాదుల స్థానంలో బడాబూర్జువా, భూస్వామ్య వర్గాలు అధికారంలోకి వచ్చాయనీ, దేశం వలస పాలన నుండి అర్ధవలస పాలనగా మార్పు చెందినదనీ, భారత దేశాన్ని ఒక బ్రిటన్ మాత్రమే గాక అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలు తమ దోపిడీ కేంద్రంగా మార్చుకున్నాయని **1967**లోనే నక్సలగిరీ ప్రకటించింది. ఆనాటి నుండి ఆగస్టు **15** బూటకపు స్వాతంత్ర్యదినోత్సవాల రోజున పాలకవర్గాలు మూడు రంగుల జెండా ఎగరేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు) నాయకత్వంలో ప్రజలు నల్ల జెండాలు ఎగరేసి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు పాలకవర్గాలు పిలుపునిచ్చిన ఈ స్వర్ణోత్సవాలను కూడా బహిష్కరించి నల్లజెండాలను ప్రదర్శించవలసిందిగా పీపుల్స్‌వార్ రాష్ట్రకమిటీ ఆంధ్ర ప్రజానీకానికి పిలుపునిస్తున్నది. ఆగస్టు **15**న గ్రామగ్రామాన, వాడవాడల్లో, విద్యా సంస్థలు, ఆఫీసులు తదితర బహిరంగ ప్రదేశాలలో ఈ నల్లజెండాలను ప్రదర్శించవలసిందిగా పీపుల్స్‌వార్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది. సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించి ఈ బూటకపు స్వాతంత్ర బండారాన్ని బట్టబయలు చేయవలసిందిగా అన్ని ప్రజాస్వామిక శక్తులకు, ప్రజాసంఘాలకు పీపుల్స్‌వార్ పిలుపునిస్తున్నది.

**50** సం॥ల స్వాతంత్ర్యం సామాన్యుడికి కనీసం తిండి, బట్ట, నీడను గ్యారంటీ చేయలేకపోయిందనీ, నిరుద్యోగం, ఆకలి, అధిక ధరలు, కరువు ప్రజలను పీడిస్తూనే వున్నాయనీ, ఈ స్వాతంత్ర్యం దేశసంపదను, ప్రజల కష్టార్జితాన్ని స్వంతం చేసుకుంటున్న బడాబూర్జువా, భూస్వామ్య వర్గాలకూ, కోట్లాది ప్రజాధనాన్ని స్వాహాచేసే స్టాక్ బ్రోకర్లకు, పవర్ బ్రోకర్లకు మాత్రమే వచ్చిందని ప్రకటించి ఈ స్వర్ణోత్సవాలు ఎవరికో బహిర్గతపరచాలి.

ఈ దేశంలో వున్న పార్లమెంటు, అసెంబ్లీలు, అధికార యంత్రాంగం, కోర్టులు, చట్టాలు, పోలీసులు, మిలటరీ ఈ దోపిడీ పాలకుల సేవకే అంకితమై వున్నాయనీ, పీడిత ప్రజల జీవించే హక్కును కాలరాయటానికే ఈ సర్వయంత్రాంగం పని చేస్తున్నదనీ, ఈ దోపిడీ యంత్రాంగాన్ని కూల్చనిదే ప్రజలకు విముక్తి లేదనీ ఈ సందర్భంగా ఎలుగెత్తి చాటాలి.

దున్నేవారికే భూమి సాధించినపుడే, పనికి తగిన వేతనం లభించి పరిశ్రమలు కార్మికుల పరమైనపుడు మాత్రమే పీడిత ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుందనీ ఈ పోరాట మార్గంలో పయనించవలసిందిగా ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రజలకు పీపుల్స్‌వార్ విజ్ఞప్తి చేస్తున్నది.

రెండువందల సం॥ల బ్రిటీష్‌వారి ప్రత్యక్ష పరిపాలనానంతరం ఈనాడు అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాల దోపిడీని అంతంచేయటానికి అన్ని విదేశీ ఒప్పందాలను రద్దుచేసి భారతదేశంలోని విదేశీ పరిశ్రమలన్నింటినీ భారత ప్రజలు స్వాధీనం చేసుకున్ననాడే నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుందనీ, ఈ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి ప్రజలందరూ సిద్ధంకావలసిందిగా పీపుల్స్‌వార్ పిలుపునిస్తున్నది. ❑